మహాసేనాని

(చరిత్రాత్మక నవల)

రచన :



ప్రకాశకులు :

విద్యార్థి పబ్లికేషన్స్

విద్యావిషయక ప్రచారకులు

2, లాల్‌బహద్దూర్ స్టేడియం, హైదరాబాద్—1

విద్యార్థి ప్రచురణ
తృతీయ ముద్రణము
జులై 1975

వెల రూ. 4—00

ముద్రణ :
విద్యార్థి ముద్రణాలయము,
మలక్‌పేట, హైదరాబాదు-24

అంకితము


జన్మనొసగి, వాత్సల్య మొలికి, నను మమ్మెరుగు గన్న
తమ్ముళ్ళను, ఇద్దరప్పచెల్లెండ్రను పెంచి, పెద్ద
వారినిగా జేసిన నా జనక స్థానములోని
తల్లిదండ్రులు
శ్రీ వారణాసి సత్యనారాయణ, శోభనమ్మల
దివ్య పాదారవిందములకు.

రెడ్డిరాజుల వంశవృక్షము

కామభూపతి

వేముడు (వంశకర్త)

ప్రోలుడు



కుమారగిరి దొడ్డాంబిక

అనపోతారెడ్డి

ఒకటి

ఆకసమున నల్లని మబ్బు లావరించి యప్పుడప్పుడు చినుకుటయే కాని, కుంభీపాతముగ వర్షించుట లేదు. వారి ప్రయాణమున నంతయు నట్లే యున్నది. వారు కట్టించు కొనిన బండ్లు వాగులు, తోగులు, అడవులు, కొండలు దాటు చున్నవి. అప్పటికి వారు ప్రయాణము మొదలు పెట్టి రెండు దినములైనది. అచ్చటచ్చట భోజన సదుపాయము కొరకు ఆగుచుండిరి. వంటలు జేసికొని, తిని, మరల బండ్లెక్కి ప్రయాణము సాగించుచుండిరి.

ఆ ప్రయాణము చేయుచున్న జనసందోహములో కొందరు ప్రాతవారు, మరికొందరు క్రొత్తవారు. ఆ బండ్లో కొక్కొక్క కాన్వాయము లోయల యందును, అడవుల యందును, మిట్టపల్లముల నైన నేలల యందును పోవు చుండెను. దారిలో కొండల మీద చెట్లు మిక్కిలి ఎత్తుగ పెరిగి యున్నవి. అట్లే దిగువ లోయల యందును చెట్లు దట్ట ముగ నున్నవి. ఎటు చూచినను శ్యామల వర్ణ మొక్కటే సృష్టినంతను నేలుచున్న ట్లున్నది.

అప్పుడప్పుడు బండ్ల వరసలకు ముందు నడచుచున్న ఆటవికులు, వారి వెనుక నున్న వందమంది భటులు, వారి వెనుక నున్న నెనిమిది గూడు వేసిన రెండెడ్ల బండ్లు పోవు చుండెను. అప్పుడప్పుడు ఆ బండ్ల నాపుచేసి, దారి కడ్డమైన క్రూరజంతువులను శబ్దములు జేసి తరుముచుండిరి. తరువాత

మరల బండ్లు సాగుచుండెను. వారు పోవు దారిలో అచ్చట చ్చట అజగరములు దారి కడ్డముగ బండుకొని యుండెను. ప్రయాణీకుల లోని సైనికులు ఈటెలతో పొడిచినప్పుడు వానికి కొంత నొప్పి తగిలి మెల్లగ ప్రాకి, యవి వారికి బండ్లు పోవుటకు దారి నిచ్చుచున్నవి.

ఆ యెనిమిది బండ్ల వెనుక ఏబదిమంది సైనికులును, వారి వెనుక పదజాతుల యెడ్లను తోలుకొని వచ్చుచున్న వారితో మాటలాడుకొనుచు, నడచుచున్న తప్పెటలవా రుండిరి. వారి వెనుక కాగడాలు పట్టుకొనిపోవువా రుండిరి. కాగడాలవారు ఆ ప్రయాణీకుల గుంపునకు ముందును, వెనుకను, ప్రక్కలను గూడ నడచుచుండిరి. అడవిలో సివంగులు, చిఱుతలు, తోడేళ్ళు, [illegible] గోళ్ళై కదువెత్తుచున్నవి.

ఇంతలో నొక పెద్ద [illegible] వినబడినది. ఎచ్చట మొద్దబండ్లచ్చట ఆగిపోయినవి. ఆ బండ్లకు ముందుగా నడచుచున్న వీరభటులలో కొందరు ప్రక్కనున్న కాగడాల కాంతిలో వెనుకకు తొందరగా పరువెత్తుకొని వచ్చుచుండిరి. వెనుకనున్న భటులలో గూడ కొందఱు అట్టి వారి కెదురు పోయిరి, వారును వీరును కలసి దారికి ప్రక్కనున్న పెద్ద మద్దిచెట్టు క్రింద నొక గడుసరి యెలుగుబంటిచేత పట్టుకొనబడి యఱచుచున్న రాచవారి బాపనయ్యను గాంచి తొందర తొందరగా నొక బలిష్ఠవీరుడు ప్రక్కవాని కాగడా పట్టుకొని దాని కెదురేగెను. తన్ను జేకొని వచ్చుచున్న కాగడాను జూచి భయపడి యది రాచవారి బాపన చెలికానిని విడిచి

పారిపోయెను. బలిజవీరులు కుమారగిరి నేడు? చెలికానిని సగౌరవముగా బండియం దెక్కించిరి.

ఒక బలిజకుర్రవాడు "నన్ను బాధించి ఘోరముగా నేల [illegible] కొట్టితివి?" అని యడిగెను. [illegible] రాచవారి చెలికాడు,

"నా నోట మాట రావడం లేదు. ఆ... అది... వెనుక నుండి వచ్చె... వచ్చె..." అని భయముతో బండి యందుండి దిగబడి నిలచి యడుగుచున్న భటునకు చెప్పుచుండగా మరికొందరు రేకులంగ పిలుచుకొని బండి వెనుకకు వచ్చి వినుచుండిరి.

బలిజవీరుడు: "నీ కింకను భయము పోలేదు. వణకుచు చెప్పుచున్నావు ఎలుగుబంటి రొమ్ముపైదో నిన్ను పిడిచినదో... నది."

రాచవారి చెలికాడు: "అది నన్నింకను పట్టుకొని నట్లే యున్నది."

ఆ మాటలకు వారందరును నవ్విరి.

రా. చె: ఎందుకు నన్ను పరిహసించుచున్నారు. ఇది పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణసంకటము.

బలిజ భటుడు: నీ కిప్పుడే సంకటమును కలుగలేదు. సుఖముగ నున్నావు గదా.

రా. చె: ఆ... సుఖముగ నున్నాను గాని... ఇక మీరు పోండు... మా మిత్రుడు కోనంగయ్యకు మాత్రము మీ విషయము చెప్పవలదు.

బలిజ వీరుడు: ఆయన మమ్ముల నిప్పుడే యడుగును.

రా. చె: అతడడుగడు.

బ. వీ: ఆయన అడిగి తీరును. అయ్యాతో బాటు ఆ నాలుగవ బండిలో కాటయ వేమారెడ్డిగారున్నారు గదా! ఒకవేళ కొమరయ్యదొర అడుగకున్నను కాటయ వేమయ్య దొర ప్రశ్నలు వేసి నీవు చెప్పకపోయినను నీ దగ్గర నుండి విషయము రాబట్టగలరు. అప్పుడు..

రా. చె: అప్పుడిక నేమున్నది చెప్పివేయుదును. నన్నాయన “నీవు దూర మేల పోయితివి?” అని ప్రశ్నించును. “పోగాలము దాపురించినది స్వామీ, నా చావు తప్పి కన్ను లొట్టపోయినది - మీరు నన్నిక మాటలతో భల్లూకపు పట్టు పట్టవద్దు” అని ప్రాధేయపడుదును.

బ. వీ: అట్లయిన సరే కాని... ఈ దారులు మా కలవాటు. నీవు రాచవారితో ఆ వేడుక చూడవలయునని వచ్చుచున్నావు. ఈ లోపల నే అన్యాయమైపోదునో ఆ వేడుక చూడలేవు సరికదా, నీ పెండ్లాము, బిడ్డలు అన్యాయమైపోదురు. నీ కేమి?

రా. చె: శివశివా! కాదు... కాదు... హరి! హరి! చచ్చిపోవు వానికి... హుఁ... పెండ్లాము... బిడ్డలు వారితో ఏమిపని! ఒకవేళ నేను చచ్చినప్పటికిని వారి బాధ్యత నా కున్నదందువేని రేపు మా ప్రభు నా మిత్రుడు కుమారగిరి ప్రభువు సింహాసన మెక్కవలయునే కాని అప్పుడు నా పెండ్లాము బిడ్డలకు ‘వృత్తి’ చెల్లింపగలడు.

బ. వీ: కొమరయ్య దొరయు, కాటయ వేమయ్య దొరయు వైష్ణవులు గనుక ‘శివశివా!’ అనవలసిన వాడవు ‘హరి హరీ’ యనుచున్నావు.

రా. చె: అబ్బే! కాదు. నే నెప్పటినుండియో వైష్ణవుడను. శ్రీమాన్ చక్రవర్తుల మత్స్య కూర్మ వరాహ వామన నారసింహ రామత్రయ బుద్ధ కల్క్యాత్మకప్పల పార్థయ్యాచార్యులు గారు నాకు చక్రాంకితములు వేసిన గురువులు.

బండ్లన్నియు నింతవఱకు నాగిపోయి, కదలుచుండుటచే కుమారగిరి యువకుడు గాన కాలును వేమాఱు వలదన్నను, వినక చాలముంగ చేరిన యా బండి దగ్గరకు రాగా, నాయకు రాక గుర్తించి, తత్తరపడి, అచ్చటచేరి, నారాయణయ్యతో ముచ్చటగా మాటలాడుచున్న వణిజులు, బలిజె వీరులు ప్రక్కకు తప్పుకొనిరి. అట్లు ముందుపోవు బండ్లనుండి దిగి వచ్చుచు కుమారగిరి తన చెలికాడు నారాయణయ్యా అతని గురువు దీర్ఘనామమును జదువుటచే నవ్వుకొనుచు నతనిని సమీపించి, "మిత్రమా! నీవు వైష్ణవుడవు; అందును భాగవతోత్తముడవు. సరే. ఈ భాగవతమేమి? మన ప్రయాణము సాగ నక్కరలేదా?" అనెను. అది విని నారాయణయ్యా తొందరగ బండిదిగి కుమారగిరి చేతులు పట్టుకొని, "వీరు నన్ను ఎగతాళి చేయబోయిరి. నేను వెంటనే ఒక వైష్ణవ గురువు పేరు కల్పించి ఆశుధారగాఁ జెప్పివేసితిని."

కుమా: అట్టి గురువు నీకు లేడుగదా, మిత్రమా! అబద్ధమేల ఆడవలయును?

నారా: అభిమానము పోవునప్పు డబద్ధమాడవచ్చు నయ్యా!

కుమా: ఇది యే నీతిశాస్త్రములోని వాక్యముకో

ఒక శ్లోకప్రతీయమున్నది.

దోషమునకు తలచి నీ గురువు ఊరకుండినాడు. ఇందుకు నేను నీ నేరము, ఎరుగుదును నన్ను పట్టుకొనిన భయమును నీ కెరుగను లేదు. అందుచేత నీవు పరమాత్మ నన్ను స్మరించుకొనవలె నని నా అభిప్రాయము. ఏమనా?

నారా: నీవు తెలివైనవాడవు, రసజ్ఞుడవు, సర్వజ్ఞుడవు, విజ్ఞుడవు.

అనుమానించగా కుమారగిరి ముఖ్యాలో అతనిని ఆపి "నీవు అజ్ఞుడవు, పాపము" అని అతనిని చేయి పట్టుకొని తాను కూర్చుండిన బండిలోనికి లాగుకొనిపోవుచు 'బండ్లు కదలింపుడు' అని బలిజెపిరులతో చెప్పెను. కోమటయ్యగారి చెలికత్తెతో బండి యెక్కగనే బండ్లు కదలినవి.

ఆ బండ్లు రాత్రి పదిగంటలకు పదకొండుకు సీమలోని కొల్లూరు చేరుకొన్నవి. అంతకు పూర్వమే అనపోతారెడ్డి కుమారుడగు కుమారగిరియు, ఆయనకు బావ యైన కాటయ వేమారెడ్డియు తిరుపయూరి విహారార్థిగా వజ్రపు గనులు చూచి పోవుచున్నారను వార్త కొల్లూరు కల్లీయుల కందరికిని తెలిసినది. అచ్చటివారికి అనపోతారెడ్డి కొండవీటి రాజ్యము నేలుచున్న కాలమందు కొల్లూరున బ్రాహ్మణులకు 'వృత్తి' గైకొను సహాయ మొనర్చుటయే కాక, కొల్లూరు ప్రాంతపు రత్నాల గనులనుండి మోటుపల్లి వరకు ఉన్న సముద్ర వ్యాపారస్తుల కందరకును పన్నుల భార

మును తగ్గించుటచే, ఆ ప్రాంత జనులకును వర్తకులకును అనపోతారెడ్డి కుమారుడును, ఆయన అల్లుడును తమ నెలవునకు వచ్చుట సంతోషదాయక మయ్యెను. వారనేక విధముల ఆ బావ, బావమఱదులను గౌరవించి విందులు జేసిరి. కుమారగిరియు, కాటయ వేమునకు నెంత వలదన్నను వారా రాచవారికి మర్యాదలను జరపుట మానలేదు. ప్రజలు వర్తకులతో వచ్చుచుండుటచే తమకు బండ్లయు నాహార పదార్థములు మున్నగునవి యన్నియు గలవని చెప్పినను వారు వినలేదు. కుమారగిరి యువకుడైనను వెనుక తన తండ్రి వారికి జేసిన యుపకారములు దలచుకొనియో, వారట్టి గొప్ప మర్యాదలు చేయుచున్నారని తెలిసికొనెను కాని, తాను కొండవీటికి రాజగుట తగవులలో ముగిసినది. ఐనను, వారు [illegible] [illegible] మన్నించిన తన పినతండ్రిని, తాను చిన్నవాడగుటచే నింతవరకు రాజ్య సింహాసనము నధిష్ఠించి యేలిన ఆయన వేమారెడ్డిని, గౌరవించినట్లే గౌరవించిరి. తా నందులకు సిగ్గుపడినను హృదయమునను సంతోషపడెను. కాటయ వేమునకూడ వారి భక్తిగౌరవము లకు సంతసించి వారిని సమాదర భావముతోఁ జూచెను. కొందరు చుట్టుప్రక్కల నున్న గ్రామములలోని బ్రాహ్మణులు, కరణాలు, కాపులు, విశ్వబ్రాహ్మణులు, [illegible] తను ముందు రెడ్ల సైన్యమునందు దళాధిపతులుగను, దండనాథులుగను ఉద్యోగములు చేసి, వయసుమీరి విశ్రాంతి గైకొనుచున్నవారును వచ్చి, నాఁటి రాత్రి మూఁడవ జామున జరిగిన రహస్య సమావేశములో కుమారగిరిని

సింహాసన మధిష్ఠింపఁ జేయుటకు యత్నము చేయుచున్న కాటయ వేమునితో మాటలాడి, ఆతఁడొనర్చు యత్నము నందు తా మాయన పక్షము వహింతుమని వాగ్దానము చేసిరి. అందుచేత కాటయవేమారెడ్డి, వారే దో విధముగ తనకు అండగా నుండగలరో చెప్పి, యాతని రాజ్య తంత్ర జ్ఞానమును, నిశిత శక్తిని ప్రకటించెను. వారాయన శక్తి యుక్తుల కలరి కాటయ వేమఁడును, కుమారగిరియు కొండ వీడునకు తిరిగి వచ్చుసరికి తాము రాజధానికి వచ్చి ఆయ నను గలియగలమని గట్టిగ జెప్పిరి. తరువాత కాటయవేముని రెండు గంటలు మాత్రము నిద్రపోయెను.

చుక్క పొడిచినవేళ నందరును లేచి, కాలకృత్యములను ముగించుకొని, యా రెండెడ్ల బండ్లలో నెక్కి తెల తెలవారు చుండగ రత్నాల వర్తకులతో పాటు అందరును గదలిరి.

వారి బండ్లు కొల్లూరునుండి తూర్పుగ పయనించినవి. ఒక రెండు క్రోసుల దూరము పోవుసరికి కా యడవిదారిలో బండ్లు పోవుచుండెను. ఆ యడవులు, అడవులలోని కొండలు మిక్కిలి రమణీయము, పరమ భయంకరమైన యా మార్గమునందు మఱికొంతవేగ పయనింపఁగా పులిచింతల పర్వతశ్రేణులు వచ్చినవి. అందు కొన్ని కొండలు మిక్కిలి కఠిన శిలామయములై, దట్టముగ చెట్లు పెరిగియున్నవి. కొన్ని కొండలు సూదిగట్లు; కొన్ని కొండలు బోడిగట్లు. ఆ వాలు గట్టులలో కొన్ని దొలచఁగా నెఱ్ఱని యిసుక పొరలు తేరి వచ్చుచున్నట్టి ఆ కొండలమీదనుండి యాదిశేషున కపరావతారములో యనిపించుచు వంపులుతిరుగుచు కొండల

యధిత్యకలనుండి యుపత్యకా భాగములకును, అచ్చటనుండి యడవిదారిని మైదానములకును జలజల ప్రవహించు కొండ సెలయేటి మొత్తములఁ జూచుచు కాటయవేమనయు, కొమర గిరియు, తిప్పయసెట్టియు, నతని బలగమును బండ్లుదిగి బలిజె వీరులు తోడురాగా, నా కొండల వైపుగాఁ జేఁగిరి. ఆ వైశ్య వర్తక సంస్థయందలి త్రవ్వకపు కూలివారును, పర్య వేక్షణోద్యోగులును, భూగర్భ శాస్త్రజ్ఞులును, నా వర్తక సంస్థ కధినేత యైన తిప్పయసెట్టియు, రాజభటులు ముందు వెనుక రాఁగా, కాటయవేమనయు కొమరగిరియు జేఁగిరి. భూగర్భ శాస్త్ర వైదుష్య సంపన్నులగు విశ్వబ్రాహ్మణ కులజులు కొండరాతి నచ్చటచ్చట తమ దగ్గరనున్న పరికర ముతో గొట్టి ఆ శబ్దమును బరిశీలనగా వినుటయు, మరి కొన్ని తావులందు కొండశిలల ప్రక్కల కొంచెము త్రవ్వించి కొండలలో, శిలకును, శిలకును మధ్యనున్న మట్టిని త్రవ్వించి తమ దగ్గరనున్న సూక్ష్మ పరికరములతో నా యెఱ్ఱమట్టిని పరీక్షించుచు నాగుటయునందలి క్రొత్త వారికి వింతగనున్నది.

ఇట్లు పరీక్షించుచు రెండు కొండలు దాటి పోయి మూఁడవకొండదిగువభాగమున త్రవ్వకపుఁబని మొదలుపెట్టిం చిరి. కూలివారు కొందరు రాతిని, శ్రమించి పెద్దపెద్దసుత్తులు, ఘనములతో బగులగొట్టించు చుండిరి. కొంద రిసుకను త్రవ్వించుచుండిరి, మరికొందరు త్రవ్విన యిసుకను ప్రోవులు పెట్టించి, యా ప్రోవులను సెలయేటి నీటిలో జల్లెడలు వేయుంచుచు డిరి. అట్లు నీట జల్లెడలుపట్టగా మిగిలిన యిసు కను దేవించుచుండిరి. అందు కొందరు తడిమి వెలగల రాళ్ళను

గాలించి తీసి, జల్లెడల కొరకు ప్రత్యేకముగా [illegible] రత్నములు, మాణిక్యములు, వజ్రములను కొందరు [illegible] దాచి తీయ [illegible], వారిని పర్యవేక్షకులు రెప్పవేయక [illegible], ఆ పనియందు దత్తశ్రద్ధగ నున్న వారిని హెచ్చరించుచుండిరి. ఇట్లు పరిశీలకులు పర్యవేక్షకులు, పరిశీలకులు, అధికారులు నైన [illegible] విభాగము లుగా నైన రాతిని గాలించుట కొనసాగించిరి, [illegible] వేమునకును ఆనందజనకముగ నున్నది. [illegible] యగు తిప్పయసెట్టి వారిరువురకును [illegible] యీ పని యందలి విశేష విషయములను తెలుపు చుండెను.

నాటి మధ్యాహ్నము భోజనము వేళ [illegible] కొల్లూరునుండి గొప్పవారును వచ్చి ప్రత్యేకము [illegible] కూలివారు - స్త్రీ [illegible], [illegible] కుమారగిరులును వచ్చుటచే [illegible] ప్రత్యేకముగా [illegible]. వారు భోజనమునకు [illegible] తెలుపగనే [illegible] నొకరు వారుగ నిలబడిరి. పర్యవేక్షకులైన యుద్యోగులు, కార్మికు లందరును రత్నము లేమైన దాచుకొన్నారేమో యని యొడలు తడవి చూచినారు. అనుమానము లేనివారిని వెంటనే భోజనమునకు పంపివేసిరి. పర్యవేక్షకులు కూడ కనిపెట్టి యుండు వారి పై యుద్యోగులగు పరిశీలకులును అనుమానించిన కార్మికుల నొక ప్రక్కకు తీసికొనిపోయిరి. ఆ కార్మికులు కట్టు పుట్టముల నూడదీసికొనిరి. పరిశీలకులు వారి వస్త్రములను దులిపించి యనుమానము తీరిన వెనుక వారిని తిరిగి వస్త్రములు గట్టుకొనిచ్చిరి. తరువాత పర్యవేక్షకులను బిలిచి వారినికూడ తడవి చూచి పరిశీలకులు, అంద

గను భోజనమునకు పొమ్మని చెప్పిరి. ఈగని పనివారి కిది యాలవాలమైన వివరము. కొంతమునుండి యిది యంతయు పరిశీలించుచున్న నాకు సంగతి స్పష్టముగా తోచుచున్నది.

కుమా: మిత్రుడా! నీవు దేవయసెట్టిగారికంటె గట్టి వాడవు. కార్మికులు వజ్రములను రత్నములను దాచుకొందు రేమో యని వారిని నీవు పరిశీలింతువు, కానా!

తిప్ప: అవునయ్యా. ఒక్క రత్నమునుగాని ఒక్క పెద్ద వజ్రమునుగాని వారొక్కసారి దాచికొనిపోయినచో నాకు వ్యాపారమందు నష్టము రాదా? అది అలవాటయ్యెనేని నేను మునిగిపోవుదును గదా! అట్లగు నేని మా కొండ వీటివారికి నచ్చి కొందగలను? నిప్పులు దీసికొనిన దానికి వేసిన పెద్దమొత్తము సన్నముగ చెల్లింపలేను. స్వామీ! అప్పుడు బిడ్డలు ఓడలు, ఓడలు బిడ్డలు నగును. నా తండ్రికంటె నేను గట్టివాడని సందేహము? మనలో మనమాట. మనమిద్దరము స్నేహితులము గనుక ఈమాట లనుచున్నాను. నాకీ వ్యాపారవృద్ధియు, దానితో నైశ్వర్యమును లేనిచో నన్నెవరు గౌరవింతురు.

కుమా: (నవ్వుచు) నేను గౌరవింతును.

తిప్ప: దైవమనుకూలించి నీవు కొండవీటికి ప్రభువు కావలయునని కోరుకొనుచున్నాను. నా వ్యాపారమునందు నష్టమును జూపి మీకు కట్టవలసిన శిస్తు చెల్లింపను. అప్పుడు నీ ఔదార్యమును జూడగలను.

కుమా: నిన్నప్పుడు భాండాగారాధ్యక్షుని గావింతును.

తిప్ప: అది నాకు నమ్మకము లేదు.

ఇంతవరకును స్నేహితుల సంభాషణములను వినుచున్న కాటయ వేముని నవ్వి "భవిష్యత్తులోని తిరుపురుని తొంగిచూచి పగటి కలలు గనుచున్నట్లున్నది" అనెను.

తిప్ప: అదికాదు స్వామీ! మీవంటి రాజ్యతంత్ర ధురంధరులు బాసటగా నిలిచిన యదృష్టవంతుడు నా స్నేహితుడు. మీ తిరుపురకును బాంధవ్యమున్నది సరే, పరస్పరము గణనీయమైన స్నేహ మున్నది గదా!

కాట: నీకు లేదా!

తిప్ప: చిత్తము. నాకును కోమరయ్యా దొర యనిన నంతే. మీ వంటి శత్రువీర భయంకరుని యండతో నీయన సింహాసన మధిష్ఠింపగలడు గాని, నా వంటి వాని స్నేహ మేమి జేయును?

కాట: తిప్పయా! నేనొక్కడను కోమరయ్యా శక్తి యుండి యేమగును. మీ వర్తక సంస్థలయొక్క వీర భటులను మన సంస్థ భటులతో పాటు సేనను మీ వశము జేయింతును. మీ సైన్యమున కడ తోడగును. ఔనుగాని, వారసత్వ యుద్ధము తప్పదా?

కాట: పెదకోమటి వేముడు తనకే సింహాసనము రావలయుననియు, అదియే న్యాయమనియు జెప్పుచున్నాడట! మామిడి సింగనాదులందఱును ఆయన పక్షము వహించిరి. వారందరును పాశుపత శైవశాఖవారట. నేనును కోమరయ్యయు వైష్ణవులమట. ప్రోలయ వేముని కాలమునుండీ అద్దంకి, కొండవీడు రాజ్యము శైవ ప్రభువులే యేలిరట.

అందుచేతనుండి తనే రాజు కావలయునని బలమును సమీకరించుకొనుచున్నాడు. నీవును షట్కాల శివార్చనా తత్పరుడవు గదా! మాకు నీ యూత యుండునా ? యని...

తిప్ప : (మాటలు నాగించుకొని) ఔను. నేనును శైవుడనుగాని, పెదకోమటి వేమారెడ్డి రాజ్య సింహాసన విషయమును నకును, వ్యక్తిగత విషయమై, శైవ్య సంఘమ శూన్యబుద్ధితో యట్టి మతమునకును ముడి పెట్టుట బోడితలకును బోడ్డుపై వేలికి ముడి పెట్టినట్లగును. మతము శైవమో, వైష్ణవమో యనది యేతరమో దానితో పని లేదు. అది పారలౌకిక విషయముగాని, లౌకిక విషయము గాదు. లౌకిక విషయముల యందును నీకీ పట్టుదలయుండవలయును గదా.

కాటి : తిప్పయ్యా! నీ మాటలు నాకు ఆసంగమును గలిగించుచున్నవి. నీవు కాలమును దాటిన దృష్టి కలవాడవు. నీవు వాగ్దానము చేసినచో చిత్తశుద్ధితో నెరవేర్చును మిత్రుని సింహాసన మెక్కించినవాడవగుదువు; నేను నాకు న్యాయముగ వచ్చిన సింహాసన మెక్కించిన వాడనగుదును. నాకంటే నీవే కీర్తి దక్కించుకొందువు. అది చెప్పుము?

తిప్ప :. నేను వాగ్దానము చేయుచున్నాను. పెదకోమటి వేమారెడ్డి, నా యాప్త సోదరుల మరియెవరు మతప్రసంగము గాక జూచినను న్యాయము ననపోతారెడ్డిగారి కుమారుడగు కొమరగిరి యందే యున్నది గాన, ఆయనకు బాసటగా నిలుతును. సరియే !

కాటి : ఆ... నీవును స్నేహైక పాత్రుడవు సర్వక్షి

తగిన పుత్రుడవు. నా మనస్సులో ఈ చింతయే యున్నది. ఇప్పుడు నా యనుమానమును దూఱిచి వేసితివి.

తిప్ప : స్వామీ! ఈ విషయము లెట్లు .... మీరు నాతో నెవరికిని దెలియకుండ వచ్చినది? గనుల లోని రత్నాలను సేకరించు పద్ధతులను జూడవలయునంటిరి. నిజమే యనుకొంటిని! మీ కెంత గాంభీర్యమున్నది!

కాట : అది నిజమే. నీ మనస్సులోని గుణరత్నా లను, గనులనుండి వెలుపలకు దీయించితిని. ఆ కాంతుల కిప్పు డానందించితిని.

తిప్ప : సరియే, కానిండు. మనము తిరిగి యింటికి బోయిన వెనుక రహస్యముగనే గలిసికొనుచుండవలయును.

కాట : ఔను అట్లే చేయుదము.

ఇంతవరకు వారు మువ్వురును దప్ప నచ్చట నెవ్వరును లేరు. ఇంతలో నంతకు పూర్వము త్రవ్విన గను లను జూచి వచ్చిన నారాయణయ్య, "అయ్యా, ఆకలి దరుగుచున్నది. కడుపులో నెలుకలు దూరి హడావుడి చేయు చున్నవి. ఇక భోజనము చేయవలయును రండు" అనెను. కాటయ వేముడు నవ్వుచు "బ్రాహ్మణో భోజన ప్రియః" అనెను. దానికి నారాయణయ్య 'క్షత్రియో రణప్రియః' అని తల పంకించెను. ఆ తరువాత వారందరును అడవి విడి డికి బోయి భోజనములు జేసి విశ్రాంతి నొందిరి, మఱునాడు ఉదయమే లేచి కాల్యములను నిర్వహించుకొని కాటయ వేముడును, కుమారగిరియు నచటి తిప్పయసెట్టి రాక కెదురు చూచిరి. తిప్పయసెట్టి కొల్లూరు గని పను లున్నతోద్యోగుల

కొప్పగించి బండ్లు గట్టించి మరల ప్రయాణమున కన్నియు ఆయత్తపరచి వారి దగ్గరకు వచ్చెను. ఆ దొర బిడ్డలును, తిప్పయ సెట్టియు నొక బండియందే కూర్చుండిరి. నారాయణయ్యను వారి వెనుక బండిలో నెక్కించిరి.

అచ్చటచ్చట నాగుచు వారు మూడు దినములు ప్రయాణము చేసిరి. నాలుగవ నాటి యుదయము తొమ్మిది గంటలకు వారు అహోబిలము పర్వతశ్రేణులలో వెనుకనున్న కొండలదగ్గరనున్న యడవులలో బండ్లనాపిరి. ముందే తిప్పయ సెట్టి వచ్చుచున్న వార్త అచ్చటి చిన్నచిన్న పాళెగారికిని, యడవులలోని భిల్లులకును దెలియనంపుటచే వారచ్చటకు వచ్చి తిప్పయసెట్టిని గలిసికొనిరి. దిగిన వెంటనే బండ్లను నిలిపి యాటవికులను ముందుగాకొని యా దుర్గమారణ్యములలో జొరబడిరి. ఆ ప్రదేశమందలి కొండలమీది యరణ్యములు, దిగువ లోయల కెదుగుచున్న వనస్థలులును అతి క్రూర మృగ సంచార భూములు. ఆటవికులును, వీరభటులును, వారి వెనుక గజతల యెడ్లను తోలుకొని వచ్చువారును, ఆ వెనుక నాయుధ హస్తులైన బలిజె వీరులును గలరు. ఇప్పుడు వారికి తప్పెటలు వేయువారు ప్రక్కలయందు బోవుచుండిరి. ఎన్నో జంతువులు కనిపించుచు తప్పెటల ధ్వనులకు వైదొలగుచుండెను. వారు దారిలో క్రూర మృగములను దప్పించుకొనుటయే గాక, యనుక్షణమును భీకర కుంభీనసములను గూడ తప్పించుకోవలసి వచ్చుచుండెను. దారి కంటకమయమై కొంత బాధాయుతముగా నున్నను ప్రకృతి రామణీయకత్వము వారికి శ్రమాపనోదన

మైనది. కాటయ వేమనయు, కుమారగిరియు వారి వెనుక నారాయణయ్యయు, ముందున్న వీరభటులు వెనుక అవచి తిప్పయసెట్టియు బోవుచుండిరి. అట్లు కొంతదూరము అడవి నడ్డముగా దాటిరి. కార్మికులతో సంయుత మగు సైన్యము రెండు కొండల యెదుట నాగిరి.

ఆ రెండుకొండలలో నొకటి మిక్కిలి యెత్తు. రెండవది దానికంటె కొంచెము తక్కువయెత్తు. ఆ రెండును పూర్తిగా విడిగా నున్నవిగాని యొకదానికొకటి మిక్కిలి దగ్గరగా నున్నవి. ఆ మిక్కిలి యెత్తయిన కొండ నెక్కుటకు దారి, గిరిపైనున్న చెట్లనడుమను సూర్యభాసురాగ ప్రకాశితమై కనబడుచున్నది ఆ కొండ దిగువ భాగమున చేరుకొనుటయు నంత కష్టముగా గానుపించుటలేదు. రెండవ కొండ నెత్తము విశాలముగా నున్నట్లు తోచుచున్నది. చెట్లు, పొదలు, అల్లిబిల్లిగ చెట్లు నల్లుకొనిన అనేకములగు తీగలును గలిగి భయావహముగా నున్నది. దాని సమీపించుటకు వీలులేనిది. ఆ కొండపైభాగమున నీటికయ్యలు, ఆ విశాలమైన కయ్యలలో నొడ్డున నడవి పందులు, అడవిదున్నలు మసలుచున్నవి. ఆ కొండ కెదురు వరకును నెదుట నెన్నియో పడియలు, గుంటలు వానిలో నిండ నీరు, ఒత్తుగ నెదిగి తుంగయు గలదు. అందుచేత నది దుర్గమముగా నున్నది. కొండ దిగువ భాగ ముల యందుగూడ క్షణక్షణమునకును స్వేచ్ఛగా నన్నివైపు లను నెన్నియో రకములయిన విషసర్ప సంచారమును గనబడుచున్నది. మానవు లధిరోహించుటకు వీలులేని దా కొండ.

వారు తీసుకొని వచ్చిన కాని దళాలు ఎడ్లను ముందుగా పెద్దకొండమీదికి తోలుకొని పోయిరి. ఆ వెనుక పొడవైన తాడు చెక్కలతో బిగించిన యినుపచక్రము లోని వైపునకు, మరియొక వైపు పెద్దపులుల వంటి నోళ్ళుగా చెక్కలతో బిగించిన యంత్రమును నలుగురు మనుష్యులు భుజములమీద పెట్టుకొని పోయిరి. ఆ వెనుక నలుగురు బలిష్ఠులయిన పను జాల చేతులలో పొడవును, వెడల్పును బాగుగా కానవచ్చు నట్టి పిడులుగల కత్తులను తీసికొనిపోయిరి. ఆ కొండ ఎత్తయిన గగనమును ఎక్కుటకు కష్టముగ లేదు. అందరును ఆ గొప్పకొండ నెత్తముపైకి ఎక్కిరి. దాని ప్రక్కనున్నదే వజ్రాలకొండ. అది వీరెక్కిన కొండకంటె యెత్తు తక్కువ. అందరును ఆ కొండ నెత్తముపై చేర్చిరి. అప్పటికి ఉదయము పదకొండు గంటలు దాటినది. ఎండ చక్కగ కాయుచున్నది. ఆ నెత్తము నందు సూర్యుని కొన్ని కోణములలో ధగద్ధగా యుతమగు త్రిభుజములు నెత్తమును ప్రకాశింపజేయు చున్నవి. అది చిత్రముగ నున్నది.

ఎడ్లను పక్కనున్న కొండపై నిలిపినారు. కత్తులు చేత పట్టిన వారికి ముందుగ నడుగగనే వారు శీఘ్రముగ నొక్కొక్క క్రొత్తనొక్కొక్క నెద్దును ఖండఖండము లుగ చేసి, ఆ చీల్చిన మాంస ఖండములను నెత్తురోడి కలు గట్టుచున్నను తిరుగుచున్న ఆ యంత్రములపై నున్న పెద్ద చతురస్రమగున గొట్టములో వేయుచుండిరి. అవితిరుగు చున్న చక్రముల కెదురువైపున యంత్రమం దమర్చబడిన చెక్కల నోరులుగుండా అతివేగముగ చెదరు చెదరుగ

వజ్రాంగిరి నెత్తమునను, నెత్తపు సమీపము ప్రదేశముల యందును బడుచుండెను. వాయువు శీఘ్రప్రచారము చేయుచున్నది. అచ్చట పడిన పచ్చిమాంసము, నెత్తురుతో కలిసి గుప్పున చుట్టుప్రక్కల యడవిలోని చెట్లపై ప్రసరించినది. రాబందులు, డేగలు, గ్రద్దలు, గాలి వీచినంతలో దరలో కొండ నెత్తమున వ్రాలుచున్నవి. తమ స్థావరముమీదకు దండయాత్రగా వచ్చిన రాబందులను, పెద్ద డేగలను, గ్రద్దలను జూచి కోపించి రక్త పింజరలు, నాగుపాములు, గోధుమ త్రాచులు, జెఱ్ఱిగొడ్డులు, కొండచిలువలు నెత్తమున కన్ని వైపులనుండి మందలుగా వచ్చుచుండుటచే ఉష్ణాహారమును కోల్పోవలసి వచ్చునని పక్షులు జడియుచు, తోకలమీద లేచి మ్రోగునట్టి పాములను తప్పించుకొని యెగురుచు మాంసము ముక్కలను తాకక నిలువున నెగిరి పాము లువ్వెత్తున నేలకు జారగా నెఱచి నోట గరచుకొని తమతమ నెలవుల కెగిరిపోవుచుండెను. ఆ మాంసపు ముక్కలు యంత్రము నుండి చెల్లాచెదరై యా నెత్తాన పడగా రత్నము లా జిగురయిన మాంసపు ముక్కల కంటుకొనుచుండెను. ఆ పక్షు లా మాంసమును నోట గరచుకొని తమతమ కులాయములున్న వృక్షశాఖలపై నిలచి, పొడిచి తినునప్పుడు రత్నములు జలజల చెట్లక్రింద పడుచుండెను. అలవాటుగా వాని నెలవులు తెలిసిన యాటవికులు తిప్పయసెట్టి యొక్క టత్తైవు జీతగాండ్రు గనుక వాని నేరి తెచ్చి పర్యవేక్షకుల ద్వారమున పరిశీలకుల దగ్గర రాశి పోయుచుండిరి.

ఈ విచిత్ర ప్రకృతి దృశ్యమును బరికించిన కుమారగిరియు, కాటయ వేమనయు నాశ్చర్యచకితు లయిరి.

కుమార: కాటా! ఈ కొండమీదికి మానవు డడుగు పెట్టుట సాధ్యము కాని పనిగదా! ఎంత కాల మాలోచించి మనవారు ఈ యుపాయమును బన్నిరో తెలియదు కాని, మానవు డాలోచనతో జేయరాని పనిలేదు.

కాట: నిజము. అచ్చటి కొల్లూరు దగ్గరనున్న రత్నాలగనులు, ఇచ్చట ఈ యహోబిల శ్రేణిలోనున్న ఈ పర్వతము ప్రసాదించు వజ్రాల రాసులు మన కొండవీటి రాజ్య రత్నభాండారములు మానవుడు పట్టి యుద్రేకముల దారిని పోవుట తనకు కీడు మూడునట్లు చేసికొనుట, ఆలోచనా పూర్వక క్రియాకలాపు డయినచో నీ లోకమున సుఖములు బడయుట.

అట్లు వారు వజ్రసేకరణమును రెండు దినములు జూచిన వెనుక తిరుగు ప్రయాణములో నహోబిల నృసింహస్వామి నర్చించి, యచ్చటి మొదటి రెడ్డిరాజు ప్రోలయ వేముడు కట్టించిన దేవాలయ సోపానములను దిలకించి కొండవీటికై పయనించిరి.

రెండు

అనవేమారెడ్డి మరణించి యప్పటికి రెండునెలలైనది. ఆయన రెడ్డిరాజ్యమును పరిపాలించిన రాజులలో మూడవవాడు. మిక్కిలి పరాక్రమశాలి; ధర్మశీలి; లలితకళా సర

స్వాతీ చరణ లాక్షారసమును నొసలు నద్దుకొను యా యరుణారుణ కాంతులను పలు దెసల ప్రసరించిన పుణ్యమూర్తి. ఆయన పరిపాలనా కాలమున కొండవీటి రాజ్యము మూడు పువ్వులు నాలుగు కాయలుగా విలసిల్లినది. ఆయన మహావీరుడై రెడ్డి రాజ్యమును, కొండవీడు రాజధానిగా శ్రీశైలము మొదలు గోదావరి మండలములోని పీఠికాపురమువరకును జయించెను; అటు వెనుక సింహాచలము వరకును రాజ్యమును వ్యాప్తము గావించెను. ఆయన అగ్రజుడయిన అనపోతారెడ్డి మరణానంతర మాయన కుమారుడగు కుమారగిరి చిన్నవాడగుటచే కొండవీటి రాజవంశపు దొరలు, సామంతులు, మంత్రులు, దండనాథులును పట్టు జేసి కరుణ దండయాత్రల నుండి దేశమును రక్షించి వ్యాపింప జేయగల నాయకు డన వేమారెడ్డి నొక్కనినే యువి యేకగ్రీవముగ నిర్ణయించుటచే నాయన 'రాజ్యశ్రీ రమారమణీ స్వయంవర పతి' యై యామె నల్లాలింగా వెలిసినవాడు. ఆయన గొప్పదాత యగుటచే ధర్మాన్న వేమారెడ్డి యను ఖ్యాతి నొందెను. ఆయనకు పురుషసంతానము లేదు.

అనవేమారెడ్డి పరమపదించు నప్పటికి కొమరగిరి ముప్పది రెండేండ్లవాడు. కొమరగిరియే యనవేమారెడ్డి కుత్తరక్రియలు జేసెను. ఆ సమయమున నా పన్నెండు రోజులును నానావిధయోగతు లయిన రాజబంధువులును సింహాసన మెవ రధిష్ఠింపవలెనను విషయమును గూర్చి వారివారి యాప్తబంధువులతో జర్చించుకొనుచుండిరి.

కర్త నిర్వర్తించుచున్న కుమారగిరి యేమియు పట్టించుకొననట్లు యుండెను. తన విధి నిర్వర్తింపవలయును గాన, పినతండ్రి పుత్త్రక్రియ లొనర్చెనుగాని తాను వార సామ్రాజ్య భాగ్యమును గట్టిపరచుకొనుటకు చేయలేదు. కాని పెదకోమటి వేముడు ధనదపురము (చందవోలు) నుండి అన వేముని ఉత్తరక్రియలకై వచ్చినవాడై ప్రస్థానము దచ్చెను. దానితో రాచకుటుంబముల మధ్య కల్లోలము పుట్టెను.

రెడ్డిరాజ్యస్థాపకుడగు ప్రోలయ వేమారెడ్డి సోదరు లైదుగురు. వారిలో మాచారెడ్డి పెద్దవాడు. ఇతడు తన తమ్ముడు మహాయోధుడును, రాజనీతి విశారదుడు నగుటచే ఆ యన్నయగు మాచారెడ్డియు నతని తమ్ములయిన అన్నారెడ్డి, దొడ్డారెడ్డి, మల్లారెడ్డి యను వీరులు నాతడు రెడ్డిరాజ్యమును స్థాపించుట కాధారభూతు లయిరి. అందు మాచారెడ్డి కుమారులు ముగ్గురు రెడ్డిపోతారెడ్డి, పెదకోమటి, నాగారెడ్డి యనువారు. వారిలో పెదకోమటిరెడ్డి కిరువురు కుమారులు. వారే పెదకోమటి వేమారెడ్డి, మాచారెడ్డి యనువారలు. ప్రోలయవేముడు మాచారెడ్డికి కృష్ణానదికి దక్షిణమున నున్న చందవోలు రాజ్యమునిచ్చెను. ఆ చందవోలు రాజ్యమును వారు పాలించుకొనుచుండిరి. అందుచే పెదకోమటి వేముడు తనకు రాజ్యము సంక్రమింపవలసి యున్నదని కొంత యాందోళన లేవదీసెను. కొందరు బంధువు లతని పక్షమును వహించి అనవేమారెడ్డి మరణించి రెండవ నెల గడవకుండ రాజధానియందున్న సామంతులలోను,

మంత్రులలోను, బ్రాహ్మణులలోను, సాధనాధ్యక్షులలోను [illegible] సంపాదించిరి. [illegible] కుమారగిరియు, [illegible] [illegible] [illegible], భర్తయగు కాటయ వేమ[illegible] [illegible] తెలిసికొనిరి. కుమారగిరి[illegible] [illegible] కాటయవేముడు [illegible] [illegible]డు గూడ తనతో సింహాసనాధికా[illegible] [illegible] మెవ్వరితోడను బలుకరించినను మాటలాడకూడదని చెప్పెను. తనకంటె పెద్దవాడు, రాజనీతిజ్ఞుడు, నైన తన బావ చెప్పిన ప్రకారమే యాతడు ప్రవర్తించెను.

చందవోలు రాజ్యభారమును మంత్రుల కొప్పగించి పెదకోమటి వేముడు రాజధానియందే యుండి తనవలె శైవ మతాభిమానులై, శైవాచారపరులై, విజ్ఞులైన మామిడి పెద్దన్న మంత్రిని ఆయన సోదరుడును, మహా మేధావియు, పండితుడు నగు మామిడి సింగన్నను దన పక్షమునా నట్లు చేసికొనెను. అనవేమునకు ప్రధానియై రాచకార్యముల [illegible] నెఱపి తీర్చిదిద్దిన మహామేధావియు, నియోగి వంశమణియు నైన మామిడి పెద్దన్నవంటి పెద్దలే పెదకోమటి వేముని పక్షము గైకొని యాతనికే సింహాసనము రావలయునని రహస్యప్రచార మొనర్చిరి. దానితో సామంతులలో వెలుగోటి రాయప నాయకుడును, గజరావు తిప్పా యకుడును గూడ పెదకోమటి పక్షమే వహించిరి

సామంతులలో చాలమందికిని, వెలుగోటి వారికిని గూడ కుమారగిరిపై ఈర్ష్యాద్వేషములు లేకపోవచ్చును గాని, మహావీరుడు, రాజనీతి విశారదుడు, మంత్రాంగ దక్షుడు నగు కాటయ వేము డనిన పెదకోమటి వేమున

కెంత కక్షయో వారికి నంత ఈర్ష్యాసూయలున్నవి. దీనికి తోడు వైష్ణవుడై, కుమారగిరినికూడ వైష్ణవ మతావలం బిగా నొనర్చెననియు గోపమున్నది. పెదకోమటి వేముడు మరియొక ప్రచారము గూడ జేసిరి. కీర్తి శేషుడగు అనవేమా రెడ్డి త్రిపురాంతకమందు వేంచేసియున్న శివదేవు డిచ్చినదే రెడ్డి రాజ్యమని యెప్పుడును జెప్పెననియు, నందుచేత నా రాజులు మతాంతరులైన రాజ్య శ్రేయస్సునకే ముప్పు వాటిల్లుననియు, నిప్పుడంటి స్వామి యలిగినచో ప్రజలకు ముప్పు తప్పదనియు శైవాచారపరులలో గొందఱు సాధారణులచేత గూడ పట్టణములో బ్రచారము సాగించిరి. వైష్ణవ గురువులగు చక్రవర్తుల శ్రీనివాసుల దాసులును, కందాడై అయ్యవారలు శిష్యులును నగు వైష్ణవు లందఱును కుమారగిరియే సింహాసన మెక్కదగినవాడనియు, "నా విష్ణుః పృథివీపతిః" అను శ్రుతి వాక్యము గూడ విష్ణ్వంశము లేని వాడు రాజగుట తగదని, చెప్పుచున్నదని వ్యాఖ్యానించుచు పోషణకర్త యంశమే ప్రభువు కావలయును గాని నాశకర్త యంశము ప్రభుత్వ పదవికి నర్హము గాదనియు, పెదకోమటి వేముడుగూడ కాటయ వేమునివలె సంస్కృతమును జదువుకొనినను, సంగీత శాస్త్రము నభ్యసించినను సునిశిత బుద్ధిశాలి గాదనియు, అందును రెడ్డిరాజ్య వ్యవస్థాపకుడైన ప్రోలయ వేముని మనుమనికి రాజ్యము భుక్తము గావలయును కాని ఆయన యన్న మనుమనికి గాదనియు ననేక విధముల వైష్ణవ మతస్థులు గూడ గొండవీటిలో బహుళ ప్రచారము గావించిరి. ఈ ప్రచారములయం దిరుపక్షముల వారును

రాజకీయాంశములను బూర్తిగా విడిచి, నూతన కావ్యప్రదేశములను ప్రదర్శించుకొనుచు ననహ్యించుకొనుచు గౌరవించుకొనుచుండిరి. ఇది సాధారణముగ ప్రధానముగ కొండవీటిలో బలుకుబడి గలిగిన అప్పనమంత్రి, రాయని భాస్కరుడు మొదలగు విద్వాంసులతో వెంకటాద్రి కుమారగిరి పక్షమును వహించి రాజనీతి శాస్త్రము ప్రకారము రాజ్యవ్యవస్థాపకుని మనుమడే రాజు కావలయునని యుక్తియుక్తముగ లెస్సయనియు చెప్పుచుండిరి.

కాటయ వేమారెడ్డి జరుగుచున్న రభస నంతయు దెలిసికొనుచు నానా రాజకీయ ప్రచారములు బాహాటముగా జేయుట నిరాసముగా కేంద్రప్రభుత్వము నంటి కవిలెనగ్రహతులను, సంప్రదాయములను, కార్యములను, దళాధిపతులను, తన పక్షమునందు యున్న దండనాథులను, మిత్రులయందు దన సేవలకు రక్షించుకొని యాలోచనను జేయుచుండెను.

ఒకనాడు తన కాంతరంగిక విశ్వాసుడు, రాజ్యమునకు బలమైన కేంద్రప్రభుత్వ ఆదాయవ్యయ విషయములయందు దిట్టయగు నగు రాయసము గానసితో మాటలాడుచుండగా నాతడు స్వదేశ విదేశ వాణిజ్య సంస్థలవారితో కేవలము వైశ్యసంస్థల యజమానులను, (బలిజ) బలిజ వ్యాపారస్థుల సంస్థల యధినేతలను గూడ తమ పక్షమును వహించునట్లు చేసికొనవలసిన దనియు. వారి సరుకుల రవాణాలో చోరులు, దొంగలు నగు వారివలన దారులలో బాధలు వారయకుండ పరిపోషించుకొనుచు, వీర బలిజ భటతండములు, అంతర్యుద్ధమే తప్పనిచో సహాయపడునట్లు

చేసికొనవలసిన దియు జెప్పెను. అందును దక్షిణభారత వణిక్ప్రముఖులలో శ్రేష్ఠుడగు అవచి దేవయసెట్టి కుమారుడు తిప్పయసెట్టి తమ పక్షము వహించిన మొదల శ్రేయస్కరమని యతడు చెప్పెను. కాటయవేముడు దానికి నట్లె యనెను.

చిన్నతనము నుండియు కుమారగిరియు, తిప్పయసెట్టియు, నన్యోన్యము మైత్రిగలవారు. అందుచేత అతనిని తన పక్షమునకు త్రిప్పుకొను యత్నము చేయవలయును. అతడు తన దగ్గరకు వచ్చినను, తాను వారి వర్తకపు [illegible] పోయినను ప్రమాదము. అందుచేత నతనికి రహస్య వర్తమానమంపి యతడు కొల్లూరు [illegible], [illegible] [illegible] [illegible] [illegible] బోవ నెంచినట్లు [illegible], యతనితో రహస్య ప్రయాణము జేసెను. అనగా తిప్పయసెట్టి తన సామానులలోని వారివలె కాటయవేముడును, కుమారగిరియు నతనితో ప్రయాణించుచున్నట్లు [illegible] తెలియగకుండ జేసెను.

ఆ విధముగ కాటయవేముడును, కుమారగిరియు నవచి తిప్పయసెట్టి చేత బాస చేయించుకొని యతనికంటె ముందే కొండవీటికి చేరుకొనిరి.

పెదకోమటి వేమునకును నతని తమ్ముడు మాచారెడ్డికిని యితర రాజబంధువులకును వారెచ్చటికేగిరో తెలియక గింజులాడుకొనిరి.

అ॥ వేమారెడ్డి యంత్యక్రియల యందును, రాజ్యభారసత్వ విషయమున గూడ ఖండితమైన యభిప్రాయములు

గల రెడ్డిదొరలలో కొందరు సింహాసనాధికారము కొమార గిరిదా, పెదకోమటి వేమునిదా యను ప్రద్వేషమును బెంచు కొనినచో రాజబంధువులైన రేష్టు ధరువాగులు వాగ్దె యుద్ధ మునకు సిద్ధపడినచో రెడ్డి రాజ్య మంతరించుటకు తమ చేతు లతో దామె ద్రోహము నొనర్చినవార మగుదు మనుకొనిరి. తమకు శత్రువులైన విద్యానగర రాజులకును, రాచకొండ, దేవరకొండల వెలమదొరలకును కొండవీటి దొరలు జొట్టు చేతి కందిచ్చినవా రగుదురని కూడ భావించిరి. ఇప్పటికే త్రిపురాంతకము, శ్రీశైల ప్రాంతము, ఉదయగిరి దుర్గము లను విద్యానగర రాజు స్వాధీనము జేసికొనగా నాయనను శ్రీశైల త్రిపురాంతక విషయముల నుండి తరిమికొట్టుట జరిగినది కాని, ఉదయగిరి దుర్గము, విద్యానగరము వారికి పూర్తిగ స్వాధీనమై వారి యధీనమున నుండెను. పెద కోమటి వేముడు కుమారగిరి కంటె చిన్నవాడగుటచే నాత నికి గూడ నచ్చజెప్పి యంతర్యుద్ధము జరుగకుండ జూడ నెంచిరి. దీనికొరకు సమావేశము జరిపి రాజబంధువుల యందు ముఖ్యులగు వారిని మామిడి పెద్దన్న, మామిడి సింగన్న, వెలుగోటి రాయపనాయకుడు, గజరాయతిప్ప నాయకుడు, రాయని బాచడు, అప్పన పెద్ది, రాజమహేంద్రవర సీమ నుండి వచ్చియున్న బంధువులగు అల్లాడ రెడ్డిని బిలిపించి వృద్ధులగు రెడ్డిదొరలు రహస్య సమావేశము జరిపిరి.

ఆ సభకు పెదకోమటి వేముడును, ఆయన తమ్ము డగు మాచారెడ్డియును గూడ బిలిపింపబడిరి. కుమార గిరియు, కాటయవేముడును గూడ రావింపబడిరి. రెండు

పక్షములకొక ప్రక్కగా నున్న విశాలమగు అట్ట ప్రదేశము పొందికగా చేయబడి యున్నది. దానికి ముందొక నేత్రపటము తెరగా నమర్చబడి యున్నది. ఆ సన్నని ముఖ్యరంగముతో ప్రకాశించుచున్న తెర వెనుక నిలుచుండు వరుసలో ముందు వేమసాని కూర్చుండి యుండెను. ఆమె తండ్రి, నిన్న మొన్నటి వరకును రాజైన అనవేమారెడ్డిని చిన్నతనము నుండియు పెంచుటయే కాక, అనపోతారెడ్డి తరువాత అనవేముని సింహాసన మెక్కించుటకు ప్రధానకారకుడు. అంతియ కాక ఆమె స్వయము సంస్కృతమున మిక్కిలి విదుషీమణి. ఆమె ఋజుప్రవర్తన, మధురమైన వాగ్విలాసము, భర్తృసేవా పరాయణత్వము, ఆచారసంపద మున్నగు గుణములు ఆమెకొక ప్రత్యేక వ్యక్తిత్వమును సమకూర్చినవి. రాజస్త్రీలందరును ఆమె నెక్కువ గౌరవముగా జూతురు; ఆమె సద్గుణములచేత అనవేముడు తన తోబుట్టువు కంటె నెక్కువగా జూచుకొని ఆమెచే నెన్నియో దానధర్మములు చేయించి శాసనములు వేయించెను. అందుచేత రాజకుటుంబమునకే కాక రాజబంధువులైన మగవారందరకును గూడ గౌరవనీయురాలై యుండెను. తరువాత అల్లాడ రెడ్డి ధర్మపత్నియు నామె ప్రక్క కూర్చుండెను. ఆ వెనుక వరుసలో నొకచోట కుమారగిరి యక్కయు, గాజులయవేముని ఇల్లాలు నైన దొడ్డాంబికయు, ఆమె ప్రక్కనే కుమారగిరి భార్యయైన మల్లికాదేవియు కూర్చుండిరి. అమరావతీ పురాధినాథుడైన గన్న భూపాలుని కుమార్తెయు, పెదకోమటి వేముని భార్యయు నగు

సూరాంబిక, పెదకోమటి వేమాని తమ్ముని భార్య సోమాంబా వారాసీనులై యుండిరి. మిగిలిన రాజబంధువుల భార్య లన్ని [illegible] యుండిరి [illegible] గుసగుసలుగా వారి మాటలు [illegible] యున్నా గూర్చియే సంభాషించు కొనుచుండిరి. [illegible] 'మీరు మా [illegible] మా [illegible]డు' అని వంతులు [illegible]. అప్పుడు [illegible] ఎవరికో అకా రణముగా [illegible] ద్వారమున [illegible] ఇంతలో ఆరడుగుల పొడవైనవాడు, చేతిలో బంగారు పొన్నుకఱ్ఱను పట్టుకొన్నవాడు, [illegible] పైబడి యున్నవాడు, ఆ వయసున గూడ మిసిమిబంగారు ఛాయ ధగ ధగ లుడుగనివాడు నైన ఇమ్మడీంద్రుడు కోరసాగ జుట్టు కొని జరీయంచుల [illegible] యుత్తరీయమును [illegible], ఎడమచేతి వ్రేలను [illegible] యుంగరము ప్రకాశింప సభలోనికి వచ్చినాడు. ఇమ్మ డీంద్రుడు, అనవేమారెడ్డి కాలమున ప్రధాన సభ్యుడు. ఏ విషయమునైన నిష్పాక్షికముగా, సాకల్యముగా బరిశీ లించి నిర్ణయింపగలవాడు. సభలోని వారెల్ల దొరలందఱును లేచి నిలబడి ఆయనను గౌరవించిరి. నారాయణను సభలో నగ్రపీఠమున నాసీనుని గావించిరి. అంతవరకును నొకవైపు మగవారి గుసగుసలును, మరియొకవంక రాచవనితల గుసగు సలును ముమ్మరించియున్న సభ సద్దుమణిగినది.

అగ్రాసనాధిష్ఠితుడైన ఇమ్మడీంద్రుడు స్వామిభక్తి పరాయణుడు, మామిడి పెద్దన్న కంటె వయస్సుచేత పెద్ద

వాడు. అనవేమునకు కుడిభుజము, 'విద్యాగోష్ఠుల యందు విబుధాగ్రణి'. ఆయన మెల్లగలేచి 'సభాయై నమః' అని మాటలాడ మొదలిడెను. "అనవేమారెడ్డిగారు పరమపదించిరి. ఆయన కాలమున ఆయన అన్నకుమారుడగు కొమరయ్య యువరాజుగా నుండెను. పెదకోమటి రెడ్డి కుమారుడగు వేమారెడ్డి పదవోలు రాజ్యము నేలుచుండెను. ఆయన కూడ ధన్యాన్న వేమ భూపాలునకు సన్నిహిత బంధువు; పెదనాయన కుమారుడు. కొమరయ్య అనవేముని సహోదరుని కుమారుడు. ఇవి యన్నియు సభాసదులకు దెలియవని నేను వర్ణించుట లేదు.

పెదకోమటి వేమయ్యయు, కొమరయ్యయు యువకులు, చిన్నతనమునుండి రాజనీతి శాస్త్రము నెంత మెఱిగినవారు. అలంకార సంగీత నాట్యాది శాస్త్రము లభ్యసించినవారు. సంస్కృతమున పండితులు; ఉత్సాహవంతులు; వ్యాయామాది కఠోర నియమములచేత ఆబాల్యమును శరీరబలమును, మానసిక బలమును అభివృద్ధి చేసికొనినవారు. ఇద్దరును యుద్ధనీతి విశారదులు; ఇద్దరును మహా పరాక్రమవంతులు; సునిశిత బుద్ధులు; అనేక యుద్ధములయందు వారి పినతండ్రి గారి కాలమున జిత్వరశీలురై యనుభవ మార్జించినవారు. ఉచితానుచితము లెఱిగినవారు. అట్టివారిద్దరును కొండవీడు గద్దె నెక్కుటకు కర్హులే కాని యనర్హులు కారు; అనర్హులని మనయం దెవరును పలుకరు. కాని, ఒక గొంతుకయందు రెండు కత్తు లిముడవుగదా! వీరిద్దఱిలో నొక్కని సింహాసన

ప్రతిష్ఠించి, ఈ రెడ్డిరాజ్యమును పాలింపవలసి యున్నది. ఇద్దరును నాప్రక్కనే యుత్తరాధికారులున్నారు. ఇంటిగుట్టు లంకకు చేటు అన్నట్లు వారిరువు రిద్దరును తగవులాడు కొమరులు రెడ్డి రాజ్యమునకే ముప్పు గల్పించును. ఈ కొండవీటియందునే ప్రజలలో ఇరువాగుల వారును వాగ్యుద్ధము లొనర్చుట, అప్పుడప్పుడు వీధులలో ముష్టి యుద్ధములు జేయుట ప్రారంభమైనది. ఇది కూడని పని. ఇది యింతటితో నాగక, ఈ రాజధానియందే కాక ప్రతి పల్లెయందు నున్న ప్రభుత్వాస్తిని, అనగా రైతులు పన్నుగా పంటకాలమున నొసగిన ధాన్యములు నిలువయుంచిన ధాన్యాగారములను, కచేరీలను ప్రజలు ధ్వంసము చేయుదురు. అరాజకము గజ్జెకట్టి తాండవించును. ప్రజలు తమ తమ కిష్టమైన పక్షమునే వహించుచు పోరుచుందురు కాని, కొరవితో దల గోకుకొనుచున్నామని తెలిసికొనరు. ఉద్రేకించినప్పుడు ప్రజాసందోహ మున్మత్తము. అట్టి కల్లోలములకును, రెడ్డిరాజ్యస్థితికిని రెడ్లే కారకులగుదురు. ఆలోచనాపరులై కార్యాచరణ మొనర్చువారు నట్టి యుద్రేకములకు తావీయరు. ఆత్మమర్యాదలను గాపాడు కొందురు. మహదాలోచనా నిర్ణీతమైన నిర్ణయమును సుఖదాయకముగా పనులు జరుపుకొందురు ఇది యిరు వాగుల వారికిని శ్రేయము. కొమరయ్యయు, వేమయ్యయు నాకు సదా అభిమానపాత్రులు. అది ముందే చెప్పితిని. అనవేముని కండగా నిలిచి శ్రీశైలము మొదలు సింహాచలము వరకును ఈ రాజ్యము విస్తరిల్లినట్లు మంత్రాంగమును బచరించిన నేనును, నావలె పెద్దవాడై మిక్కిలి

శ్రమించి నాతో సమానముగా కష్టించిన మంత్రిపుంగవుడును, ఈ సభయం దిప్పుడున్న వాడును నగు మామిడి పెద్దన గారును, జూచుచుండగనే మన యీ మాతృదేశము ఛిన్నాభిన్న మగుట మాకు దుఃఖమును కలిగించును. రాజబంధువులలో పెద్ద లీ విషయమై యొక నిర్ణయము జేసి యమలుపఱుప వలయు నని కోరుచున్నాను. ఇప్పుడు మామిడి పెద్దన్నగారిని మాట్లాడవలసినదని కోరుచున్నాను" అని కూర్చుండెను. వెంటనే మామిడి పెద్దన్న తన స్థానము నుండి లేచి నిలచి "ఇమ్మడీంద్రుల కొక మనవి. తాము చెప్పవలసినది చెప్పిరి. నే నొక పక్షము వహించితి నని యీ పట్టణమున ప్రచారము జరుగుచున్నట్లు కొందఱ అనుకొనుచున్నారు. వారి రెడ్లలో పెద్దలు మాటాడిన బాగుగ నుండును" అని చెప్పి కూరుచుండెను. అప్పు డా సభలో గొంత కల్లోలము బుట్టినది. కాటయవేముడు మున్నగు కుమారగిరి పక్షము వారికి పెద్దన్న మాటలాడుట ఇష్టము లేదు. వా రాయన మాటలాడకుండుటయే మంచిది యనుకొనుచుండిరి. పెదకోమటి వేముడు మున్నగువా రాయన మాటలాడవలయు ననుకొనుచుండిరి. పెదకోమటి వేముని తమ్ముడు మాచారెడ్డి "మీరాదు మాటలాడవలయు" ననెను. వారి పక్షమువా రందరును మాటలాడుమని బిగ్గరగ ననిరి. అల్లాడరెడ్డియు నప్పనపెద్దియు గాటయవేముడును పెదకోమటి వేముని పక్షము వారి యుద్రేకాలాపములను వినుచుండిరి. కాని యేమియు బలుకరైరి. అట్లుద్రేకముగ బలుకరాదని వారు ముందే నిర్ణయించుకొని సభకు వచ్చిరి.

ఆ నిర్ణయమును కార్యాచరణశీలి యైన కాటయవేముడే చేసెను. వారు దాని కంగీకరించిరి కుమారగిరి పక్షము వారు గుసగుస లాడుకొనుటయే కాని, రాగిరిపక్షము వారివలె సభ కంతకును దెలియునట్లు మాటలాడుట లేదు.

మరల మాచారెడ్డి "మామిడి పెద్దనామాత్యులు మాటలాడవలయును" అనెను.

ఇకవిధిలేక పెద్దన లేచి "నేను శైవుడను. నా తమ్ముడు సింగనయు శైవుడు. మేము అది కాదనుకొనలేదు. కాని మత విషయమునకై, మత విశ్వాసమునకై, మత సముద్ధరణమునకై రాజ్య విచ్ఛిన్నతను గోరనని యున్న దెలిసిన వారందఱకును దెలియ ననుకొందును. ఇక ముఖ్యవిషయము: మన రాజ్యమునకు దక్షిణమున నున్న విద్యానగరము వారు విజృంభించి ఉదయగిరి నాక్రమించిరి. శ్రీశైల సీమ, త్రిపురాంతక విషయములమీద వారు కన్ను వేసియున్నారు. ఇక పూర్వ రాజ్యమైన రాజమహేంద్రవరము నుండి కొప్పులవారి పీఠికాపురము వరకే మన రాజ్యముగా నున్నది. ఆ పైని రాజ్యములను అనవేమ ప్రభువు కూడ జయించినను నది స్థిరపడలేదు. రాచకొండ, దేవరకొండల నేలుచున్న పద్మనాయకులు మన కెప్పుడును ప్రక్కలోని బల్లెములుగా నున్నారు. ఇమ్మడీంద్రులు చెప్పినట్లు అంతఃకలహములే చెలరేగినచో అణగుదుము. ఇది యాలోచించుకొని యిచ్చట చేరిన రెడ్డిదొరలు దత్తుడగు వాని నొక్కని సింహాసన మెక్కించవలయును. ఇది నా అభిప్రాయము" అని కూర్చుండబోవు చుండగా నన్నపెద్ది లేచెను.

అప్ప. పె: సభాధ్యక్షులైన ఇమ్మడీంద్రులు, తరువాత నిప్పుడు మాటలాడిన మామిడి పెద్దన్న మంత్రిసత్తములు కూడ, నే నిర్ణయమును వా రొనర్తురో తెలియకుండ భాషించినారు.

మా. పె: ఆ నిర్ణయమును దొరలే చేయవలయును. మేము కాదు చేయునది.

అప్ప. పె: అదియా, మీ అభిప్రాయము.

ఇమ్మ: ఇచ్చట మన మొకరినొకర ననుకొనుటకు జేర లేదు.

అప్పుడు నెలుగోటి గాయప నాయకుడు లేచెను. సభ మరల నిశ్శబ్దమైనది.

నె. రా: గౌరవనీయులగు ఇమ్మడీంద్ర మహామంత్రి చెప్పినట్లు ఇరువురకును సింహాసనాధిష్ఠానమునకు అర్హత లున్నవి. అనవోతారెడ్డి తరువాత ఆయన కుమారుడు కొమరయ్య గాక అనవేమారెడ్డి సింహాసన మెక్కిరి. అట్లే ఈ పర్యాయ మాయన పినతాతగారి మనుమడైన పెద కోమటి వేమయ్య గద్దె నెక్కినచో వారి వంశములో పెద్దలను కూడ గౌరవించినవా రగుదుము. నే నొక పక్షము వహించితి ననుకొన వలదు. ఈ తగవులు లేకుండ నొకసారి ప్రోలయ వేమారెడ్డిగారి యన్న మాచారెడ్డిగారి కుటుంబమునకును ఆ గౌరవము జూపినవార మగుదుము.

అల్లాడరెడ్డి: (లేచి) ఇప్పుడు సభవారు గుంటూరు సీమకు దొరలైన పద్మనాయకుల మాటలు విన్నారు మన మీ రాజవంశజులలో ఒక కుటుంబమున కొకసారి, మరి

యొక్క కుటుంబమున కొకసారి చేతి వ్రేళ్ళ యుంగరమును ఒక వ్రేలి నుండి మరియొక వ్రేలికి దోపుచు మార్చుకొనినట్లు గౌరవమును బదిలీ చేయుట కిష్టము చేరలేదు. నిష్కర్షగా రాజ్యశ్రేయస్సును దృష్టియం దుంచుకొని ఏ యిరువురిలో నొక్కరికి పట్టము గట్టవలయు నని జేరితిమి

అని యనగానే ఇమ్మడీంద్రుడు గజరావు అప్పనాయకుని జూచి "మీ నిర్ణయమేమో చెప్పుడు" అనెను. అప్పుడు, నారాయణయ్య లేచి—

నారా: వారి నిర్ణయము తెలియని దేమున్నది. వారును పద్మనాయకులే కదా? అది అట్లే యుండును.

మాచారెడ్డి: నీ అభిప్రాయము నీ మిత్రుని పట్టున నున్నట్లే—

నారా: ఔను, నా అభిప్రాయము జగద్విదితము. అట్లే మీ అభిప్రాయమును గదా! కాని యొక్క మాట. మీరు మీరు దొరలు. నేను గుడ్డిగుఱ్ఱము వంటివాడను. గుడ్డిగుఱ్ఱము కన్ను మూసినను, తెరచినను నొక్కటే ప్రయోజనము.

మాచా: (వ్యంగ్యముగా) నీవు గుడ్డి గుఱ్ఱ మనుకొనుటయే తప్పు, నారాయణయ్యా! నీకు మావలె రెండు నేత్రము లుండుటయే కాక, మఱి రెండు నేత్రములు మెదడులో నున్నవి.

(మెదడులో నున్న రెండు నేత్రములను కుమారగిరి, కాటయవేములుగా ననుచున్నట్లు తెలిసికొని, దానిని వ్యాఖ్యము చేయకయే మాచారెడ్డి వైపు తిరిగి)

రాయ. శా: అయ్యో! నా రాయణయ్య తలలోనున్న రెండు నేత్రములు సాధారణముగ మూసికొని యుండును. రెండును రెప్పలు విప్పినా, మరొకచోటి మూడవ నేత్రమునకు రెట్టింపు నిప్పు, రెట్టింపు కాంతి. మీ రన్నది నిజమే.

మాచా. రె: (అతడు తన వ్యంగ్యమును దెలిసికొన్నట్లు గమనించి) ఓహో! అయినా! అప్పుడు ప్రమ్మళావర్తపు మబ్బు లెడ తెగక చిందించి యా వాన నిప్పును, గాంతిని గప్పివేయును. అప్పుడు?

అల్లాడ రెడ్డి: అప్పుడు ప్రళయము సంభవించును.

పెదకోమ. వే: (పీఠమునుండి లేచి) ఈ ప్రళయమునకు జడియువారు లేరు.

కుమారగిరి: ఇచ్చట భయపడు వారునులేరు. (అని మెత్తగ బలికెను)

పెదకోమ. వే: మా యందును భయపడువారు లేరు. మాకు ప్రళయ తాండవమే వలసినచో దాని కభ్యంతరము లేదు. (అని కూర్చుండెను) అప్పుడు దీర్ఘవక్షము, గులాబి రంగుగల ముష్ణీషము, ముంజేతుల బంగారు మురుగులు, పాలుపైన పొడవుమీసములు, నొసటితీరు పూర్ణప్రకాశము, అరడుగులు మించిన పొడవుగల మేనితీవి, దీర్ఘబాహువులు, చెవులకు పూర్ణచంద్రాకారముగ నున్న పోగులు, మువ్వాతిక మేర చేతులు గలిగి మల్లెపూల వర్ణముతో మేళవించిన బంగారు, జరీ యల్లికములుగల కంచుకము దొడిగినవా డొకడు ఎత్తైన పర్వతము లేచినట్లు లేచెను. అతడు కాటయవేముడు.

అంతవరకును మాటకు మాట తెగులు, నీటికి నాచు

తెగులు వచ్చినట్లు జరుగుచున్న సభలో కుమారగిరి పక్షము పూర్తిగ నిశ్శబ్దముగ నుండి, పెదకోమటి వేముని పక్షము పూనినవారు మాత్రము చెవులు కొరుకుకొనుచుండిరి అతడు అట్లే నిలబడి సభను గలియజూచెను. కాని మాట లాడలేదు. అతనిని పరిశీలించు వారికి సముద్రము లోతును, ఆకాశమును అంచువరకును నొక్కసారి తిలకించిన ట్లనిపించినది. అత డెట్లు భాషించునో యని వారు నిరీక్షించుచుండిరి. తెర వెనుక కూర్చుండిన రాజవెలదులు మాటల నాపి రెప్పల నప్పళించి జూచుచుండిరి.

కాటయవేమ: ఇచ్చట మన మొకరినొకరు అలంకారముగా మాటలాడుకొనుటకు చేరలేదు. మన మిప్పుడు శాస్త్రవాదులము, ఖడ్గవాదులము గాదు. మనము ఖడ్గవాదులమే యగుచో నిచ్చట చేయవలసిన పని లేదు. ఒకరినొకరు పరిభర్త్సనపు మాటలు అనుకొనియు ప్రయోజనము లేదు. పూజనీయులగు ఇమ్మడిసింగ్రి మహామంత్రి భాషించిరి. మాయందు వారి భావ మెట్టిదన్నను గౌరవనీయులు, విదుషాంవరులు, కార్యజ్ఞులు. అనుభవ పరిపాకమూర్తి యగు మామిడి పెద్దనామాత్యులు. వారి యభిప్రాయమును స్పష్టముగా జెప్పకయే చెప్పిరి. (అని యాగెను)

మామిడిపెద్దన్న: (లేచి) కాటయవేముడు సంస్కృత భాషలో దిట్ట. సంస్కృత మహా కావ్యములను, నాటకములను చాలమంది కంటె శ్రద్ధగా జదివినవాడు. విశేషించి కాళిదాస కవి ప్రభుని నాటకత్రయమును బహు వారములు పఠించి తదంతర్గర్భిత మహార్థములను వ్యాఖ్యానింపగలవాడు.

నాకంటె నితడు చాల చిన్నవాడు గనుక, అవి . యేమాతడు చెప్పుచుండగా విని యూరకుంటిని. సూక్ష్మ బుద్ధి కలవాడనుకొంటిని. నా కాతనిమీద వేఱొక యభిప్రాయము లేదు, ~~అతడు~~ మహావీరుడని, రాజనీతిజ్ఞుడని నా భావము. అతడిప్పుడిట్లను కొనుచున్నాడనుటకు విచారించుచుంటిని. అది నాదురదృష్టము ..

కాట. వే: నన్ను గూర్చి యిప్పుడన్న మాటలను నాశీర్వాదముగా భావింతును. అది నిజము. నేను వైష్ణవమతావలంబిని, శైవుడను గాను. నా భావమరిదియు నంతే. అయినను, మేము శైవమును ద్వేషించు వారమని మీరు భావించుచో నది మా దురదృష్టము గాని, మీ దురదృష్టము గాదు. మీరు పెద్దలు. అట్లనవలదు. ఇక ప్రస్తుత విషయము మా శ్వశురులగు అనవోతారెడ్డిగారు కైవల్యపద మొందుటకు పూర్వమే కొమరయ్యకు 12 సంవత్సరముల ప్రాయము మాత్రమగుటచేత మన రాజ్యమునకు తూర్పునను, పడమటను, దక్షిణమునను గూడ శత్రువు లుండుటచే దక్షులైన అనవేమారెడ్డిగారిని రాజ్యపదవియందు నిలిపిరి. అనవేములు ధర్మమూర్తి, పరాక్రమశాలి యగుటచేత రాజ్యమును విస్తరించి నిష్కంటకముగ పాలించి మన యందలి గౌరవమునకు పాత్రులైరి. వారు కొమరయ్యను పుత్ర నిర్విశేషముగు వాత్సల్యముతో జూచిరి. యువరాజ పట్టము గట్టిరి. తన తరువాత కొమరయ్యయే సింహాసన మెక్కుంతు నని తన యన్నకు జేసిన వాగ్దానమును గూర్చి యిమ్మడిశింగ్రములకును, మాయింటి పెద్దన్నగారికిని చెప్పిరి. ఆ విషయము మా

నాటి రాజపురుషు లందరకును తెలియును. అప్పుడు పెద్దిగాను
రాయసపు [illegible] [illegible] [illegible] తెలియకయుండెను. [illegible]
కేసు లు [illegible] [illegible] సభిమానము [illegible] కలిగించిన [illegible]
నాకి రెడ్డి యిల్లాలు వేమునానియు [illegible] యున్నాది.
ఆ పూజనీయురాలికి అనవేముల భావము దెలిసినంత మఱి యెవ్వఱికిని తెలియదు గదా! వారిని గూడ నడిగి తెలిసి కొనుడు. ఇచట నున్నవారిలో పెదకోమటి వేముని తరు వాతనే నేను కొమరయ్యకు సన్నిహిత బంధువగుదును. ఆతని కంటె నేను కొమరయ్యకు చేరువుగ కొండవీటియందే యుండుటచేతను, పెదకోమటి వేముడు చంద్రవోలున దూర ముగ నుండుట చేతను, మేము సన్నిహితముగ నుంటిమి. అతని భగినికి నేను భర్తను; అతనికి బావను; స్నేహితుడను. వారిద్దరి కంటెను పెద్దవాడను. ఇందు పెదకోమటి వేముడు దోషముగను, ద్వేషముగను భావించినదో నేను జెప్పకలిగి నది లేదు (అని యూరకొనెను)

పెద. వే: (లేచి) నేను కుమ్మలను ద్వేషముగ భావింపలేదు. కాని...కుమారగిరి స్వతంత్రముగా నుండవల యును. అట్లనుకొనుట మా దోషముకూడ గాననుకొందును.

కాట. వే: ఆయన స్వతంత్రముగ నుండునట్లు జేసి కొనుము. నేను కాదనను. అతడేమియు పసివాడు గాడు. నీ వలె విద్యా వైదగ్ధ్యములు గలవాడే కదా! నా మాట వినుచున్నాడని నీకు కోపము. నీవు నాపైగల కోపము నతనిపై జూపుట ధర్మముగా దనుకొందును. అనవేము

లనిన నీకును గౌరవము ఆయన భావమును నీ వేల పాటింప రాదు.

పె. వే: ఆయన మాట పాటించుటకు, నేను కొండవీటి సింహాసన మెక్కవలయు ననుకొనుటకు సంబంధము లేదు.

కాట. వే: ఎందుకు లేదు? ఉన్నది.

పెదకో. వే: లేదు. ముమ్మాటికిని లేదు.

కా. వే: ముమ్మాటికి నున్నది.

ఇట్లు వారిద్దఱకును ఘర్షణ జరుగుచున్నది. సభలోని వారు వారిద్దరిని జూచుచు నప్పుడప్పుడు మెల్లగా మాటలాడుచున్నారు. ఎదుట నెవరినో జూచి కాటయవేముడు పెదకోమటి వేముడు గూర్చుండిరి.

శ్రీపాద ప్రత్యేకించిన స్థానమునందు గూర్చుండిన వేసుపాప మెల్లగ తెర వెనుక లేచి నిలబడినది. [illegible] కూర్చుండిన యెత్తయిన స్థలము ఇమ్మడీంద్రునకు వెనుక నున్నది. అందుచే ఆమె లేచి నిలబడిన సంగతి యీ ప్రధాన మంత్రికి దెలియలేదు. అల్లాడరెడ్డి యామె యేదియో చెప్పబోవుచున్నదని ఇమ్మడీంద్రునకు జెప్పెను. ఆయన వెనుకకు దిరిగిచూచి "దొరసాని వేమసానిగారేదో భాషింప దలచినారా?" యనెను. "ఔను" అని ఆమె శిరఃకంపము నొనర్చినది. అప్పుడు ఇమ్మడీంద్రుడు సభాముఖముగ "దొరసాని యేదో చెప్పబోవుచున్నారు. నిశ్శబ్దముగ నుండు" డనెను.

వేసా: ఇందఱు ప్రాజ్ఞులు, ననుభవజ్ఞులు, రాజ

సిగ్గిజ్ఞులు నున్న ఈ రాచవారి సమక్షమున స్త్రీనైన నేను మాటలాడవలసి వచ్చినది. మీ యందరి యాజ్ఞతో నాకు ఉచితమని తోచిన మాటలు కొన్ని చెప్పెదను. ఇంతవరకు భాషించిన వారు సభా మర్యాదలకు లోటు గాకుండ మాటలాడిరి. దానికి నేను కృతజ్ఞురాలను. అనవేమభూపాలుడు వారు బ్రతికియుండగ నా తండ్రిని, నా భర్తను, నన్ను ఎంతో మర్యాదగ సన్మానించుట మీకు తెలిసిన విషయము. అందుచేతనే వారు నన్ను మిక్కిలి ప్రీతిపాత్రముగా జూచుచుండిరి. ఆ ధర్మమూర్తి నన్ను 'సోదరీ' యని యెప్పుడు నోరారా పిలుచుట వలన మేమిద్దరము నొకే తల్లిబిడ్డలము గాకపోయినను, నాకవారిపై చిన్ననాటినుండు పెరుగుటయు తత్తుల్య మనిపించెడి, నా ప్రేమమూలములు పోలినట్లుగను. అట్టి యన్నను బోగొట్టుకొనిన దౌర్భాగ్యరాలను. (ఆమె కన్నుల బొట బొట కన్నీరు కారెను) ఆయన ప్రతిష్ఠించిన స్వామికే తెలుసు. ఆ దేవదేవుని ధూపదీపనైవేద్య కళ్యాణోత్సవములు జరుపుటకు భూదానములొనర్చెను. బ్రాహ్మణులకు అగ్రహార దానములు చేసెను. కవి పండిత పోషణ మొనర్చెను. మా తండ్రిగారైన అన్నయరెడ్డిగారు అనవేముని తండ్రికి తమ్ముడుగదా! ఐనను "స్వసుః పుణ్యార్థ" అనియు "తస్యాన్న వేమచంద్రస్య లక్ష్మీరివ సహోదరీ... వేమసానీతి విఖ్యాతా" యని యనిపించుకొంటిని. ధన్యురాలనేమో యనుకొందును. అట్టి యన్న ఇప్పుడు లేడు. నా మాట లెవరు విందురు.

ఆమె దుఃఖించుచు మాటలాడి గద్గద కంఠియై తన అశక్తతను వెలిబుచ్చినది.

పెదకోమ: అత్తా! మీరు బాధపడనవలదు నా పలుకు లిప్పు డెవరు విందు రనుకొనవలదు. మీవంటి పుణ్యశీలు రైన స్త్రీల మాట లెవరు వినకుందురు (అనుచు లేచి యుద్రేకముగ బలికి తలవంచుకొని కూర్చుండెను.)

కుమా: అత్తా! నే నింతవరకును మాటలాడలేదు. మా యువతరము వారి సంభాషణలు మీవంటి పెద్దలకు క్షంతవ్యములు. మా బావయును, పెదకోమటి వేముడును గర్హించిరి. అందు మా తప్పున్నది. మీకు తోచిన నిర్ణయము జేయుడు, దానికి నేను బద్ధుడ నగుదు నని వాగ్దానము చేయుచున్నాను.

వే. సా: మీ రెడ్డిరాజుల కులదేవతయు, జగజ్జననియు నగు మూలఘూరమ్మ సాక్షిగ వాగ్దానము చేయవలయును. అట్లు బద్ధులగుదురా?- అని గంభీరము బలికెను. ఆ పలుకు ప్రతిశబ్ద మీనెను, కుమారగిరియు, పెదకోమటి వేముడును నట్లే వాగ్దానము చేయుదుమనిరి. వారిద్దరకును ఆ కంఠస్వరము విచిత్రముగా తోచినది అప్పుడామె "ఇక సభ చాలింపుడు. కుమారగిరియు, పెదకోమటి వేముడును నాతో రావలయును, బండ్లు కట్టింపుడు. ఒక్క విషయ మున్నది. అది చెప్పవలయును. కుమారగిరి రాజగుట యన వేమభూపాలుని యభిప్రాయము. ఆయన చాల మారులు నాతో చెప్పెను. పెదకోమటి వేముడు కుమారగిరికంటె నాలేండ్లుచిన్నవాడుగనుక కుమారగిరియే ప్రభువు కావలయు

నః చెప్పెను. పెదకోమటి వేముడు తన యనంతరము చందవోలు రాజ్యమును కొండవీటి రాజ్యమునకు భాగము వాటిల్లనంతవరకు స్వతంత్రముగ పాలించుకొనవచ్చు ననెను. కోటికగిరికి సంతానము గలుగని యెడల కుమార గిరి యనంతరము పెదకోమటి వేముడు రాజు కావలెయునని ఆయన కోరెను. మీరా రక్షణ చేయవలెయును ఇదియే రాజ్య శ్రేయస్సునకగు మార్గము" అని అంతవరకుకు తన పైట చెరగు చెంగులలో దాచియుంచిన అనవేముని శాసన పత్రమును సభకు జూపించి యొక సేవకురాలిని బిలిచి దానిని వృద్ధుడయిన యిమ్మడీంద్ర మహామాత్రికి ఇంపించెను. అందరును నిశ్చేష్టులైపోయిరి. ఆమె చెప్పిన ఆ విషయములను బంగారు వర్ణముగల కాగితముపై స్వహస్తముతో అనవేము ప్రభువు వ్రాసిన దాని నిమ్మడీంద్రుడు సభవారికి వినిపించెను. సభాసదు లందరు నన్ని వైపులనుండియు - బాగున్నది, అట్లే జరుగవలయును. ఈ యువకు లిద్దరును పెనుగులాడు కొందురని దూరదృష్టిగల యా ప్రభు వెలిగి ముందే నిర్ణయము జేసి నవకొనిరి.

ఇమ్మడీంద్రుడు, మామిడిపెద్దన్న, రాయని బావడు, అప్పనపెద్ది మున్నగువారి నోట నొక్క పలుకైన వెలువడ లేదు. ఇమ్మడీంద్రుడు సభ చాలించి వెడలిపోవుచు, ఆ సువర్ణ శాసనమును అనవేముని సేనానులలో నొకడై రాజ మహేంద్రవర సీమ యందున్న అల్లాడరెడ్డి చేతికిచ్చి పోయెను. ఆ పత్రము నాయనదగ్గరనుండి తీసికొని దొరలందరును ఉత్సుకులై చదివి తిరిగి వానికిచ్చిరి. ఆయన పెద

కోమటి సేనాని కిచ్చెను. ఆయన చూచి చిన్న మొగము జేసికొని నాని: తానే స్వయముగా సమాంగరి కిచ్చి వెడలి పోయెను. ... గరి యూహాంగర పత్త్వ పత్రికను గాంచి నివా సించి నుంచి కాటయవేయనా కిచ్చెను. ఆయన దానిని పరిశీ లించి సగ్గనాయుకుని యోచనూ ఆలోచించుచు నిలబడి పోయెను.

అట్టి ప్రదేశమున తెరవెనుక కూర్చుండిన స్త్రీలం గరు సంతకు పూర్వమే వెడలిపోయిరి. సభకు వచ్చిన రాచ వారి బిడ్డలగు తెల్లరి గుంపులు గుంపులుగ బోవుచు పవిత్ర చరిత యగు వేమనాని యింతకాలము వారసత్వ పత్రికను ప్రకటింపకుండుట కాశ్చర్యపడిరి.

మరునాటి యుదయమున కొండవీటి కోటలో రాజుల మేడల ముందు రెండు బండ్లు నిలచినవి. అవి గూడులు కట్టిన రెండెడ్లబండ్లు. ఆ గూడులకు పైని జక్కని యాకుపచ్చరంగు గల వస్త్రములు వంటునట్లు గప్పి గట్టిగ కుట్టిరి. ఆ వస్త్ర ములనిండ ఆణిముత్యాల పువ్వుల అల్లికము కుట్టనము రమణీయముగ నున్నది. బండ్ల నాగలి పైపును, చివరను బంగారు జరీ యల్లికల యంచు లలంకరింపబడినవి. ఆ యంచుల నుండి మాణిక్యతోరణములు దిగువకు వ్రేలాడుచుండెను. గూడుబండ్లలో నవీన వర్ణములుగల వస్త్రములుగల పట్టుపరుపు లమర్చబడినవి. గౌరవర్ణములు, వరుణ వర్ణములగు దిండ్లు పట్టుపరుపులమీద నుంచబడినవి. అందొక గూడు బండి శుద్ధాంతముల వేపునకుబోయి తిరిగి వచ్చినది. ఆ

బండికి ముందు వెనుకల ఆకర్షణీయమైన రంగువస్త్రములు తెరలుగా గట్టబడినవి పెద్దచక్రములతో, [illegible]లతో ఉదాత్త వర్ణములై ప్రకాశించుచున్న రెండేసి [illegible]మైన ఎద్దులతో పెద్ద పెద్ద రథములవలె నున్నవి.

ఇంతలో రాచనగరులో నున్న యీ రెండు బండ్ల దగ్గరకు మఱియొక బండి వచ్చినది. అందు పెదకోమటి వేముడును, అతని సోదరుడగు మాచారెడ్డియు నెక్కిరి. రాచనగరులో నాడువారి మేడలనుండి వచ్చిన రెండెడ్ల గూడుబండిలో వేమసానియు, కుమారగిరి భార్యయగు మల్లికాంబయు, పెదకోమటి వేముని భార్యయగు సూరాంబికయు నెక్కిరి. మల్లికాంబకును, సూరాంబకును వేమసాని యనిన మిక్కిలి గౌరవభావము గలదు. సంప్రదాయమైన కుటుంబమునందు బుట్టి స్త్రీలలో బతిశీలయై, నానా వ్రత దీక్షలతో, దానధర్మములతో, నిత్యము భగవదారాధన సల్పుచు, పౌరాణికులను, వేదపారగులైన బ్రాహ్మణులను, బీదలను, సాధులను, ఆదరణతో జూచు చుండుటచే ఆమె పేరు చెప్పినంత మాత్రమున పాపములు దొలగునని వారి విశ్వాసము. వారికేగాక రాజ్యమున గల స్త్రీల కందఱకు గూడ నామె మిక్కిలి గౌరవనీయురాలుగా నుండెను.

కుమారగిరియు, కాటయవేముడును గూడ వారి లోగిండ్లనుండి వచ్చిరి. అప్పుడా బండ్లు కదలినవి. ఆ మూడు బండ్లును కోట దాటగనే మరి రెండు గూడు బండ్లు వానిని గలిసికొన్నవి. అందు వంటలవారు పాత్రలు, భోజన సదుపాయమునకు గావలసిన సరకులన్నియు, బంగారు తీగల

బియ్యముతో గూడ నొక బండియం దున్నవి. రెండవ బండిలో నలుగురు దాసీజనులు, ఇద్దఱు నాట్యకత్తెలైన వేశ్యలు, మేళ తాళములవారు నుండిరి. ఆ బండ్లకు ముందు కతిపయ పరివారము నడచెను. వారందరు నట్లు ప్రయాణము సాగించి రెండురోజులకు అమీనాబాదు గ్రామము చేరుకొనిరి. అది కలనాటిసీమలో నున్నైన పల్లి మున్నగు పల్లెలు దాటిన వెనుక నున్నది. అది యొక పల్లెటూరు. రాజకుటుంబము వారి రాకను గూర్చి గుఱ్ఱపురౌతు నొక్కనితో ముందే వార్త పంపుటచేత అమీనాబాదు గ్రామపెద్దలు రాచవారికి వసతు లేర్పాటు చేసిరి. వారు వంటకెరకు, ఘృతము, పాలు, పెరుగు మున్నగు నవరస పదార్థములను సేకరించి యుంచిరి.

రాజకుటుంబము వారు అచ్చట మూడవ దినమున నుదయము తొమ్మిదిగంటలను జేరుకొనిరి. గ్రామమండలి పెద్దలు వారిని సమర్యాదగా సన్నాయి మేళముతో దా మేర్పాటు జేసిన వసతిగృహముల యందు జేర్చిరి. మగ వారి కొక లోగిలియు, రాచస్త్రీల కొక గృహమును కేటా యించబడినవి.

మూలగూరమ్మ దేవాలయ పూజారులు రాచవారి రాకను గూర్చి తెలిసినవా రగుటచే, అమ్మవారి యాల యములోని కితరు లెవరును రాకుండజేసి, యుదయము నుండియు శ్రద్ధాళువులై యా జగజ్జనని కల కార్యములు జేయుచుండిరి. గిరిరాజతనయ యైన మూలగూరమ్మ తల్లి

ఇలవేల్పుగుటావే మొనగాని రెడ్డి ప్రభువగు ప్రోలయవేము [illegible], ఆయన కుమారుడగు అనపోతారెడ్డియు నా లోక [illegible] సువర్ణాభరణములు [illegible] అర్పించి ఇంద్రనీలములు, పద్మరాగములు, [illegible]లు [illegible] కలిగల రాష్ట్రసామ్రాజ్యలు, [illegible] [illegible] వారు [illegible] వేమారెడ్డి పూర్వు నాటి దండయాత్రలు పూర్తి చేసికొని [illegible] తిరిగివచ్చి [illegible] భక్తితో ఆమె 'యంగరంగ వైభోగములకై' [illegible] యున్న [illegible]రము, [illegible] గూర్చి, [illegible] గ్రామము [illegible] ధారపోసెను. అమ్మవారి [illegible] యగు [illegible] [illegible] దయ [illegible] రాజులు [illegible] శత్రువులయిరి. వారి [illegible] సకలైశ్వర్యములు నొసగెను.

కాటయవేముడు, కుమారగిరి, పెదకోమటి వేముడు, ముమ్మారెడ్డి రాణికమంచి - వేమసాని, మల్లికాంబ, దొడ్డాంబిక, సూరాంబిక మొదలగువారు మరియొకవైపుగను దేవాలయమందు ప్రవేశించిరి.

వారా యంబ నవలోకించుచుండగనే పులకిత శరీరులయి వటికోళ్ళర్పించిరి. సర్వలోకజనని సౌందర్యము సహజముగ నపారము. ఐదడుగుల నల్లరాతి విగ్రహము, గర్భాలయములోని తిల్లికలకాంతిలో మెఱయుచున్నది. ఆమె కను లింద్రనీల సదృశ కాంతులు వెలార్చుచున్నవి. కనుబొమలు శివధనుశ్శింజనీ కుటిలములు. ఫాలభాగమందలి కుంకుమము వర్తులమై యుదయభాను ప్రభాసన్నిభముగ నున్నది. మధ్య

పాపట ఆ యమ్మ ఋజులను దెలుపుచున్నదో యన నొప్పారుచున్నది. కబరీభర మొక కోటితుమ్మెదలు విచ్చిన రెక్కలతో శిరసున ఆనుకొన్నట్లు నొక్కులు నొక్కులై వెనుక దిమ్మ చుట్టుకొని నిగనిగలాడుచున్నది. ఆ దిమ్మపై నడిమి భాగమున రాళ్ల బిళ్ళలోని పద్మరాగాల కాంతి తల మీదను ప్రసరింపుచున్నది. ఆమె నాసాభరణములో బొదిగిన చిన్ని రవ్వల తళతళలును, కర్ణాభరణములైన పెద్ద దుద్దులలోని వజ్రాల కాంతుల జిలుజిలుకులను గలసి సుస్మిత ముఖాంభోజము నలముకొని చంద్రమూర్తి వ్యాపియా యనిపించుచున్నవి. నల్లని కంఠమున సన్న పూసల పేరును, దిగువ పెద్ద కాసుల పేరును, దానిపైని స్ఫటికాలంకృతమైన పట్టెడయు, కాసుల పేరును ధగ ధగాయిత కాంతులు విస్ఫురించుచున్నవి. సర్వ నారీజన సౌందర్య మహా ప్రకృతి యైన జననీ వక్షోజములు ప్రోన్నతములై హేమ గ్రీవాభరణములఁ గప్పింప జేయుచున్నట్లున్నవి. దండ కడియములు స్వర్ణ కాంతుల జల్లులుగానై భాసిల్లుచున్నవి. ముంజేతుల కనక కంకణము నాలుగు జతలు బాజాలుగా నున్నను చతుర్భుజములందున పాశాంకుశ ఖట్వాంగ శతపత్రముల ధరించుటచే కోపించినచో కాళికాత్మ యని చెప్పకయే చెప్పుచున్నవి. అస్తి నాస్తి విచికిత్సకు తావొసగకయు నొసగినట్లున్న కటి ప్రదేశమున కాంచీదామము కనక ఘంటల తోడను, పుత్తడి చేరులతోడను విరాజిల్లుచు రత్నాలు, వజ్రాలు తాపుచే కుసుప్ప విఱిగిన తెలి కాంతుల నీనుచున్నది. ఆ నడుము క్రిందను నిల్లాలి పాదములు రత్న మంజీర సంయుతములై యలరారు

చున్నవి. ఎడమ పాదమున మట్టెలు గిలుకు గిల్కుమనుచున్నవి.

వారు అమ్మవారి సౌందర్యమును నఖశిఖ పర్యంతమును దర్శించి జల్దరించిన శరీరములతో కనులు కేంద్రీకరించి పాద యుగళి దిలకించి ప్రశాంత మనస్కులైరి.

తరువాత వేమసాని యా యుభవుని యర్ధాంగ లక్ష్మి యగు మూలగూరమ్మకు సహస్రనామ పూజ చేయించినది. భోగము జరిపించినది. కుమారగిరిని, పెదకోమటి వేముని దగ్గరకు బిలిచినది. వారిద్దరు యమ్మవారి యెదుట దగ్గరగ నిలిచిరి. వారి ప్రక్కగ దాన ధర్మ వ్రత ప్రకాశని యైన యా పసిడివన్నెల సేనత్తె నిలిచి ప్రమాణములు జేయించినది. వారు తాము అమ్మవారి పై బొట్టు వేసిరి.

కుమా: కొండవీటి రాజ్యమునకు గష్టము గలిగింపనంతవఱకు పెదకోమటి వేముడు చందవోలు రాజ్యమును స్వతంత్రముగ పాలించుకొనుట కంగీకరించుచున్నాను. నాకు సంతానము లేనిచో నా తరువాత నాతడు కొండవీటి సింహాసనాధిష్ఠాతగా వచ్చునని మూలగూరంబికా పాదములసాక్షిగా వక్కాణించుచున్నాను.

పెదకో. వే: నాకు రాజ్య సింహాసనార్హత యున్నను మా పిననాయన ధర్మాన్న వేముని వారసత్వ పత్రిక ప్రకారము రాజ్య సింహాసనమున కుమారగిరి ప్రతిష్ఠాపితుడగుట కంగీకరించుచున్నాను. అతడు సక్రమముగ పాలించుకొను వఱకు నే నాతని రాజ్యమును గాంక్షింపక...

వేమసా: (మాట సంగుకొని గంభీరముగ) ఏమని యనుచున్నావు?

పెదకో. వే: అత్తా, నే నేమియు ననుటలేదు. నా రాజ్యమును నేను స్వేచ్ఛగ బాలించుకొందును.

వేమసా: నీవు చిత్తశుద్ధితోడనే ప్రమాణము చేయుట లేదా?

పెదకో. వే: నేను చిత్తశుద్ధితోడనే ప్రమాణము చేయుచున్నాను.

వేమసా: అట్లయిన మరియొక లాగున బలుకనేల?

కాట. వే: ఆతని నెట్లయిన పలుకనిమ్ము.

సోమ. వే: రాజ్యము నీతిను దక్షతతో పాలింపనిచో ముప్పు ఘటిల్లునుగదా యని యట్లనబోయితిని. నీ వట్లనవల దంటివి, సరే.

కాట. వే: నీ కంటె కుమారగిరిదక్షతయందు దీసిపోడు.

కాట. వే: ఔను, మీ వంటి సమర్థు లున్నారు గనుక...

కాట. వే: అది తప్పు. అతడు నీ కంటె నెట్లు సమర్థుడు కాడో చెప్పగలిగినచో నీ మాటలకు నే నంగీకరింతును. ఎవరిని గూర్చి వారు తా మెక్కువ సమర్థు లనుకొనుట లోకమున జరుగు విషయము.

పెదకో. వే: మీ కంటె ఆరితేరిన మంత్రాంగబుద్ధియు, సేనాపతియు కొండవీటి రాజ్యమందు లేడు గదా! మీ యందగల కుమార...

కాట. వే: అది యొవ రనినమాట.

పెదకో. వే: రాజ్యద్రోహము చేయుచున్నారని వారన్నారు గనుక నే ననుచున్నాను.

కాట. వే: అది నిజమో కల్లో తేలలేదా? వినుము, ఇచ్చట కుమారగిరి విషయము గదా, మాటలాడుచున్నది. నేనొక మాట చెప్పెదను. నీవును కుమారగిరియు ఖడ్గ యుద్ధము చేయుడు. అందెవరు జయము పొందుదురో వారు రాజ్యార్హులు, సరియేనా? అప్పుడెవరి సమర్థత యెట్టిదో తెల్పుకొనవచ్చును.

పెదకో. వే: అతడు నావంటి సుశిక్షితుడైన యోధుడు కాడని నే ననుటలేదు. అతడును నావలె యుద్ధ విద్య లభ్యసించిన వాడు, కాని...

కాట. వే: నా మైత్రి వలన నతడు చెడుననియా?

పెదకో. వే: చెడునని కాదు.

కాట. వే: నే నాతని పాడు చేయుదునని.

పెదకో. వే: అది యమ్మవారికే తెలియవలయును.

కుమార. గిరి: అన్నా, ఈతని మాటలు నాకు కోప కారణముగా నున్నవి ఇంతవరకును ప్రమాణము చేయుచు దురుసుగ మాటలాడుచున్నాడు. నేను మీ కిచ్చిన మాట దొక్కన సాహసము చేయలేక ఊరుకొనుచున్నాను. లేనిచో నీతని నిచ్చట తెగటార్చియుందును.

పెదకో. వే: ఆ, తెగటార్తుము. అని కత్తి నొర నుండి చయ్యన పైకి లాగెను. కుమారగిరియు కత్తిని దీసికొనెను. మాచారెడ్డి యూరక చూచుచుండెను. కాటయ వేముడు కుమారగిరిని తలపడుమని చెప్పెను. ఇద్దరును కొంత

సేవ్పు కత్తి యుద్ధము చేయుచుండిరి. వేమసానియు, మిగిలిన ఆడువారును విస్వరపోయి చూచుచుండిరి. ఇంతలో కుమారగిరి పెదకోమటి వేముని చేతిలోని కత్తి నొక్క విసురున నెగురగొట్టి, తన చేతనున్న కత్తిని వెనుకకు త్రిప్పి పెదకోమటి వేముని వక్షస్థలమున గొట్టి గట్టిగ నెట్టెను. అతడు ప్రక్కకుబడి వెంటనే లేచెను. అప్పుడు కుమారగిరి "ఖడ్గము లేనివాడవు. నిన్నిప్పటికి విడుచుచున్నా" ననెను. ఇక పెదకోమటి వేముడు మాటలాడలేక పోయెను. మాచారెడ్డి కుమారగిరిపై లంఘింప నెంచెను గాని, కాటయ వేముడు హుంకరింపగా భయపడి యాగెను.

వేమ. సా: ఇప్పుడైనను జ్ఞానముగల్గి ప్రవర్తింపుము.

కుమార: ఇతనికి ఈర్ష్య పోదు; జ్ఞానము గలుగదు.

పెదకో. వే: నీ కున్నపాటి జ్ఞానము నాకు లేకపోలేదు.

కాట. వే: అట్లయిన నింత చేసితి వేల?

వేమసా: ప్రమాణము పూర్తి చేయుము.

పెదకో. వే: అతడు సక్రమముగ పాలించు వరకును, నే నాతని రాజ్యమును కాంక్షింపను. ఇతడు పాలించుచుండగ ముప్పు ఘటిల్లినచో నేను కల్పించుకొందును, గాని లేనిచో జోక్యము జేసికొనను.

వేమసా: సరె. ఇక నిన్ను బలుకరించి ప్రయోజనము లేదు. ఇక పై గాథను కాటయవేముడు జూచుకొగలడు.

పెదకో. వే: అట్లే, కానిండు. నే నిప్పుడు మీ కిచ్చిన మాటను దప్పలేదు.

ఆ తరువాత నెవరును నొకరితో నొకరు బలుకుకొనలేదు. వారు కత్తులు దూసి ఖడ్గయుద్ధము ప్రారంభించినప్పుడు భయపడి పూజారు లిద్దఱును గుడి విడిచి పరుగెత్తిరి. కాటయ వేముడు మరల వారిని పిలిపించి, మూలవిగ్రహమునకు నైవేద్యమును బెట్టించెను. పూజారు లందరకును ప్రసాదము లొసగిరి. వేమసాని పూజారుల కిరువదేసి దీనారటంకాల నొసగెను.

అటు వెనుక వారు వసతిగృహముల కేగి భోజనములు పూర్తి చేసికొని తిరిగి కొండవీటికి ప్రయాణమై వెడలిరి.

మూడు

కుమారగిరి పట్టాభిషేకమహోత్సవమునకు కాటయ వేముడు సర్వసన్నాహములను పది దినములలో పూర్తి చేసెను. కొండవీటి సీమలయందే కాక, రాజమహేంద్రవర సీమల యందును గూడ నన్ని పట్టణములలోను, జనపదములలోను ప్రజలు వేడుకలు జరుపుకొనునట్లు కాటయవేముడు ఆజ్ఞాపత్రములను పంపెను. రాజమహేంద్రవర సీమలలో అల్లాడరెడ్డి కుమారులగు అల్లయవేమారెడ్డి, దొడ్డారెడ్డి, అన్నారెడ్డి యనువారు కుమారగిరి పట్టాభిషేకోత్సవములకు అన్ని యేర్పాటులను జేసిరి. అల్లాడరెడ్డి తన పెద్ద కుమారుడగు అల్లయ వేమారెడ్డికిని, రెండవవాడగు వీరభద్రునకు కోనారసీమ నుండియు, పానారసీమ నుండియు వేదవిదులైన బ్రాహ్మణోత్తముల నొక నూర్వురను వెంటబెట్టుకొని

పట్టాభిషేకోత్సవములకు రావలసినదని వార్త పంపెను. పలనాటి, వెలనాటి, పాకనాటిసీమల నుండిగూడ ననేకులు వైదికాచారపరులైన పండితులు, తర్క-జ్యోతిష పూర్వోత్తర మీమాంసా శాస్త్ర పండితులు వచ్చిరి. రెడ్డిరాజ్యమునందన్ని మూలలనుండియు సామంతులు, మంత్రులు, దండనాయకులు నందరును కొండవీటికి జేరిరి. రాజబంధువు లందరితో ఆ కొండవీటి పట్టణమందలి రాచనగరులు కలకలలాడుచుండెను. ప్రతివీధియు నిల్లును గూడ తోరణమాలికలతో నలంకరింపబడినవి. జనపదములు నుండియు మహోత్సవములలో పాల్గొనుటకును, వారివారి ప్రత్యేక విద్యలను ప్రదర్శించి రాచవారి మెప్పు పొందవలెయు నను కోరికతోడను-నటకులు, గాయకులు, మల్లురు, ఐంద్రజాలికులు, మేజువాణీలుకట్టు భోగపుస్త్రీలు, దొమ్మరులు, తోలుబొమ్మలాటల వీధిభాగవతములు నెఱపు పిచ్చుకుంటులవారు మున్నగువారెందఱో వచ్చిరి. వారందఱికిని ప్రదర్శన సదుపాయములు జేయుటకును, దగిన విధముగ వారిని సత్కరించుటకును గాటయవేముడు భాస్కరమంత్రి కుమారుడగు రాయని భాచని ద్వారా ఏర్పాటులు జేసియుండెను. కనుక మిక్కిలి సన్నిహిత మిత్రుడును విజ్ఞానఖనియు నగు అప్పన పెద్దిని సామంత దండనాథులకు విడుదుల నేర్పాటు జేసి వారి సౌకర్యముల జూచుట కాజ్ఞాపించెను. శ్రీ నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాది వైష్ణవపండితులకును, శ్రీరామ దీక్షితాది స్మార్త పండితులకును జెప్పి శైవ వైష్ణవాగమ విద్వాంసు

లను, వేదవిప్రులను, నానాదేశాగతులగు వారికి మర్యాదలు సేయుట కేర్పాటు చేయుచుండెను. ఇంతేకాక పెద్దదియగు విషయము నుండి అతిసూక్ష్మ విషయమును గూడను ఏమరక రాజమహేంద్రవర రాష్ట్రాధిపతియైన అల్లాడ రెడ్డి సహాయసంపత్తితో కాటయవేమునకు జాగ్రత్తగ సర్వమును సన్నద్ధపఱచెను.

ఒకనాటి శుభముహూర్తమున సర్వాలంకారశోభితమైన సభామంటపమందు హేమమయరత్న సింహాసనమున కుమారగిరిని శాస్త్రోక్త విధానముగా గద్దె నధిష్ఠింపజేసి, గోదావరి, కృష్ణ, పినాకిని, తుంగభద్ర మున్నగు రెడ్డి రాజ్యములోని పవిత్ర నదీతోయములతో సమంత్రకముగా పట్టాభిషిక్తుని గావించిరి. బ్రాహ్మణులు, మంత్రులు, సామంతులు, దండనాథులు సందడిగ కుమారగిరి భూపాలునిపై ఆశిషాక్షతల జల్లిరి.

పట్టాభిషేకోత్సవమునకు సర్వవస్తు సంభారమును కూర్చిన కుమారగిరి మిత్రుడు, దేవయసెట్టి కుమారుడునైన అవచితిప్పయ సెట్టియు, నాయన యనుజన్ములగు తిరుమల నాథుడు, చామిసెట్టియు సింహాసనము దగ్గరకు బోయి తమ సుహృత్తు ప్రభువగుటకు సంతోషించుచు "సుక్షేమపుత్రుడవై నిష్కంటకముగ రాజ్యమేలు" మని పల్కుచు కుమారగిరి శీర్షమున నక్షతలుంచిరి. ఆ ప్రభువు ఆర్ద్రహృదయుడై హాసన్నవ ముఖారవిందుడై "తిప్పయా! నీవేదో చెప్పదలచితివి" అని యడిగెను. "ప్రభూ, మీరు చెప్పదలచినది, గూటిలోనుండి పోయిన గువ్వపిట్ట వైనది కాబోలు. అందుకే

యాగియుండవలయును." అని అపహాస్యముజేసినట్లు మెల్లగ ననెను. "అరె! నీవును రసజ్ఞముగా మాటలాడగలవు!" అని కుమారగిరి హాస్యము చేసెను. దానికి తిప్పయసెట్టి, "పరాక్రమోపేతుడగు మా ప్రభువు రసజ్ఞశాఖిని యైన ప్పుడు మాబోటివారు గూడ నంతియ!" అని బదులు పలి కెను. ఆ మిత్రులు సరసముగ మాట్లాడుకొనుట దూరము నుండి గురుతించిన కాటయవేముడు మందహాసుడై సంతోష సూచకముగా తల పంకించెను. ఈ దృశ్యమును చంద్రవోలు ప్రభువగు పెదకోమటి వేముడును, కందుకూరు దొరయగు పినకోమటి మాచారెడ్డియు గమనించిరి. వాణిజ్య సంస్థల కూటమున కధ్యక్షుడును, షట్కాల శివార్చనాపరుడును, కోటీ శ్వరుడు నైన తిప్పయసెట్టికి తమకు గిట్టని కుమారగిరితో నింతస్నేహ ముండుట తలకొంటకముగా దోచెను. పినకోమటి వేముడు తన ప్రక్క పీఠముపై గూర్చుండిన పినకోమటి మాచారెడ్డితో "అదృష్టవంతుల కన్ని పరిస్థితులు సనుకూ లించును" అనెను. పినకోమటి మాచడు పట్టలేక "నాగ దృష్టవంతుల నన్ని పరిస్థితులు ధిక్కరించి నిలచునదిగూడ మన మనుకొనవలదా?" యనెను.

పెదకో. వే: మొదటి భావమందు రెండవది ఇముడియే యున్నది.

పినకో. వే: ఏ భావమే భావమందు నిమిడియున్నను మన భావము కుమారగిరితో నిముడదు.

పెదకో. వే: ఔను. అట్లిముడకపోవుటకు కాటయ వేముడే ఆటంకము.

పినకో. వే: ఆ యాటంకము తొలగించుటకు మన శక్తి చాలదు.

పెదకో. వే: అది చాలునో, చాలదో! ఇప్పు డెట్లు తెలియును? ముందున్నది ముసళ్ళ పండుగ.

పినకో. వే: ఇప్పుడుమాత్ర మిది మన కెండగ!

పెదకో. వే: నీవు చెప్పినది నిజము. మనమీది భరి వనే వలయు. మరియొకసంగతి గమనింపుము. కాటయవేము డనిన మనకెంత గిట్టకపోయినను మనముతాయన రణకౌశలము నకును, రాజనీతిజ్ఞతకును గుడ్డివారము కారాదు అట్లయిన మన గొయ్యి మనము త్రవ్వుకొన్నవార మగుదుము.

పినకో. మా: వారికి మనము గోయి త్రవ్వలేమా!

ఇట్లు పెదకోమటి వేమునాను కంచికూరు రెడ్డిరాజ వంశమువాడును, పినకోమటిరెడ్డి కుమారుడు నగు సూరా రెడ్డియు చెవిదగ్గర చెవి బెట్టుకొని మెల్లగా మాట్లాడుచున్న ప్పుడు కుమారగిరిచే కాటయవేముడు, నానాదేశములనుండి వచ్చిన వేద విప్రులకును శాస్త్ర పండితులకును మంచి ముత్యాల యెల్లకవుటంచులుగల దుశ్శాలువ లిప్పించి దోసి ళ్ళతో వారివారి యర్హతలనుబట్టి బంగారు టంకములను దక్షిణలు పెట్టించుచుండెను. కాటయవేము డొక కంటితో బ్రాహ్మణులను గనిపెట్టినట్లే పరులను గూడ కనిపెట్టియే యుండెను. వారేమి మాట్లాడుకొనుచుండిరో ఆతనికి స్పష్ట ముగ తెలియకపోయినను నది యీర్ష్యాసూయలతో గూడిన సంభాషణమని తేలికగ దెలిసికొని పండిత సత్కారమంతయు నడిపెను.

ఆ తరువాత ప్రభువునకు సామంతులు, మంత్రులు, దండనాథులు, అవచితిప్పయసెట్టి, బలాంజ్య వ్యాపార సంస్థలవారు, మాల్వా, మహారాష్ట్ర వర్తక కుల సంస్థల వారుగూడా వెలగల భూషణాంబరాదులను, సుగంధ ద్రవ్యములను, రత్నములను, సువర్ణమును కానుకలు బెట్టి దండ ప్రణామము లాచరించి ప్రక్కకు మసలిరి. "పసిడి ఘంటముతో సువర్ణాక్షరములను" వ్రాయు రాయసమైన రాయని కాచడువారందరు నొసగిన కానుకలను బట్టీగా వ్రాసికొనెను.

ఆ తరువాత సభలోని వారందరు సంతసు పూర్వము వలె నెవరి స్థానములలో వారు కూర్చుండిరి.

కుమారగిరి ప్రభువు రత్నఖచితమైన సింహాసనము నుండి ప్రాగ్దిశయందు నవోదితుడైన చంద్రునివలె లేచెను. అంతలో నంతవరకు మాటలాడుకొనుచున్నవా రందరును నిశ్శబ్దముగ నుండిరి. సభా మంటపమున నన్నివైపులను బరికించి కుమారగిరి మేదినీపతి చిఱునవ్వు వెలయించుచు, "రాష్ట్రపతులారా! దుర్గాధిపతులారా! మండలేశ్వరులారా! విషయాధిపతులారా! మంత్రులారా! సామంతులారా! మా పితామహులగు ప్రోలయ వేమారెడ్డియును మా పితరులగు ననపోతారెడ్డియు అనవేములును మిమ్మనురంజకముగా పాలించిరి. నేనీ రెడ్డిరాజ్యమునకు నొడయడనై మిమ్ము వారి యడుగుజాడలలో శుభాస్పదముగను సుఖాస్పదముగను పాలింతునని వాగ్దానము చేయుచున్నాను. వేదమత ప్రవర్తకులైన బ్రాహ్మణులను, ఆ ప్రభువులు మువ్వురును భూదాన, గోదాన, అగ్రహారాది దానములతో దనియించిరి.

తులా పురుషాది దానములు జేసిరి. వాని నన్నింటిని గాపాడుదును. రాష్ట్ర దుర్గ సీమాధికారులును, సామంతులును, దండనాథులు నెప్పటియట్ల వారివారి నెలవులయం దుందురు. దక్షిణమున విద్యానగర రాజు రెండవ హరిహరరాయలు, శ్రీశైల ప్రాంతముల నాక్రమించెను. అతనపై దాడివెడలి సీమను తిరిగి మన రాజ్యములోనికి దెత్తును. బహామినీ రాజును; రాజుకొండ, దేవరకొండల నేలుదొరలను నిర్జించి పటమటను, ఉత్తరమునను మన రాజ్యము నిష్కంటకమొనర్తును. తూర్పున కళింగము వరకును రెడ్డిరాజ్యములు విస్తరిల్లజేసి దానిని దృఢపరచెదను. ఇది నా శపథము.

ఈ సంతోష సమయమున విదేశ నావికా వ్యాపార సంస్థలు మా తండ్రి యనపోతారెడ్డి మోటుపల్లి రేవుకడ అనుమతించి వేయించిన శాసనము ప్రకారమే పన్నులను గైకొందునని ప్రకటించుచున్నాను. మన సముద్రవ్యాపారమభివృద్ధి జెందవలయును. మన సంపద పెరుగవలయును. భూవ్యాపార సంస్థల వారి కందరకును వెనుకటివలెనే ఏమియు మార్చక పన్నులు వేయుట, వసతులు గల్పించుట చేయుదును.

ఇమ్మడీంద్రామాత్యులు వయోవృద్ధులు, మామిడి పెద్దన్న మంత్రియు వయస్సు మీరినవారు; పెద్దన్నగారి సోదరులు మామిడి సింగనామాత్యులు మంత్రిపదవియందుండుట కంగీకరింపరైరి. అది వారి యిష్టము. అందుచేత "సంగ్రామ పార్థు" డగు కాటయవేమారెడ్డిగారిని ప్రధాన మంత్రిగా నియమించుచున్నాము. శూరాగ్రణియు, రాజనీతి శాస్త్రవేత్తయు నగు అప్పన పెద్దిగారు వారికి సహాయ

సచివులు. భాస్కరమంత్రి కుమారుడగు రాయని భాచన్న గారు ఈ రాజ్యమునకు ముఖ్య రాయసము పదవి స్వీకరింతురు. పెద్దలగు అల్లాడరెడ్డిగారు మంత్రిపుంగవులు; వారి కుమారులలో పెద్దవా రిరువురును రాజమహేంద్రవర సీమయందు దండనాయకులుగా నుండగోరుచున్నాము. మా పినతాతగారి మనుమలును, కందుకూరి సీమ కేలికలు నగు పినకోమటి మాచారెడ్డి, మా పెదతాతగారి మనుమలగు పెదకోమటి వేమారెడ్డిగారును, ముఖ్య సామంతులు; పెదకోమటి వేమారెడ్డి కొండవీటి రాజ్యక్షేమమున కంతరాయము కలుగనంతవరకు స్వతంత్రముగ కృష్ణవేణీ తరంగిణికి దక్షిణమున నున్న చందవోలు రాజ్యము నేలుకోవచ్చును.

మరియొక విషయము: అనవేముల పాలనాకాలమున నెట్లో యట్లే కవి గాయక, నట నటీ శిల్ప కళానిధుల పోషణము జరిపింతుము. కొండవీటి రాజ్యమందు ప్రధాన మతములైన శైవ వైష్ణవ మతములను మా రెండు నేత్రములుగా భావించి పోషించుదుము. ఆ రెండు మతములవారును తమ స్పర్ధలు విస్మరించి కొండవీటిరాజ్య ధార్మికాభివృద్ధికి దోహదము చేయగలరని యాశించుచున్నాము" అని గంభీరముగ బలికి సింహాసనమున నాసీనుడయ్యెను. సభయంతయు నా ప్రకటన కానందముతో పర్వమునాటి సముద్రమువలె పొంగినది. సభయందు హర్షధ్వానములు చెలరేగెను.

ఆ ప్రకటనకు కొంత సంతోషించినను పెదకోమటి వేముడు, పినకోమటి మాచారెడ్డియు పూర్తిగా సంతోషింపలేదు. మీదుమిక్కిలి కాటయవేముని, కుమారగిరి ప్రధాన

మంత్రిగ నియమించుట వారికి వ్యాజ్యకారణ మయ్యెను. అందుచేత వారిరువురును, వారి యెదుటి వరుసలో నున్న ఆసనమున కూర్చుండిన పెదకోమటి వేముని తమ్ముడు మాచారెడ్డియు తరువాతి కార్యక్రమమును తిలకించకనే లేచి పోయిరి.

ప్రధానియైన కాటయవేమారెడ్డి, వారి గిట్టనితనము నెఱిగినవాడై వారిపై యీ మహోత్సవములో కూడ నొక కన్ను వేసి యుంచినవాడగుటచేత, వారసంగీకార సూచకముగ నేగుట గమనించి యూరకుండెను. వారి పోకను అప్పనపెద్దియు, రాయని భాచడును, అల్లాడరెడ్డియుగూడ తెలిసికొనిరి.

అప్పుడు సభాస్తారులెల్లరు చూడ నువ్విళ్లూరుచున్న ఘట్టము మొదలుపెట్టబడెను. కుమారగిరి సింహాసనమునకు దగ్గరగా చెఱియొకవైపున నొక యవనికను బట్టుకొని యిద్దరు వేషాలవారు ప్రవేశించిరి. తొందరగ ప్రభుని సమీపమునకు వచ్చి ఆ తెర వెనుకగా దానితో గూడ కాళ్ళ గజ్జెల రవళి మనోహరముగను, గమన లయ సమన్వితముగను వెలయించుచు నొక యచ్చరవంటి మచ్చెకంటి వచ్చెను. ఆమెకు కుడి యెడమల రెండు బారులుగా రెండు పన్నెండులుగా రంగురంగుల పావడలు ధరించి, వానికి నప్పిన ఓణీలు వేసికొని మోముల మొగలి పుప్పొడి నలదుకొని వివిధములైన తిరుచూర్ణములు నొసల వెలయ బంగారు సొమ్ములు తగుమాత్రముగ మేన నలంకరించుకొని, కఠిన కుచోపరిభాగము వల్లెవాటుగనున్న చీనాంబరపు పైటలు

జారగా నాట్యాగారపు రాయంచల నడలతో యువతీమణులు పాల్కడలిని దేవదానవులు ద్రచ్చునాటి లక్ష్మీసమేతలయిన యప్సరోంగనలవలె వచ్చిరి.

ప్రధాని గద్దెకు సమీపముగా వచ్చినది. తెర విచ్చినది. సన్నని సుషిర మేళము, కాంస్య తాళము, మర్దళ నాదము చెవులకు పండువయ్యెను. ఆ యింతి మబ్బురంగు పరికిణీ ధరించినది. ముదురు గొజ్జగిపూవన్నె రైక తొడిగినది. తళతళలాడు అంచుల జరీపైట సవరించినది. కట్టిన పరికిణీ బంగారు జరీయంచుల మించు తీవల యల్లికల మిలమిల్లు గొలుపుచున్నది. కనుబొమలు మదనుని జోడు విండ్లు, చూపులు తీయవిలుకాని పంచ బాణములు, పదివేల బాణములై సదస్యుల మాయల సరస్సులో ముంచున ట్లున్నది. ప్రోన్నత స్తనములు పాలుపారు జోడుదబ్బలై నిబ్బరముగ కంచుకమునంటి దోబూచులాడుచున్నవి. మొగ ముదయ కాలపు ప్రొద్దుతిరుగుడు పూవో యనునట్లు కాంతిల్లుచున్నది. ఆమె లకుమాదేవి. కుడికాలి గజ్జె కదలించిన మధుర నాదము సభకా కొండపీటి నాట్యకళా సరస్వతీ హృదయావిర్భావ భావనాదమో యనిపించెను ఆమె త్రిభంగిగా నిలచినది. అది యాలోకించిన ప్రభువు మేను జల్దరించినది. ఆయన మొగము శతపత్రమై వికసించినది. అప్పుడాయన యుపేంద్రుడయ్యెను. ఒక వరుసలోని నటీమణులు మార్గగీత ప్రబంధము లాలపించుచుండగా, రెండవ వరుసలోనివారు తాళములు వేసిరి. మధ్యనున్న యా సుందరాంగి లకుమాదేవి,

భరత కోహలాదుల మార్గీయ నాట్య సిద్ధాంత సమన్వయ మార్గమును, రసానుగుణముగ నర్తించు [illegible] మెప్పు గొనుచుండెను. విభావానుభావ వ్యభిచారి సాత్త్విక భావములు నాల్గును సక్రమముగ ఆంగికాహార్య వాచిక సాత్త్వికాభినయములలో సమాగమించి ఏకనాళముగ వాగులు, దారిలో మరి నాలుగు నదులతో గూడి నాట్యరస సముద్రమున నవీనముగ సంగమించునప్పుడు కుమారగిరి ప్రభు వనిర్వాచ్యానందమును బొందుచుండెను. శాస్త్రమునందు చెప్పబడిన విధానముల నామె ప్రయోగరూపముగ నర్తిన మార్గగయై శరీరమును విభజించి చూపగల అట్టి దుర్లభమైన శక్తికా ప్రభువే కారకుడు. పూర్వ నాట్యశాస్త్రము లన్నింటిని బరిశీలించి యా భరత కోహల దత్తిలాదుల యూహలను బెంచి యాయన తీరిక వేళల నూత్నకల్పనల నామెకు నేర్పి యభినయించునట్లు చేసెను. అందుచే నామె ఆయనకు "ప్రియాసదృశ్రీప్రియ" యై నాటి నాట్యనేత్రులైన వేశ్యలకెల్ల మేలుబంతి యైనది.

ఇప్పుడు తన నాట్యకళకు బహుకాలముగా మెరుగులు దిద్దిన స్నేహశీలి, యాచార్యుడు నైన కుమారగిరి కొండవీటికి ప్రభువయ్యెను. తన నాట్యమున ప్రభు వీనాడేమి తప్పులు పట్టునో యను జంకుతోడనే ఆమె నాట్య ప్రదర్శనము చేసినది. కాని, ఆ సుందరానందమూర్తి సమక్షమున సభలో తన కళను బ్రచరించుట మహాభాగ్యమని తా ననుకొనిన సదావేశభావ మా వేశ్యాంగనకు క్రొత్త వెలుగులు ప్రసాదించినది. ఆమె నాట్య మొనర్చినంతసేపు

సభాసదులు విశ్వజనీనానంద కల్లోలినిలో తేలిపోయిరి. ఆమె నాట్యమాపినది.

తరువాత నటు పన్నెండుగురు నిటు పన్నెండుగురు నామెను మధ్యస్థగా నునిచి కుండలినీనృత్య మొనర్చిరి. అటు వెనుక కొందరు గొండ్లి సలిపిరి. పిమ్మట లకుమాదేవి యొక నాట్యభంగిమలో నిలిచి చూచుచుండగ మిగిలిన నాట్యాంగనలు కందుకక్రీడా నాట్యమును సలియించిరి; ఒక పన్నెండుగురు హల్లీసక నృత్యమును మనోహరముగ ప్రదర్శించిరి. అంత లకుమాదేవి వారందరితో గలిసి మండలీ కాల నాట్యవిధానముల నన్నింటిని కలిపి ప్రదర్శించి సభాసదుల హర్షధ్వానము లందినది. తుదకామె యొక్కరితయే జక్కిణి చిందులను బరపినది.

తరువాత వారందరును దోసిళ్ళతో సుగంధిళ పుష్పముల దీసికొని యెదుటికి వంగి యొకరి వెనుక నొకరు నడిచి యపుడు చేసిన క్రొత్త ప్రాలముగ నేగి యాదిశేషుని నారాయణుని నమస్కరించిన ట్లు ప్రభువు పాదాల దోసిళ్ళలోని పుష్పములుంచి నమస్కరించి నాట్యము ముగించిరి.

ప్రభువు సైకతమునుండి భూమికి దిగిన నారాయణుడై పీఠమునుండి లేచి నిలబడగనే, సేవకులు పెద్ద వెండి పళ్ళెరములలో దెచ్చి యిచ్చిన చీనిచీనాంబరములను, ముత్యములను రత్నములను నిష్కములను కస్తూరీ చందనాగురు ఫలతాంబూలాదుల నొసగి వారిని సన్మానించి పంపెను.

లకుమాదేవి నాట్యముతో ప్రారంభమై కొండవీటి

పురము నంతటను పది దినములు పట్టాభిషేకోత్సవముగా వీధిభాగవతములు, తోలుబొమ్మలాటలు, ఇంద్రజాల ప్రదర్శనములు, మల్లయుద్ధ ప్రదర్శనములు, దేశినృత్య ప్రదర్శనములు మున్నగు వినోద వైజ్ఞానిక ప్రదర్శనము లెన్నియో జరిగెను. దినదినము ప్రజలు ముస్తాబులు జేసికొని పగలును రాత్రియు గుంపులు గుంపులుగ నూరంతయు దిరిగి యన్నిటిని దర్శించుచు హేలగ కాలము గడపిరి.

* * *

ఒక సంవత్సరము గడచినది. ప్రధానమంత్రి యైన కాటయవేము డనేక శాసనములను జేసి ప్రజల వ్యవసాయమున క్రొత్తపద్ధతులను ప్రవేశపెట్టి పంటభూములపై ఫలసాయమును రైతు లెక్కువ పొందునట్లు చేసెను. బ్రాహ్మణు లగ్రహారములందు వేదములను వేదాంగములను పూర్వోత్తర మీమాంసాది షడ్దర్శనములను బ్రహ్మచారులైన విద్యార్థులచే నధ్యయనము చేయించుచున్నను, కఠోరనియమములతో మాత్రమే సాధ్యపడున దగుటచే శాస్త్రవిద్యలను సంప్రదాయముగా జెప్పకొనుటకు ప్రశాంతస్థితి గల్పించెను. అప్పన పెద్దితో జర్చించి రాజ్యమునందు పల్లెలందున్న ప్రభుత్వపు చెఱువుల నన్నింటిని త్రవ్వించి బాగుచేయించెను. చాకలివారికిని, మంగలి కులజులకును దేవదాసీలై నాట్య సంగీతాది కళలకు జీవితము లంకితము జేసిన భోగపు స్త్రీలకును నొసగబడిన యీనాము భూములును, వృత్తులును జక్కగ జెల్లుచుండున ట్లొనర్చెను. కుమ్మరము, కమ్మరము

వడ్రంగము మొదలగు వృత్తి విద్యలకు జక్కని దోహదము గల్పించుటకై యూరూర నుండు కరణములు మున్నగు రాజోద్యోగులచే ధనవంతులను, దొరలగు సంపన్నులను, నుత్సాహపరచి పెట్టుబడి పెట్టించి నూతన పద్ధతులలో దైనందినావసర వస్తువులను జేయించి వానిని సంతలయందును విడివిడిగను ప్రదర్శనల నేర్పాటు చేయించి తగిన వేళ క్రయ విక్రయములు జరుగునట్లు జేసెను. ముఖ్యముగ ఊరూర గ్రామదేవతలకు జాతరులను, శివకేశవులకు ఉరు నాళ్ళను జరుగు దినములలో ఇత్తడి కంచు రాగి వెండి పాత్రల జానపద పరిశ్రమలన్నింటికిని కష్టపడి అప్పనపెద్ది మంత్రిపుంగవుడు ప్రోత్సాహము గల్పించెను. దీనితో లోహ పరిశ్రమలకు మిక్కిలి ప్రోద్బలమబ్బినది. అట్లే యప్పనపెద్ది సలహాలతో ముదుకవస్త్రములు, కావిగుడ్డలు, చెంగావులు మున్నగు వస్త్రములు నేయు సాలెవారిని సన్న జరీ వస్త్రములను, చీని చీనాంబరములను దిగుమతి చేసికొను సాలెవారిని యుత్సాహపరచి వస్త్ర పరిశ్రమను వృద్ధి చేసి యుష్ణీషములకును, కంచుకములకును, స్త్రీల చీరలలో అద్ద కములు, జరీపువ్వుల సన్నవస్త్రములు, బంగారు వెండి జల తారు అంచుల వెలగల వలువలు నుత్పత్తి చేయించి ప్రజలు రాజపురుషులు వారి వారి పదవులను బట్టి మోహ పడి కొనుగోలొనర్చునట్లు చేసెను. ప్రజల సంపద పెరుగు చుండుటచే రాజ్యమందలి బంగారు వెండి వస్తు సంభారము లను, భూషణములను నిర్మించు శిల్పిశిఖామణు లగు విశ్వ బ్రాహ్మణకులజులు సన్నపోగారు చెక్కడపు సొమ్ములను

నూతన వినూతన నైపుణ్యములతో తమ శిల్పచాతుర్యమును జూపి తయారుచేయుచుండిరి. రాజ్యమునందలి శ్రీమంతులు రాజోద్యోగులు మంత్రి సామంత దండనాథాదుల కుటుంబములవారు నవ సువర్ణ భూషణాంబరాదులను ధరించుటయు, స్వర్ణరజత పాత్రల నుపయోగించుకొనుటయు గమనించిన సాధారణ ప్రజలు దారుపీఠములను, తక్కువ వెలగల నవలోహ పాత్రలను, వస్త్రముల ధరించుటయు, దంతముతో, జింక కొమ్ములతో, అద్దపుబిళ్ళలతో, పూసలతో ఇత్తడి తగరము మున్నగు వానితో చేయబడిన పూసల పేరులను, దండకడియములను, చెవులకమ్మలను, కాళ్ళకడియాలను, మురుగులను ధరించుట మొదలిడిరి. లక్ష్మీకటాక్షము గలవారి యిండ్లు నూతన వస్తువులు వేనికైనను సాధారణుల యిండ్లు నకలు వస్తువులు వారివారిస్థితినిబట్టి యేర్పరచుకొనుచుండుట ఆచారమైనది.

కాటయవేమారెడ్డి యాత్మసుఖమును లెక్కింపక తాను సహస్రాక్షుడును, సహస్రశీర్షుడును నై తన ప్రాణదీపాంతర్వర్తి యగు కుమారగిరిని సింహాసనముమీద గూర్చుండబెట్టి "ధర్మరాజును శ్రీకృష్ణదేవుడు వలె" రాజ్య మేలించుచుండెను. రాజపురుషులు నానాదేశాగతులైన వారా మహామంత్రిని దర్శించి రాజ్యము సుభిక్షముగ నున్నదని యప్పుడప్పు డనుచుండిరి. దండనాథులు వచ్చి, యాతడు సర్వసేనాధిపతియై మహామంత్రియగుటచే పొరుగు రాజ్యములవారు కొండవీటి రాజ్యముమీదికి దండెత్తి వచ్చుటకు భయపడుచుండిరని బల్కిరి. తన బావమరిది

యగు కోమరగిరి ప్రభువు పరోక్షముగ కాటయవేముని సామర్థ్యమును గొనియాడెను. అందువల్ల తన కాంతర్యులగు వచ్చినపెద్దలు, ప్రధానులాయనపై తన శాసనముల విలిఖించి యములు జరిపించు నాయని బహుమును గూడ జెప్పిరి. వారు తన గుణగణములు నుగ్గడించి, ప్రభువు పేర్కొనినది చెప్పినను నాతడు గర్వపడలేదు. కాటయవేముడు వారు చెప్పిన దానిని విని సమాధానముగా "కుమారగిరి ప్రభువు నకు నెల్లప్పుడును కృతజ్ఞుడనై యుందును. ఒకడు తాను శక్తిమంతుడు కావచ్చును. అట్లయిన యాంతనికే [illegible] వచ్చును. కాని, లోకమున నెందరో శక్తిసంపన్నులుందురు. ఒక్క శక్తియున్న చాలదు. పరిస్థితు లనుకూలింపవల యును. అవి యనుకూలపడుటకు శ్రీహరి కటాక్ష ముండ వలయును. అట్లు శక్తియు, పరిస్థితులు ననుకూలించిన వాడే లోకమున భాసిల్లగలడు. ఆ రెండిటిలో నే యొక్కటియో యున్నచో వట్టివాడు రాణింపడు. అందుచే నిం దేదియు నా ప్రజ్ఞ కాదు. ఇది యా ప్రభువు కల్పించిన యవకాశము. దీనిని సద్వినియోగమొనర్చి ప్రజలు సర్వదా శాంతిసుఖము లతో నలరారునట్లును, యువకుల శక్తి సోమరితనము పాలై రాజ్యము దుర్బలము గాకుండు నట్లును, ముందు జూపుంచి యత్నించుచున్నాను. అందుచేతనే బాల్యము గడచి కుమారదశయందును, యౌవనదశయందు నున్న యువకులను క్రమబద్ధముగ వ్యాయామశాలలలో శరీర బలమును సంపాదించునట్లు శాసించితిని. పాఠశాలల యందు మానసిక బలమును పెంపొందించుకొనునట్లాజ్ఞాపించితిని. వారట్లు చేయు,

దురో తమ యింటిని, తాము పుట్టిన మంటిని కాపాడుకొందురు. కొండవీటి రాజ్యమున యువవీరు లందఱును అల్లాడ రెడ్డి కుమారుల వలె పదునారు సంవత్సరములకే యుద్ధ విద్యలు నేర్వవలయును. దానితో శాస్త్రవిద్యలు కూడ నభ్యసింపవలెను. అప్పుడు కష్టార్జితమైన స్వాతంత్ర్యము నిలుచును. అట్లు కానిచో స్వాతంత్ర్యము ఝంఝామారుతము వాతబడిన అల్పపదార్థమువలె నెగిరిపోవును" అనుచుండెడివాడు.

ఒకనాడు కాటయవేముని మేడలకు అవచితిప్పయ సెట్టి వచ్చెను. కాటయవేము డాయనకు మర్యాద నెఱపి కూర్చుండ నియమించెను.

అవ. తి: ప్రధాన మంత్రు లేరో గాఢకార్యమాలోచించుచున్నారా?

కాట. వే: ఏమియు లేదు. ఇప్పుడొక వార్త వచ్చినది. వేగులవారు ప్రభువునకు విన్నవించి నాకును జెప్పి పోయిరి. విన్నకొండ దుర్గమును హరిహరరాయలు బట్టుకొనెను. త్రిపురాంతకము నంతకు పూర్వమే వశపరచుకొనెనట. మన సైనికదళముల నే దారిని దీసికొని పోవలయునా యని ఆలోచించుచున్నాను.

అవ. తి: నేను మాటలాడవచ్చునా?

కా. వే: నీవు మాట్లాడుట కెప్పుడు నభ్యంతర ముండదు.

అవ. తి: ఆ మధ్య నేను మోటుపల్లి రేవునకు సరకు దించుకొనుటకై పోయితిని. అక్కడకు చందవోలు నుండి

పెదకోమటి వేముడు, ఒక్కసారి, నన్నా అప్పటికి వచ్చి మాట్లాడి పోవలసినదని కబురంపెను.

కా. వే: (శ్రద్ధగా) ఆ! నీవు వెళ్ళితివా?

అన. తి: వెళ్ళితిని

కా. వే: ఎందుకు కబురంపెను?

అవ. తి. అతనికి మా రీన... కాదు కాదు మిమ్ము జూచిన గిట్టదు.

కా. వే: మిత్రుడా! అంత క్రొత్త దేమున్నది?

అన తి: లేదు నేను మా యిద్దరికి పక్షమూని చెడుచున్నా నట! నేను శైవుడనట - తాను వైష్ణవుడట. ఒక మతమువారందరిని నాకిష్టులే కాకయుండునట. అన్య మతస్థులను ద్వేషించుట యిరు మతములందు గట్టి విశ్వాస మున్నవారు చేయవలసిన పని యని చెప్పెను. నా వలన తన కపకారము జరుగుచున్నదట. వారికి సింహాసనముల వలె, నేనును దనపక్ష మండవలెనట.

కాట. వే: అందుకు నీ వేమంటివి?

అవ తి: ఏమందును! నేను శివభక్తుడను. అది నిజము ప్రధానమంత్రి వైష్ణవుడు. అదియు నిజమే. కాని, మతమనునది యొక క్రమపద్ధతి; ధార్మిక పద్ధతి. అది ఒక వ్యక్తికిని భగవంతునకును సంబంధించినది. అంతేచేత లోకపు గుద్దులాటలకు సంబంధించినది కాదు. మతము పేర కుత్తుకలు కోయువారిని పరమేశ్వరుడు మెచ్చడు - అది మతము కాదు - మారణము - అంటిని.

"నీవు క్రొత్తనీతి చెప్పుచున్నావు" అని యన్నాడు.

కా. వే: దాని కే మంటివి?

అవ. తి: జనులమధ్య సంచరించక సంఘనీతి. సంఘనీతి యొకనాటిది మఱియొకనాటికి మారవచ్చును. అట్లు మారుట ధర్మము అంటిని.

కా. వే: మంచి సమాధాన మిచ్చితివి. ఒక మతస్థు డన్యమతస్థుని ద్వేషించుట పూర్వపు కథ. ఇంతే నేను వైష్ణవుడనైనను, శైవులను బాధపెట్టుట లేదుకదా!

అవ. తి: అట్లు మీ రెందుకు చేయుదురు? అది యసంస్కారుల పని.

కా. వే: ఇంకను ఏమనెను?

అవ. తి: 'మీ కుమారగిరి ప్రభువును, ఆయన ప్రధానియును శ్రీశైల సీమను విద్యానగరము వారినుండి తిరిగి జయింపలేక పోయిరి' అనెను. 'అది వారికి తెలియ వలసిన సంగతి' యంటిని.

కా. వే: అది మా విషయము... ఇతఁడే ప్రభువైనచో ఇప్పటికే దానిని తిరిగి తీసికొని యుందును గాబోలు! (అని నవ్వెను)

ఇంతలో అచ్చటకు నారాయణయ్య వచ్చెను.

కా. వే: ఏమి నారాయణయ్యా! ఈయనగారు లేనిచో ప్రభువున కొక్క క్షణము తోచదు.

నారా: ఓహో! దిప్పయసెట్టిగారు కూడ నిచ్చటనే యున్నారే!

అవ. తి: ఏమయ్యా! నన్ను పొమ్మందువా? (అని నవ్వెను)

నా రా: ఆయన శ్రుతపర్వత దుర్గము నుండి సైన్యముతో ఇచ్చటకు వచ్చినచో మన మందరము కొండవీడు విడిచి పోవలయును. ఆయన పెద్ద సేనను బహమనీ సుల్తాను మీదికి బంపెను. ఆ బహమనీ సుల్తాను, రాచకొండ, దేవరకొండ దొరలును గలసి మహబూబునగర సీమలోని క్రొత్తకొండవద్ద... అబ్బో, యింకేమున్నది! వాని సైన్యమును పెరుగన్నములో పచ్చడి నంజుకొన్నట్లు నంజుకొని, మిగిలిన సేనను తరిమి తరిమి కొట్టిరట. వారు పోయి మొత్తుకొనుచు ఆయనకు జెప్పిరట. ఆయన అతమీది కోపము దుత మీద చూపించినట్లు స్వాయముగ సేనతో వచ్చి మనమీద పడెను.

కా. వే: నీవు చెప్పుచున్నది హాస్యమా? నిజమా? అసలు అతడెవరు? నీవు పట్టి సర్వనామములతో సతమతమవుచున్నావు (అని నవ్వెను)

నా రా: హాస్యము మాత్రము కాదు స్వామీ!

కాట. వే: హు...

నా రా: నిజము. ఆ రెండవ హరిహరరాయలు స్వాయముగా సేనా సమేతుడై వచ్చి, లోగడ జయించిన శ్రీశైలమునకు తోడు అచ్చట మరి కొంత భూమి నాక్రమించి త్రిపురాంతకమును జయించి, విన్నకొండ కోటను బట్టుకొన్నాడుట. ఇది వేగులవారు వచ్చి ప్రభువునకు నివేదించిరి. వారు నన్ను మీ దగ్గరకు బంపినారు.

కాట. వే: అది వారి గూఢచారులు వచ్చి యిప్పుడే చెప్పిపోయిరి. ప్రభువేమి చేయుచున్నారు?

నా. రా: ఆ! లకుమాదేవిని దేవీకోవెలలోనికి పిలిపించి...

అన. తి: పిలిపించి నాట్య ప్రయోగములు జరిపించు చున్నారా? (యని నవ్వును)

కాట. వే: సరే మంత్రి యెఱ్ఱనపెద్దిగారి కచేరికి పోయి ఆయనతో సర్వసైన్యములు సిద్ధము చేయుమని చెప్పెదము. తొందరగ పోదము.

అన. తి: హరిహరరాయలు పెద్ద సైన్యముతో వచ్చి యుండును. మన సైన్యములు కూడ సన్నద్ధపరచు మందురా?

కాట. వే: (నవ్వి) నిన్ను మీ సేనాపతులు అక్కరలేదా, రాజధానిలో సేనలు చాలును.

అన. తి: అయిన నాకు సెలవొసంగుడు.

కాట. వే: ఆం... ఒకమాట. నేను తిరిగివచ్చు వరకును మీరు కొండవీటి దుర్గాధిపత్యము వహింపవలయును. మేము వచ్చులోపల రాచకొండ, దేవరకొండ నాయకులు దండెత్తి రావచ్చును అట్లైనచో రాజధానిలోని మూలబలములను, వాణిజ్యసంస్థల వీరభటసేనను బూర్తిగ నుపయోగింపుడు.

వెంటనే 'సరే' యని తిప్పయసెట్టి తొందరగ పోయెను. కాటయవేముడు పెట్టిన కబురందగనే అప్పనపెద్ది మంత్రి సైనికస్థావరములయందున్న దండనాథుల కాజ్ఞా

శస్త్రములు బూనెను. నాలు రెండు గంటలలో సేనల నాయత్తపరచి యాజ్ఞలను వేచియుండిరి.

ఇంతలో కాటయవేముడు కవచమును ధరించి, శిరస్త్రాణమును బెట్టుకొనెను. ఆ సమయమునకు బుద్ధిశాలియు శూరాగ్రేసరుడు నైన యప్పనపెద్ది యాయన దగ్గరకువచ్చి, “ప్రధానమంత్రి శేఖరులకు నమస్కారము. మీ యాజ్ఞ మేరకు ఇప్పటికి సేనానుల కాజ్ఞ లంపితిని. వారివారి సేనలతో యుద్ధ సన్నద్ధులై యున్నారు” కాటయవేముఁడాయనను విలోకించెను.

కాట. వే: నీవు బ్రాహ్మణులలో శూరుడవు అందు చేతనే యింతోత్సాహివై తనుత్రాణాదులను ధరించి నేను జెప్పకయే వచ్చితివి. సంతోషించితిని.

అప్ప. పె: మీరును సంసిద్ధులగు టేల? హరిహర రాయల గర్వమణచుటకు మేము చాలుదుము. ఇంతలో మరల నారాయణయ్య కుమారగిరి ప్రభువు లోకత్రొక్కిన జాతి సర్పము వలెనై హరిహరరాయలను కాటు వేయదలచి బుసలుగొట్టుచున్నట్లు చెప్పెను. దానితో కాటయవేము నకును, అప్పనపెద్దికిని ద్విగుణీకృతోత్సాహము గలిగినది.

కాట. వే: నారాయణయ్యా! ప్రభువు యుద్ధసన్నద్ధులై వచ్చుచున్నారన్న మాట!

నారా: ఔను. వేగులవాండ్రీ వార్త చెప్పునప్పటికి ప్రభువు నాట్యశాలలో తను రచించుచున్న వసంతరాజీయమునుండి యేదో చదివి చెప్పుచుండెను. లకుమ అది విని భ్రూవిన్యాస నేత్రచాలన హస్త విన్యాసము లాయన

చెప్పిన ప్రకారము తాయించి శిల్ప్రహిార మభినయించు చున్నది.

కాట. వే: అచ్చట నీ వేమిచేయుచున్నావు?

నా రా: నేను తాళము వేయుచున్నాను స్వామీ!

కాట. వే: బాగున్నది. తరువాత...

నా రా: అంతవరకు లకుమ యనెడు మూర్తిమంత మైన శృంగార రసాధి దేవతయొక్క నాట్యభంగిమల జూచుచున్న ప్రభువు, హరిహరరాయల భార్య్యనుగా విన గానే తాళపత్రగ్రంథము లావలబెట్టి, తాను వీర రసాధి దేవతయై హుంకరించి లేచెను. అది రసాభాసమైనది. అప్పుడు లకుమ బెదరి శిల్పసుందరివలె ముఖము క్రింద నబ్బురముగ వేలుంచి నిశ్చేష్ట యైనది.

కా. వే: అటులనా? నీవు కవిత్వము నేర్చుకొను న్నట్లున్నది!

నా రా: ఆ అదృష్టము నాకు లేదు.

ఇంతలో ప్రభువు ఏనుగుపై నెక్కి బయలుదేరు చున్నారని వార్తవచ్చినది. అది విని కాటయవేముడు అప్పన పెద్దితో, “నేను తొందరగ నంతఃపురములకు బోయి దొడ్డాంబికకు జెప్పి యుద్ధోన్ముఖుండ నయ్యెదను. ఏలనో నా కుడికన్ను అదురుచున్నది.”

నా రా: అది మంచిది. మహామంత్రి వీరపత్నియగు దొడ్డాంబిక దీవనలొంది రణమేగుట మేలైన విషయము.

అప్ప. పె: అది సహజముగదా! తాను రణసింహము

గనుక నాయన తన యిల్లాలి దీవన బొందుట కల్యాణ కరము.

నా. రా: ఔను. ఆయనకు సంగ్రామ రంగ మనిన శూరానంద తరంగితరంగ మని స్పష్టపడుచున్నది.

అప్ప. పె: ప్రధాని యన్నట్లు నీకు గంగా ప్రవాహముగా కవిత్వమే వచ్చుచున్నది!

నా. రా: అయ్యా! అప్పనపెద్దిగారూ! నను గద్యైకటీ యానేఖలు నారాయణార్యః అనవలయును నాకు 'కవిత్వమే' వచ్చుచున్నదన్నారు. రణరంగమున నా యవసరము లేదా?

కాట. వే: ఏమి నీ యవసరము? నీ మాటలకు నీపై జాలియు గోపమును గూడ వచ్చుచున్నవి.

నా. రా: మహామంత్రి క్షమింపవలయును. విరామ కాలములయందు నృత్తగీత వాద్యములతో మీ సేనలను సంతోషపెట్టగల 'దేశి' నాట్యకత్తెలతో నెన్నో మారులు ధవళ ప్రబంధముల నాలపించితిని.

అప్ప పె: ఇప్పు డట్లు చేయుదువా?

నా. రా: అనవేమారెడ్డిగారి సేనతో మా నాట్యకత్తెలతో నెన్నోమారులు ధవళ ప్రబంధ బృందములతో ఎలమంచిలి వరకును బోయితిని. కాని, అప్పుడు నాకు చిన్నతనము.

అప్ప. పె: అయినచో బయలుదేరుము.

నా. రా: చిత్తము.

ఇట్లు సంభాషణ జరుగుచుండగ కాటయవేముడు

నిలువుటద్దము ముందు నిలిచి శిరస్త్రాణమును [illegible] చుకొని, పాదములకు నిండుబోళ్ళు [illegible] కొని ఖడ్గమును [illegible] మంచుకొని, మూడు [illegible] హస్తముల యందు కుదురుకరచి "అప్పసాని [illegible]" [illegible] తొందర తొందరగ [illegible] గిరుల [illegible] యెను.

ఒక్క వ్యూలలో [illegible] నిన్న [illegible] జేరుకొనిరి. సర్వసైన్య [illegible] యవేను [illegible] మం పాశ్చాత్య దళమును [illegible] గడములు నడిపించుచు [illegible] ఆయన [illegible] మధ్యమున నుండెను. [illegible] గిరి గజారూఢుడై [illegible] దేవి, నాహినికి వెనుక వరుస యందు [illegible] కాలయ నేము డేర్పాటు చేసెను.

అప్పటికొక [illegible] [illegible] హరిహర రాయలకు [illegible]. అభేద్య [illegible] కొండ కోట, [illegible] శూరుడు [illegible] [illegible] వలన హరిహర రాయలకు [illegible]. ఆ కొండవీటి రాజ్య మందలి యా కోట నెల్లయును [illegible] స్థానిక సేనలును, తద్దుర్గాధిపతియు ఘోర యుద్ధము చేసిరి. తిప్పయమంత్రి చోదితమైన సేనల ధాటికి [illegible] కొనలేక పోయెను. తిప్పయను [illegible] కొని దుర్గాధిపతి యుద్ధమున మరణించెను. హత శేష సైన్యము హరిహర రాయలకు లొంగి పోయెను. ఉపాయశాలియైన తిప్పయామాత్యుని గౌరవించి

కొండకోటలో తన కుటుంబముతో విడిది చేసిన హరిహర రాయలు లోం రత్నభాండాగారాధ్యక్షునకు "శ్రుతపర్వతి దుర్గ మహాప్రధాన రాజ్యాంధగజము" అను బిరుదు మొసగి గౌరవించెను.

ఇంతలో కొండవీటి సేనలు విన్నకోట పొలిమేరల వరకు వచ్చినట్లు తెలిసికొని తిప్పయ మంత్రి [illegible] ముతో నొక బలమును పంపెను.

విద్యానగర సేనలకును కొండవీటి సేనలకును ఘోరసంగ్రామము. కొండవీటి [illegible] నాయకులు [illegible] యుద్ధవిద్యా [illegible] నైనప్పటికి [illegible] సైన్య [illegible] మును వశీ [illegible] డెను. గెలిచిన హరిహరరాయలు [illegible] విన్నకొండ కోటలోని [illegible] తో కొండవీటి సేనను నెదిరించెను. తన సేనల కంటె నెదిరించు [illegible] అగుటచే సహితుడై వీరాగ్రణి యగు కాటయవేమునను, కుమారగిరి భూపతియు, అన్నపరెడ్డి మంత్రి సేనాపతియు, మిక్కిలి శౌర్యమును ప్రదర్శించిరి. అశ్వారూఢుడైన కాటయవేముడు శత్రుభటుల కుత్తుకల నరుకుచుండెను ఆయన ధాటి కెవరును దట్టుకొనలేకపోవుట గమనించి తిప్పయ మంత్రి రెండవ హరిహరరాయలతోడను, అన్నపరెడ్డి తోడను యుద్ధరంగ ముందు వైదొలగి మాటలాడి సంధి గావించుకొని [illegible] జేసెను. వారు పూర్వాపరములు చర్చించిరి. విద్యానగ రాధిపునకు ఒకవైపు బహమనీ సుల్తానులును, మరియొక వైపు రాచకొండ, దేవరకొండల పద్మనాయక వెలమ ప్రభువులును శత్రువులైరి. కొండవీటి వారితో గూడ నతడు

విరోధించినేని, హరిహరునకు శత్రువు లెక్కువై దానితో ఆత్మహానియు బెరుగును. హరిహరు డది తెలిసికొనెను.

కొండవీటి ప్రభువులకు రాచకొండ దేవరకొండల దొరలు శత్రుపక్షమువారు. బహామనీ సుల్తాను వారికి మిత్రుడు. అటు రెండు రాజ్యములను శత్రుపక్ష మగుటచేత నిప్పుడు విద్యానగరమువారితో గూడ స్పర్థించుట రాజనీతికి దూరమనియు, రాజ్యక్షేమము గాదనియు కాటయవేముడు గమనించెను.

హరిహరుని సేనలు యుద్ధమునకోడుట తథ్యమయ్యెను. తిప్పయు, అప్పనపెద్ది వారిద్దరును యుద్ధమధ్యమున వారి ప్రభువులతో సంప్రదించిరి. సంధిసూచకమైన ధర్మదార నూదించిరి. దానితో యుద్ధమాగెను.

ఆ సంధి ననుసరించి శ్రీశైలసీమ నంతను కొండవీటివారు రెండవ హరిహరున కిచ్చుటకును, దానికి బదులు కొండవీటి ప్రభువులకు తాము వారినుండి క్రొత్తగ దఖించిన త్రిపురాంతక సీమయును, పిస్నకొండ సీమయును తిరిగి ఇచ్చివేయుటకును నంగీకరించిరి. శత్రుదుర్లభుడైన కాటయవేమునితో ఖడ్గయుద్ధమున ఓటమినొందిన హరిహరు డాతని రణకౌశలమునకు మెచ్చుకొనినవా డగుటచే నతనికి తన కుమార్తెయగు హరిహరాంబిక నిచ్చి వివాహము జేయుదునని స్వయముగ తిప్పయకు జెప్పి పంపెను. కాటయవేముడు కుమారగిరితోడను అప్పనపెద్దితోడ నాలోచించుకొని దాని కంగీకరించెను. విద్యానగరమువారితో స్నేహబంధమునకుతోడు బాంధవ్యబంధ ముండుట రెడ్డిరాజ్యము

వారికను శ్రేయస్కరమని కాటయవేముడు భావించెను.

ఇట్లు విద్యానగరపతులకును, కొండవీటి రెడ్లకును రణబంధము పరిణయ బంధముగా పరిణమించినది.

నాలుగు

కాటయవేముడు, అప్పనపెద్దిని దీసికొని ఒక వేయి మంది యోధాంగ వీరులతో కళ్యాణమూర్తియై విద్యానగరమందు వైభవోపేతముగా హరిహరాంబను వివాహమాడి కొండవీటికి తిరిగివచ్చునప్పుడా హరిహరరాయలు అల్లునకు రెండువందల అరబ్బీ జాతి గుఱ్ఱములను, ఒక నూరు ఏనుగులను, వజ్రవైఢూర్య గోమేధిక పుష్యరాగము లనేకములను, చిత్రవిచిత్రాంబరములను, ఇరువది బారువుల బంగారమును, బహువజ్ర స్థాపితమైన పీఠితో, రత్నాలత్సరువుతో నొప్పారు నూత్న ఖడ్గమును, నవరత్నఖచితమై ప్రకాశించుచున్న డాలును గానుకబెట్టి ఒక వందమంది దాసదాసీ జనముతో దన కుమార్తె యగు హరిహరాంబ నత్తవారింటికి బంపెను.

కాటయవేముడు హరిహరాంబను వివాహమాడి, తిరిగి కొండవీడునకు వచ్చుచున్న వర్తమానము ముందు దెలియగనే కుమారగిరి ప్రభువు మల్లికాంబా సమేతుడై బంధువర్గముతో నా శూరశిఖామణి యగు ప్రధాని కెదురేగి సగౌరవముగా నాయనకును,హరిహరాంబకునుస్వాగతము నొసగి రాజధాని వీధులలో వచ్చుచుండగ పుర పురంధ్రీమణులు వారిపై యాచారప్రకారము లాజలను జల్లిరి.

ప్రదేశం వారి గృహముల ముందు నుంచి [illegible] లలో గంధాక్షతలతో, [illegible] స్నానీయము [illegible] గొజ్జంగి పూలను దెచ్చి [illegible]. ఆ ప్రాంగణము [illegible], వారి హారములను [illegible] లోనగినవి. పూలదండలు [illegible]

వారు [illegible] దేవిసేనతో [illegible] ప్రధాన [illegible] ముల కొక ప్రత్యేకత [illegible] దా [illegible] మేడ లలో ప్రవేశింపగనే [illegible] గుమ్మపట్టె [illegible] వర్ణాంబర వికసిత వదనారవిందయై వచ్చి [illegible] యజ్ఞసీమ [illegible] సాహసౌ [illegible] చేతులను బట్టుకొని [illegible] "[illegible] ఫలములు [illegible] నిచ్చితి" [illegible]. [illegible] సూచకముగ తల వంకించి నవ్వుచు "ఇది నీ ఆశీర్వాద ఫలము" ని బదులు చెప్పెను. అప్పుడు మువ్వురునూ కిలకిలారు నవ్వులు గా లోని కేగినప్పుడు శ్రీదేవి భూదేవులతో చంద్ర దేవుని బావ వైకుంఠములోని శృంగారహర్మ్యములలో ప్రవేశించినట్లున్నది.

ఒక ఏడాది గడచినది. మార్గశీర్ష పుష్యములను నిద్దఱు సౌందర్యదేవతలు దివినుండి భువికి దిగివచ్చి సర్వాభరణ భూషితలై, కాళ్ళబంగారు మువ్వలు కదిలించి మేలిమి వన్నెగల వరిచేల రంగస్థలాన మోహినీ నృత్యము సల్పుచున్నట్లయినది. అంతలో పూదోటలలో కందళిత కరవీర ముల మీదను, మాలతీ శామంతుల మీదను, మందార సింధూర పుష్పములమీదను జోడుతుమ్మెదలు అభినయించి

చంద్రకాంతములు ప్రకాశించుచున్నట్లున్నది. తారలు తారకలైన పుష్పకోటులు పైనను, పచ్చని పచ్చిబీరకు మొక్కలపైనను, జొన్నచేలమీదను, తోట పాలపిట్టలు సన్నగ వెలుగించి యెగిరినట్లున్నది. వెదురుగడల కొనకొని నిలచిన చెఱుకుగడల కొలాంమీద నిలచి రెండు పికిలి పిట్టలు ఈలలు వేసిన రవళి చెవులకు పండువుగా వెలువడినట్లుండెను.

కాలయవేమము తాను శయనించిన బూరుగుదూది పరుపుల మంచముమీది నిద్రనుండి హఠాత్తుగ లేచెను. ఇటు నటు జూచెను. ఆ గదిలోని తైలదీపపు చిఱుమొగ్గ కాంతిలో గోడలే కనుపించినవి. ఆ వంట దొరసానులు తీర్చిదిద్దిన సింగారములో తాను రెండు రూపములు గట్టుకొనిన ట్లగుపించిన స్త్రీమూర్తులుగాని, తుమ్మెదలుగాని, పాలపిట్టలుగాని పికిలిపిట్టలుగాని దృశ్యమానములు గానరావాయెను. కనులు నులుముకొని తన పడకపై నట్లే కూర్చుండి యాలోచించుచుండెను. ఆకసమున దూరముగ మిలమిలలాడుచున్న రెండు పెద్ద చుక్కలు తన గది తెరచియున్న ద్వారముగుండ కనబడెను. అతని మనమున కానందము గలిగినదిగాని యుప చైతన్యమున వచ్చిన స్వప్నము చైతన్యమున యదార్థముగా దోచనేని యెంత బాగుండు ననిపించినది. అతడట్లే కూర్చుండెను. ఇంతలో గడియారపు శాలలోని ఘటీయంత్రము మూడుగంటలైనట్లు సూచించు ఘంటా ఘణాత్కారము వినిపించినది

అప్పుడు శీఘ్రముగ నొక సేవకురాలువచ్చి 'స్వామీ!' యనెను. అతడామెవైపు జూచి 'ఏమి' యనెను. ఆమె

పట్టరాని యానందముతో "దొరా! హరిహరాంబాదే యందు తమకు కుమార్తె గలిగినది. తమకే శుభవా జెప్ప వచ్చితి" నని వెడలిపోయెను ఆ శుక్లపక్ష చతుర్ద తెల్లవారుఝామున ఆయన జీవితాయతనమున నొక చల్ల వెలుగుకిరణ మలముకొన్నది. అది క్రొత్త వెలుగు. ఆయన కా సంతోషములో మరల నిదుర రాలేదు. ఆయన చేతు లను నడ్డిపై వెనుక వేసికొని గదిలో నిటు నటు దిరుగు చుండెను.

ఒక గంట గడచినది. గడియారశాలనుండి ఐదు గంటలు వినబడినవి. ఆత డట్లే తిరుగుచుండెను. ఇంతలో నొక సేవకుడు వచ్చి తొందరగ "దొరా!" యని పిలచెను. ఆయన "యేమిరా!" యనెను. సేవకుడు మరల "దొరా! దొడ్డాంబికాదేవి ప్రసవించినారుట. మీకని...తల్లిగారు కబురంపిరి." అని తరంగితమైన సంతోషముతో తడబడుచు నీడ్పుగ బలికెను. ఆ శుక్లపక్ష చతుర్దశినా డాయన జీవితా లయమున మరియొక వెన్నెల వెలుగుల చువ్వ యొగ బ్రాకినది.

ఆయనకు నలుబది రెండేండ్లకే యపత్యములు గలిగిరి. పిల్లలు గలిగిరన్న సంతోషమే కాని ఇద్దఱును కుమార్తెలే యని ఆయన యనుకొనలేదు. ఇంతకాలమున కొక్కసారిగ తన యింట రెండు క్రొత్త వెలుగులు వెలసినవి. దానితో కాటయవేముడు పరమానందభరితు డయ్యెను.

ఆ పిల్లలిద్దఱకును జాతకర్మాదులు జరిపింపబడినవి. తెల్లవారు జామున శుభవార్తలను దెచ్చిన సేవకులిద్దఱను

బిలిపించి నాలుగేసి తులముల సువర్ణమిచ్చి పంపెను. తరువాత తమ సేవకులందరకును వస్త్రములను, బంగారు నాణెములను, తీయని తినుబండారములను బంచిపెట్టించెను.

తరువాత కొన్నాళ్ళకు పంచాంగ సంస్కర్తలును జ్యోతిశ్శాస్త్ర పండితులు, వైష్ణవాచార్యులునైన శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసులను, శ్రీమాన్ కందాళి అయ్యవార్లను రావించెను. వారిద్దరును, రాజపురోహితులును గురువులు నగుటచే శిశువులిద్దఱికిని జాతకములు వ్రాయవలసినదని కోరెను. వారప్పటికే సచివాగ్రణి చెప్పగనే జాతకములను తాళపత్రములపై ఘంటములతో విలిఖించి యుండుటచే, ఆయన యడుగగనే వారా జాతకపత్రికలను పైకిదీసిరి. శ్రీనివాసులు హరిహరరాయల పౌత్రి జాతకమును దశలు విదశలతో కట్టినవా డగుట సాంతము గణితమును వివరించుచు జాతకఫలముల నివేదించెను. అట్లే కందాళి అయ్యవారలుగూడ లెక్కలను జెప్పుచు, జన్మలగ్నాదుల వివరించి, యే గ్రహము లే ఇండ్లలోనుండి యే వీక్షణమును సూచించుచున్నవో విస్తరించి ప్రసంగించెను. కడకు వారిద్దరును ఆడపిల్ల లిద్దరు బంగారు తల్లు లనియు, సౌమ్యగంభీర ప్రవర్తనగలవా రగుదురనియు, విద్యావతులై నాయకులు నెలికలు నగు వారి కిల్లాండ్రయి, శాశ్వతకీర్తి నార్జింతురనియు, ఆ పిల్లల జాతక ప్రభావమువలన కాటయవేము డనేక రాజ్యములను జయి పవలసియున్న దనియు వక్కాణించిరి. ఇంతలో నచ్చటికి రాయనిబాచడు వచ్చుచు, "ఇదిమాత్రము నిజము. ఆడపిల్లలు కొందఱకు సిరులబ్బిం

తురు; కొందఱి కైశ్వర్యముతో బాటు విఖ్యాతిని దెత్తురు" అని నవ్వుచు కూర్చుండెను. వారందరును నవ్విరి.

"అయ్యా, గ్రహోత్తములారా! మన సచివాగ్రగణ్య సంతాన మిందేమి దెత్తురు?" అనెను.

శ్రీనివా: అయ్యా, శుక్ర కాగ్రహేక్ష! ఈ వీరు ఐశ్వర్యములతో బాటు, తల్లిదండ్రులకు పేరు, కీర్తియును దెత్తురు.

రాయ. శా: అట్లయిన సంతోషము. కొంతకాలము క్రితము నుండియు నాకీ జాతకములపై విసుగు పుట్టినది. శ్రీరామ దీక్షితుల వారు నా జాతకమును వ్రాసి పెట్టిరి. వారు గొప్ప పండితులు గదా! ఏమి చెప్పిరి! భవిష్యద్విషయములు రెండు, వారు చెప్పినట్లు జరుగలేదు. అది నా ప్రారబ్ధమనుకొంటిని.

శ్రీనివా: కావచ్చును.

కాట వే: (నవ్వి) చక్కగా బదులు పలికిరి.

కందాళ. అ: మానవుల జాతకము లెంత శ్రద్ధగ పరిశీలించి గుణించినను, విధి వైచిత్ర్యము లొక్కొక్కప్పుడు తడవ చిత్రముగ జాతకుని జీవితచర్యను మార్చవచ్చును. జనన కాలమును సరిగ జ్ఞాపక ముంచుకొనక పోవుటవలన గూడ కొన్ని ఫలితములు తప్పిపోవచ్చును.

కాట వే: ఇది నిజము కావలయును. రాయని బాచన శ్రీరామ దీక్షితుల వారికి తన పుట్టుక వేళను సరిగ జెప్పి యుండక పోవచ్చును; తానే యది మరచి యుండవచ్చును.

కందాళ. అ: మీ వంటి యున్న భాషా పండితుడును,

లేఖకుడును, మేధావియు తప్పు చెప్పునని కాదు గాని, ప్రామాదికము గావచ్చును.

రాయ బా: కావచ్చును. కొండవీటి రాజ్యమున రైతులు పత్తనములు నాటినది మొదలు లేఖుకొన్నల్లో పంట యింటికి వచ్చువఱకు వ్యవసాయమున నన్నియు సిద్ధాంతులు పెట్టిన ముహూర్తములను బట్టి జరుగును. నేత నేయువారు, కర్మకారులు, కమ్మరులు, కుండలు చేయువారు, బొమ్మల పరిశ్రమలవారు, నటీనటులు, శిల్పులు, స్వదేశ, విదేశ వర్తక వాణిజ్యములు నడుపువారు అందరును ప్రత్యేకముగ నుద్యమించి కార్యకలాపముల నిర్వర్తింపునప్పుడు జ్యోతిషికులచే ముహూర్తములు బెట్టించుకొని ప్రారంభములు కావి క్రమింతురు. పుట్టిన - ముహూర్తము, దానములు చేసిన, ముహూర్తము, శత్రువులపైకి దాడి వెడలుటకు, ముహూర్తము, చౌలోపనయనాదులకు ముహూర్తము - అన్నియు గురువుగారు పెట్టిన ముహూర్తముకే జరుగుచున్నవి. ఇది యంతయు జూడ జ్యోతిశ్శాస్త్రమే రాజ్యము చేయుచున్నట్లున్నది గాని, కొండవీటిలో రాజ్యశాసనము రాజ్యము చేయుచున్నట్లు లేదు.

శ్రీ. చ: మీరీనాడు మమ్ము నిందింపదలచినట్లున్నది.

కాట. వే: అతడు మిమ్ము కవ్వించుచున్నాడు

రాయ బా: ప్రధాన సచివులు నన్ను నమ్మవలయును. నేను చెప్పిన దంతయు జరుగుచుండుట లేదా?

కాట. వే: జరుగుచున్నది, కాని వారి శాస్త్రము రాజ్యము చేయుచున్నదని వారిని నీవు దప్పులు తెదా?

రాయ. బ: అయ్యా! లేదు స్వామీ, నేలగా నంటిని. శ్రీనివాసులును, అయ్యంగారియు, ఈ మాటలను బట్టించుకొనరు గదా యని యంటిని. వారు పండితులు; గౌరవనీయులు; ఆ శాస్త్రవిషయమున లోకబడ నగు నాకు కొంత అభిప్రాయభేదమున్న నుండవచ్చును.

కాట వే: శాస్త్రము మనుష్యుల అనుభవ పరిపాకముపై వేల యేండ్లుగా నగ్గుదేరిన సిద్ధాంతముల రాశి యని యొప్పుకొందురా?

రాయ. బా: ఒప్పుకొందును. కాని యవి దేశకాల పాత్రములను బట్టి ఒకే సన్నివేశము లో నొక పలె యనుభవమునకు దగిలిన వారల ఈ యనంతమైన కాలములో అట్టి సన్నివేశములతో నయితము వేఱు ఫలితములను గాని, విపరీత ఫలితములను గాని యొసంగవచ్చు నని నా అభిప్రాయము.

కాట. వే: సమకూడిన పరిస్థితులలో కొంతమార్పున్నగాని అట్లు జరుగదు. మన రాజ నీతిశాస్త్రము లున్నవి. అవి వేల యేండ్లుగా నున్నవి. కాలము క్రమించిన కొలది ప్రాచీన గ్రంథములలోని కొన్ని సిద్ధాంతముల పూర్వపక్షము చేసిన నూతన గ్రంథములు వెలువడుచున్నవి. ముద్రామాత్య, పంచతంత్ర, కామందక, శాలిహోత్ర, నీతిభూషణ, పురుషార్థసార, ధౌమ్యనీతి, ధృతరాష్ట్ర నీతి, మహాభారత, పద్మపురాణాదుల లోని రాజనీతి సిద్ధాంతముల నన్నిటిని చదివితిమిగదా! అందుత్తరోత్తరము వెలు

పడిన గ్రంథములలో పూర్వగ్రంథ సిద్ధాంతములకు కొంత కొంత భిన్నముగను, పూర్వపక్ష మొనర్చి క్రొత్త సిద్ధాంతములను ప్రతిపాదించుట మనకు తెలిసిన విషయము.

రాయ. శా: మీరు రాజనీతిశాస్త్ర విశారదులు. అది నే నెఱిగిన విషయము. కాని, కాలము పరిణామశీలము. దానితో ప్రజల ఊహలలో, విశ్వాసములలో, ప్రవర్తనలో మార్పు వచ్చును. దానితో సంఘనీతి, న్యాయములు, మారుచుండును గదా! అందుచే క్రొత్త సిద్ధాంతములు వచ్చును. శాస్త్రము పురోగమించును. ఎంచి చూడగ ఖగోళ శాస్త్రము పురోగమించుచున్నది గాని, యింతవఱకును దానిపై నాధారపడి పెరిగిన జాతక సిద్ధాంతములు చాలవరకు కల్లలై యున్నవని నా తలంపు.

కాట. వే: ఇతఃపూర్వ మున్న గ్రంథములపై బోధకముగా ఇతఃపరములైన గ్రంథముల యందు నూతన సిద్ధాంతము లున్నవి. శ్రీనివాసాచార్యుల యభిప్రాయ మేమో తెలియదు.

శ్రీ. చ: శ్రీ: తమరు చెప్పినట్లు పురోభివృద్ధికైన పరిణామము లున్నవి.

కాట. వే: ఇక నేటికీ చర్చ తేలదు. ఇంతటితో ఆపివేయుదము. ఈ విధముగ వారు సంభాషించిన వెనుక చక్రవర్తుల శ్రీనివాసులు, కందాళ అయ్యవారలు వెడలిపోయిరి.

రాయ. శా: స్వామీ! కుమారగిరి ప్రభువు మీకు పుత్రికలు గలుగుట విని మిక్కిలి సంతోషించినారు. మల్లి

కాంగా మహారాష్ట్ర అనేకమైన కానుకలను తీసికొని దొడ్డాంబికకును, హరిహరాంబికకును, బిడ్డలను చూచుటకు మీ యంతఃపురములకు వెళ్ళినట్లు చెప్పినారు.

కాట. వే: నేను నీకు చెప్పి వ్రాయించిన కుమార గిరి దానశాసనములను జెక్కించినావా?

రాయ. శా: ఆ పని నా గమనానికి ముందే క్రితమే పూర్తి చేసికొని. అన్నట్లు బిడ్డలకేమి పేర్లు పెట్టనెంచితిరి?

కాట. వే: మూడవ నాడు వచ్చి కొండవీటిలో నామకరణోత్సవము జరిపినట్లుగా ఆలోచించుచున్నాను.

రాయ. శా: ఇట్లు జరిపిన తరువాత మీరు నా కిదివరకే నిర్ణయించి యుందురు. చెప్పుడు.

కా. వే: నీ నమ్మకము నిజము. నాగిరి రిలో నేను సంగ్రహించితిని. హరిహరాయల పేరుకు హరిహరరాయలయు, దొడ్డాంబిక తనయకు అనితల్లి యనియు నామకరణము లొనర్చ దలచితిని

రా. శా: ఔను, బాగున్నది — మీ యూహ. మొదటి హరిహర రాయల పేరే మీ యిల్లాలికి పెట్టబడినది. మీరు మీ మామగారగు రెండవ హరిహర రాయల పేరు మీ కుమారునకు బెట్టుచున్నారు. నిజమే గదా?

కాట. వే: నిజము.

రా. శా: అన్నిటికంటె అని మొన నుండుటయే మీ కానంద దాయకము గనుక దొడ్డాంబిక కుమార్తెకు అనితల్లి యని పేరు పెట్టదలచితిరి గదా?

కాట. నేఁ నీవు చక్కఁగ గమనించితివి. ఇక నేను లోని కేగెదను.

అని కాటయవేముడు పీఠమునుండి లేచెను. రాయని భాచన్నయు ఆయన సెలవు గైకొని వెడలిపోయెను.

* * *

ఒక దినమున కొమరగిరి ప్రభువు, కాటయవేముడు, అప్పనపెద్ది సభాభవనమున కూర్చుండిరి.

గ్రామిక శాఖవా రందరును కుమారగిరి ప్రభువు దర్శనమునకు వచ్చి యుండిరి. వారు తండోపతండములుగ వచ్చి ముందుగా కాటయవేముని దర్శించి వారి కష్టనష్టములను గూర్చి నివేదించుకొనిరి. ఆయన వారి ననునయించి "మీరు ప్రభు దర్శనము చేయుడు. అచ్చటకు నేను వచ్చుచున్నా" నని ఉదయమే తన హర్మ్యములకు వచ్చిన వారికి జెప్పి పంపెను. గ్రామికులందరును ప్రధానియు, సర్వసేనానియు నైన కాటయ వేముడు, ప్రభువు దగ్గరకు వచ్చిన వెనుకనే రాజదర్శనమునకు వచ్చిరి. వారిలో పట్టలకులు ముందుండిరి. వారు జనపదముల యందలి గ్రామికు లందఱకును పై యధికారులు. వారి తరువాత ఆరెకులనబడు తలవరులు గుంపులు గుంపులుగా నిలచి యుండిరి. వారి వెనుక అచ్చు కావలివా రుండిరి. అచ్చు కావలి వారివెనుక వెలి కావలివారు నిలచియుండిరి. ఆ తరువాత బారికాపు లుండిరి. కొండవీటి రాజ రక్షకభట శాఖ యంతయు అప్పనపెద్ది మంత్రి పుంగవుని యధికారము క్రింద నున్నది. ఇన్ని తెఱగుల వారైన గ్రామికులు అంతకు ముందు రోజు అప్పన

పెద్దిని కలిసిరి. వారు చెప్పనెంచిన విషయములలో వారి జీతబత్తెముల విషయములే కాక, కొండవీటి రాజ్యపు సరిహద్దులలో నున్న ఈదుమ రాజ్యపు దండుగీంద్రశన సంబంధించిన సమస్య యుండుటచే ఆయనయే వారిని ప్రధాన మంత్రి దగ్గరకు బంపెను.

ప్రభువు యామిక శాఖలోని అన్ని విభాగముల వారును విడివిడిగా నిలచుట బరిశీలించెను. అందు పట్టలకులు మోకాళ్ళవఱకును బిగించియున్న కావిరంగు ధోవతులు గట్టి, అరచట్టను దొడుగుకొని, యెఱ్ఱతలపాగలు తలకుజుట్టి, చేత చిన్న బెత్తములను బట్టుకొని యుండిరి. అచ్చు కావలి వారు, తలవరులు కావిగోచులు తొడలంట గట్టుకొనిరి. గొంగళ్ళు మేన గప్పుకొనిరి. తెల్లతలపాగలు జుట్టిరి. పొడవైన బాణాకఱ్ఱలను నేల కానించి నిలచిరి. వెలి కావలివారు ఎఱ్ఱని బొచ్చు టోపీలు బెట్టుకొనిరి. అరచట్టలు దొడుగుకొనిరి. చేతులలోని పొడవైన యీటెలను నేల కానించి నిలచిరి. అడపా సిగము నాయకుని పెద్దకొడుకును, ముత్తరాచవాడైన చిప్పేటి బోడిలింగము నాయకు కొడుకును అన వేమారెడ్డి చివరి కాలములో రెండు రెండు దిక్కుల సీమలకు యామికాధికారులుగా నుండిరి; వారందరును ముందు నిలచి యుండిరి.

ప్రభువు వారి నందఱను బరిశీలించుచునే యుండెను.

అప్పన. పె: ఈ యామిక శాఖ వారందరును దమకేదో మనవిచేసికొనవలెనని వచ్చియున్నారు ప్రభూ!

అప్పుడు కుమారగిరి యప్పన పెద్దిని జూచి "వీరం

దఱు నొక్క-సారి వచ్చిరి. వారి మనవి యేమి?” యని కాటయవేముని వైపు జూచెను.

కాట. వే: ఈ శాఖ నప్పన పెద్దిగారు నిర్వహించు చున్నారు. వారి కష్టనష్టములను వారు తెలిసియుందురు. ఆయన దగ్గరనుండి వీఱందఱు నా కడకు వచ్చిరి. వారు మీ దర్శనమును గూడ గోరిరి. అట్లే రమ్మంటిని.

అప్ప. పె: ఇది కేవలము వారి కిచ్చు మేర చాలక పోవుట గాదు; తలారి కట్నములు చాలననియు గాదు! వీరందరును జనపదములలోని యాముకులు. ఇందు కొందరు మాత్రమే రాజ్యపు సరిహద్దులలోని రక్షకభటులు. మన రాజ్యపు పడమటి హద్దున కావలనున్న ఈరువ రాజ్యము లోని దొంగలు, దారి దోపిడీ దొంగలు రాత్రులు మన సరి హద్దు పల్లెలలో బడి వెలికావలివారికి దొరకకుండ తప్పించు కొని పోవుచున్నారట. వారు గొడ్లను తోలుకొని పోవు చున్నారు; గాదెలలోను, ఘరులయందును పల్లీయులు నిలువ యుంచుకొను ధాన్యములను దోచుకొని పోవుటయే కాక, ఊరూర రైతులనుండి మనము భూమి పన్నుగా పంటలో నారవ వంతు ధాన్యమును వసూలు చేసి నిలువయుంచెడు ప్రభుత్వ ధాన్యాగారములను గూడ కొల్లగొట్టుచున్నారట. మన సరిహద్దులలోని అడవులు, కొండల ప్రాంతమందును, చిన్న చిన్న వ్యాపారస్థులు కంచర గాడిదలపైనను, ఎను బోతుల పైనను సరకులమ్ముకొనుచు బోవుచుండ, వారిని గొట్టి వారి ‘పిరికె’ సంచుల నెత్తుకొని పోవుచున్నారట. ఇది యంతయు ప్రధానమంత్రికి జెప్పించితిని.

కుమా: ఓహో! ఇదియా విషయము. ఈరువ రాజులు దొంగలను కూడ శిక్షింపలేని స్థితి యందున్న ట్లున్నది. మనము వారికి బుద్ధి చెప్పినగాని, వారు చోరుల నదుపు చేయరు కాబోలు! ప్రధానమంత్రి యేమందురు?

కా. వే: అట్లు కాదు; ప్రభూ! వారు దొంగలను మన రాజ్యములోనికి పంపుచున్నారు. ఆ దొంగలను కఠినముగ శిక్షించినచో అనగా వచ్చిన వారి నెల్ల చేతులను, కాళ్ళను విఱిచినయెడల మనకు నిష్కంటకముగ నుండును. ఈరువ రాజులే ప్రేరేపించి పంపుచున్నట్లు దాఖలాలు దొరకువరకు నిట్లే చేయవలయును. అవి దొరకిన వెనుక మనము వారిని మర్దించు టొక పెద్ద పని కాబోదు.

కుమా: ప్రధానమంత్రి చెప్పినట్లు చేయించునది. అప్పన పెద్దిగా రేమందురు?

అప్ప. పె: అట్లు చేయుటకు వెలికావలి బలమును పెంచవలసియుండును.

కాట. వే: అట్లే చేయుదము. వెలికావలి వారిచే తీవ్ర చర్య జరిపించినచో నిది యదుపులోనికి వచ్చును.

కుమా: ఇది సమంజసముగ నున్నది.

అప్ప. పె: వారి 'మేర' ల విషయము?

కాట. వే: రాయని బాచని పిలిపించి యూహూర పల్లీయులు వారికి యేటేట కొలుచు ధాన్యములను పెంచున ట్లాజ్ఞా పత్రికల బంపుదము.

అప్ప. పె: (వారందరను జూచి) ఇప్పుడు ప్రభువులు చెప్పినది మీకు సంతృప్తికరముగ నున్నదా?

వారందరును మాటలాడకు
చుండిరి గాని ఒక్కడు
అడపా సింగమకొండడు, ప్రభూ! మా తండ్రి తాతల నుండియు మే మ[illegible]ము మీకు సేవకులము. మా తండ్రియు, ఈతని తండ్రియైన చిప్పేటి బోడిలింగమ నాయుడును దొరలకు చేసిన సేవకు సంతోషించి వారి తరువాత మాకును ఈ అధికార పదవులను దయచేసిరి. అందులకు కృతజ్ఞులము. మా యుద్యోగములు చిన్నవైనను బాధ్యతలు పెద్దవి. ఈ శాఖ రాజ్యమునందలి ప్రతి పల్లె యొక్క సువ్యవస్థితికి కారణమని తమకు వేఱే మనవి చేయనక్కర లేదు. అచ్చు కావలి వారైన తలవరులు, ముదాములు, బారికాండ్రును, వెలికావలి వారమైన పట్టెవాలు, మున్నగు మేమును ప్రభువుల కొఱకు మనవి చేయుదుము. మాకు ధాన్యరూపముగా రైతులిచ్చు 'మేర'ను పెంచుట కనుజ్ఞ నొసగినట్లే, తలారి కట్నములుగా నిచ్చు 'వర్తనము' లను కొంత పెంచగోరుచున్నాము. ఇక మీ దయ.

మా కష్టము మీకు తెలియనది కాదు, మాలో అచ్చుకావలివారూర దొంగల భయములేకుండ రాత్రులు కాగడలు వేసికొని తిరిగియు, పగలు ఇతర గ్రామముల నుండి వచ్చు క్రొత్తవారిని కనిపెట్టి యుండియు, పల్లెలలో నన్యాయపరులను బట్టి తెచ్చి రచ్చబండదగ్గర న్యాయ విచారణ జరిపించియు, దొంగ సొమ్ము దొరకని యెడల మేమే దాని నిచ్చుకొనవలసియు నున్నది గదా! ఆ యా గ్రామము

లకు వచ్చిన క్రొత్తవారు నమ్మదగినవారు కానిచో వారి దగ్గర కొన్ని నిమ్మలను మున్దే యూరికి రక్షగా దీసికొని కూడ నుంచు చున్నాము. వారు మంచిగ నా యూరనుండి వెళ్ళునప్పుడది వారికి తిరిగి యిచ్చివేయుచున్నాము. ఊరు చుట్టు నున్న గోడల లోపల నున్న పొలములనే కాక, ఆ యూరికి సంబంధించిన వెలిపొలములను గూడ రాత్రింబవళ్ళు కావలి కాచి రక్షణ జరుపుచున్నాము. ప్రధానమంత్రి చెప్పి నట్లు వెలికావలి వారి సంఖ్యను పెంచుట దేశమునకు క్షేమ కరము. వెలికావలి యుద్యోగులు రెండు మూడు సీమలలో గూడ తిరిగి ప్రజారక్షణము జరుపుచున్నాము. వేగుల వారితో గూడ వెలికావలివారము గూడ ఇతర రాజ్యముల విషయములను, మనకేమైన వ్యతిరేకము లితర రాజ్యము లలో తలపెట్టబడినచో నవియు నెప్పటికప్పుడు అప్పనపెద్ది మంత్రిపుంగవులకు తెలియజేయుచున్నాము. ప్రభువుల నమ్ము కటాక్షింప గోరెదము.

కాటయవేముడు నప్పనపెద్దితో నేదియో మాట్లాడి ప్రభువుతో జెప్పెను.

కుమా: మీకు ఏడాదికి ఆరు టంకముల గరిష్ఠ ప్రమాణమునుండి మీ యుద్యోగ తరగతులనుబట్టి రెండు టంకముల కనిష్ఠ ప్రమాణము వరకును 'వర్తనములు' పెంచు నట్లాజ్ఞాపించెదను. సరియేనా?

వారందరు నొక్కమారు సంతోషించినట్లు "చిత్తము, చిత్తము" నుచు వంగి వంగి దండములు పెట్టుచు పోయిరి.

అప్ప. పె: ప్రభూ మీ రిట్లు కటాక్షించుటచే వారు

మిక్కిలి శ్రద్ధాళువులై రాజ్య సుస్థితికి పాటుపడుదురు. నీతియు, న్యాయమును రాజ్యమున నెలవు కొనియుండుటకే యామిక శాఖ పటిష్టముగను, ఆత్మతృప్తి గలదిగను నుండవలయును.

కాట. వే: మఱి మీరే యీ నిర్ణయము జేయవచ్చును గదా! ఏల జేయలేదు?

అప్ప. పె: ప్రభువును, ప్రధాన సచివులును ఈరువ రాజ్యము మనపై యుద్ధమింప జేసిన నాప్యమును దెలిసికొనవలయుట నొకటది; 'మేర' యును, 'వర్తనములు' ను ప్రభువులు శాసించినగాని ప్రజలు పెంచరనుకొనుట, రెండవ కారణము.

కుమా: అప్పనపెద్దిగారి తెలివి సాధారణమైనది కాదు. (అని నవ్వెను)

కాట. వే: తనపై బాధ్యత లేకుండ జేసికొన్నారు!

కాటయవేముడు రాయుని బాచనికి కబురుపెట్టెను. ఆయన కాగితాలను, గలమును దీసికొనివచ్చెను. ప్రధాని, యామికశాఖ వారిని ప్రభువు దయదలచి యనుమతించిన విధమున నాజ్ఞాపత్రమును దాను జెప్పెను. రాయనిబాచడు తన సుందరమైన వ్రాల నది వ్రాసెను. అప్పనపెద్ది దానిని మరల చదివించెను. ప్రభువుచే చేవ్రాలు చేయించి, రాజముద్ర వేసి, తానుగూడ సంతకము జేసి వాని ప్రతులు తీయించు నట్లేర్పాటు జేసి పంపెను.

కుమా: మనము శుక్రనీతి సారము ననుసరించి కదా, యీ శాఖను నిర్వహించుట.

కాట. వే: విజ్ఞానేశ్వరీయము, శుక్రనీతి, గౌతమ ధర్మ సూత్రములు మూడింటిని సమన్వయము జేసిన పద్ధతిలో ఈ యామిక శాఖ ప్రోలయ వేమారెడ్డిగారి కాలమునుండియు మన రాజ్యమున నడచుచున్నది

కుమా: ఔను. అప్పన పెద్దిగారు మూడు స్మృతులును కరతలామలకములు.

కాట. అందుచేతనే యిది వారి కప్పగించితిని.

ఇంతలో అప్పనపెద్ది తన కచేరికి పోయెను.

కుమా: అన్నట్లు మరచితిని. నేను సుందర ప్రాసాదములను గొన్నిటిని నిర్మింపవలయునని కుతూహల పడుచున్నాను.

కాట. వే: దాని విషయమై మీరు లోగడ కూడ బలుకరించి యున్నారు. నేను మరచితిని.

కుమా: బావా! సుందర భవనములను గట్టించి తీయ మామిడి తోటలను పెంచి కొండవీటిని నందనోద్యానములతో గూడిన స్వర్గముగా మార్చవలెనని కలలు గనుచున్నాను.

కాట. వే: (నవ్వుచు) అప్పుడు మీరు భూలోక దేవేంద్రులు. మీ యాలోచన లెప్పుడును రమణీయ కళా సీమాభిరామములు.

కుమా: ఔను. లలిత కళాభినవేశముగాని, ఆ కళలను ఆస్వాదించు రసజ్ఞతగాని లేని జీవితము ఎంత గొప్పదైనను ఎడారుల దారుల నొంటరిగ పయనించుటే యగును.

కాట. వే: మీ భోగేచ్ఛకును, సుకుమార భావ సంపదకును లోలోన ఆనందించుచు, అన్నియు దాని కనుగుణముగనే నడపుచుంటిని గదా!

కుమా: అంగాలను మిమ్మెంతయో అభినందించు చున్నాను. మీరు నాకొక కోరికగూడ తీర్చవలయును.

కాట. వే: అప్పనపెద్దిగారు ఆర్థికశాఖ యందున్న కవిలె సంప్రతులకును, సంప్రతులకును గబురుపంపి రప్పించు కొని ఆదాయ వ్యయములను దేల్చవలయును. ఆ తరువాత మూలకోశమునుండి బంగారమును దీసికొను నవసరము రానిచో, తొందరలో ముందు మీరే భవనము గట్టించు మందురో అది యొక్కటి నిర్మింపజేయుదును. తరువాత ఆర్థిక పరిస్థితులనుబట్టి మిగిలినవి వెంట వెంటనే పూర్తి చేయింతును.

కుమా: అట్లయిన ముందొక దేవతాయతనము నిర్మింపవలెను. ఆ కట్టడ మాశ్చర్యకరముగ నుండవల యును దాని కొకే స్తంభముండవలయును. నవరత్నములను గోడలయందు లతలుగా, పుష్పములుగా తాపించవలయును. గోడలమీద వ్రేపల్లె వాడయందును, యమునా నదీ సైకత ముల యందును, బృందావనమునను, గోవిందానంద లీలా విలాసముల చిత్రములు చిత్రింపవలెను. నేను వ్రాయు చున్న నాట్యశాస్త్రానుగుణముగా, లకుమాదేవివలె సౌందర్య సంపన్నలైన గోపిక లనేక భంగిమలలో నాట్యము సల్పు చున్నట్లు రంగు రంగుల బొమ్మలు వ్రాయించవలెను. కలశములా దేవతాయతనము పై భాగమున మేలిమి బంగా రముతో చేయబడినవై సూర్యకాంతిలో దగద్ధగలాడ వలయును. అందు ఆదిలక్ష్మి కామేశ్వరీదేవిని, సర్వలోక మాతను సౌందర్యావధి యనదగు విగ్రహమును ప్రతిష్ఠించి,

నేను పూజించువాడు మన రాజ్యమునందన్ని రాష్ట్రాలనుండి వచ్చిన నర్తకీమణులు నాట్యము సేయవలెను; అప్పటి మధురగానము పరాకోటి నందుకొనవలయును. ఆలయోపరి భాగమున మకర తోరణము సుందరముగ రచింపవలెను. అది అన్ని దేవాలయముల వంటిది కాకూడదు. అది ముందు నిర్మింపుడు.

కా. వే: అబ్బ! ఏమి సుందరముగ నూహించిరి. సముద్రములోతు కనుగొనుట సాధ్యమగునేమో కాని, కళామూర్తులైన మీ భావనా సాగరగర్భమును కనుగొనుట కష్టము.

కుమా: బావా! మీరు పండితులు; రసజ్ఞులు. అందుచేతనే కాళిదాసు నంత తలచి చూచుచున్నారు. అన్నా, మరియొకవైపు జూచిన రణశూరులు; అజయ్య పరాక్రములు; స్వదేశ విదేశ రాజ్యతంత్ర కషణాయిత బుద్ధులు, నా భావనా సౌందర్యము లోతు మీరే తెలిసికొనగలరు; ఇది అన్యుల అనుభూతికి గూడ నందదు; ఇది నిజము.

కాట. వే: నా యందలి ప్రేమాతిశయముచే ప్రభువు లట్లనుచున్నారు.

కుమా: నేను నిజమని నమ్మినదానినే వచించుచున్నాను.

కాట. వే: అట్లయిన ధన్యుడను

కుమా: అట్టి ఆలయమున నేను అమ్మవారిని పూజింప వలయును.

కాట. వే: మీరు వర్ణించునటువంటి విశిష్ట దేవతాయతనము ఆగమశాస్త్రములలో గాని, మరి ఎందైనగాని దొరకునేమో చూడవలయును. నా కాగమశాస్త్ర

మును, వాస్తు శాస్త్రమును దెలియవు. అప్పనపెద్దిగారి కా రెండు శాస్త్రములును గరతలామలకములు. సేవకు లెవరు న్నారురా?

సేవ: చిత్తము ప్రభూ!

కాట. వే: అప్పనపెద్దిగారిని ప్రభువు ఉరల చూడ కోరుచున్నారని చెప్పుము.

సేవ: చిత్తము.

ఆ సేవకుడు పోయి అప్పనపెద్దిని తొందరగ దీసికొని వచ్చెను.

కాట. వే: అయ్యా! మన మొక విచిత్రమయిన ఆలయమునుగట్టింపవలయును ఇది ప్రభువుకోరిక ఒకటి, ఆర్థికమైన పరిస్థితి అనుకూలించు నేమో కపిలె సన్ప్రహితులతో మీరు మాటలాడి చెప్పవలయును. రెండు, దేవాలయముల కట్టడములలో ఏది విచిత్రమైనదో సవిస్తరముగ జెప్పుడు.

అప్ప. పె: చిత్తము ప్రభూ, దేవాలయము గట్టవచ్చును. దానిని గూర్చి భవిష్య పురాణము, అగ్నిపురాణము, గరుడ పురాణములం దున్నది. మీరు చిత్రమైన దేవతా నిలయము గావలయునన్నారు అట్టి దొకటి కలదు; దాని పేరు గృహరాజసౌధ మందురు. అది ఐదు విధములుగా నున్నది అది వాని రూపమునుబట్టి యుండును.

(1) వైరాజము (2) పుష్పకము (3) కైలాసము (4) మలికము (5) త్రివిష్టపము. ఇందు మొదటి వైఖరి కట్టడము దీర్ఘ చతురస్రము. ఇందు రెండవది మొదటి దానిని పోలియుండును; మూడవది వర్తులముగను, ఐదవది అ

భుజి వలె నుండును. నాలుగవ పద్ధతి కట్టడము వృత్తఖండ ములు సముచ్ఛయముగ నుండును. ఈ పైని చెప్పిన ఐదు తరగతుల దేవాలయ నిర్మాణ స్వరూపములు యందు మరల నొక్కొక్కటి తొమ్మిది విధములుగ నుండును. అందుచే ఈ కట్టడముల స్వరూపములు నలుబది యైదు విధములుగా నున్నవి. ముందు చెప్పిన ఐదు ప్రధాన విభాగములందును రెండవ దానిపేరు పుష్పకము గదా! ఆ విభాగమందలి తొమ్మిది రకముల కట్టడములు. (1) వలభి (2) గృహరాజ (3) శాలాగృహ (4) మందిర (5) విశాల (6) బ్రహ్మమందిర (7) ప్రభవి (8) శిబిర వేశ్మము లు.

అందుచేత పుష్పక శాఖలో నిది గృహరాజ సౌధ స్వరూపము; ఇది మిక్కిలి శ్రేష్ఠము; అతి సుందరము, విచిత్రము నగును.

కుమా: బాగున్నది. అప్పన పెద్దిగారి చదువంతయు నా కిప్పుడు ముఖస్థమనిపించినది.

కాట. వే: ఆయన ధారణాశక్తియు, విషయ వివరణ శీలమును అన్య దుర్లభములు. అందు చేతనే ఆయన యువకులకు అతిలఘువుగా తోచునది. భోజనమనియు, అతి కష్టముగా తోచునది చదువనియు చెప్పుచుందురు.

కుమా: ఈ సిద్ధాంతము బాగున్నది. (అని ఆగి) ... మనము గృహరాజ సౌధమును నిర్మింప వలయును. బావా, ధనము మీరు తేల్చ వలయును.

కాట. వే: అది కూడ వారే చెప్పవలయును. (అని అప్పనపెద్ది వైపు చూచెను)

అప్ప. పె: ఏమి చెప్పమందురు? (ఆగి) కవిలెసం ప్రతు లిప్పుడే ఆయవ్యయముల దస్తరములను దెచ్చి విని పించి పోయిరి. నిరంతరమైన కోశమున ఇప్పుడు మాత్రము ధనము పుష్కలముగ నున్నది. మరల యుద్ధములు వచ్చి నచో చెప్పలేము.

కాట. వే: మూలకోశమును ముట్టకుండ నిర్మాణములు చేయగల మన్నమాట. ఐనను, రెండు కట్టడములు చేపట్ట వచ్చును. అందు మొదటిది గృహరాజ ప్రాసాదము.

కుమా: ఔను. అది కట్ట వలయును. దానికి ముందు కొలను త్రవ్వించవలయును. అది నిత్యము జల పూర్ణమయి ఉండవలయును. ప్రొద్దు పొడుపు వేళ లందు శతకోటి పద్మములు వికసించవలెను. ఆ కొలనుపై నుండి వచ్చు పిల్ల తెమ్మెరలు ఆ పద్మ కేసరపరాగ సంభాంవహములై ఆ సౌధము ముఖద్వారము నుండియు, జాలకము ల నుండియు అమ్మవారి పవిత్ర పాద తలమును స్పృశింప వలయును; స్తనోపరిభాగమున కలంకారము గావలయు; నాసాపుటముల దగ్గర వాసింప వలయును. అప్పుడా తల్లికి పూజచేసి నేను భాసింపవలయును.

కాట. వే: (ఆశ్చర్యముగ చూచి) ప్రభువు వర్ణించి తన్మయత నొందుచున్నారు.

కుమా: అది యట్లే యుండును. ఔను గాని, ఒంటి స్తంభమునకు పెద్ద దూలము నెచ్చటనుండి తెత్తుము? మన కిది యొక చిక్కు.

అప్ప. పె: ప్రభూ! ఇందేమియును చిక్కలేదు. నాలూరు గ్రామమందు దేవాలయ మున్నది. దాని ప్రక్క నొక బహు బల వృక్ష మున్నది. అది యేమను శాల వృక్షము లంత యెత్తుగా నెదిగినది; ఆరు మోకుల వెడల్పు గలది. అది తెప్పించిన హో గృహరాజ సౌధమునకు ఒంటి స్తంభము యేర్పడును.

కాట. వే: అప్పనపెద్దీ! మీ బుద్ధి నైశిత్యము కొని యాడదగినది. ఆ తుమ్మ చెట్టునుకొట్టి తెప్పించుట కేర్పాటు చేసి సౌధ నిర్మాణమున కన్నియు సిద్ధము చేయుడు.

అనునంతలో ఉత్సాహియై కుమారగిరి కాటయ వేముని, అప్పన పెద్దిని బంపివేసి తన మేడలకు బోయెను.

అయిదు

ఈఱువ వంశీయులైన రాజులు తెలుగుచోళులు. వారు తెలుగుదేశమున అనేక సీమలలో రాజ్యమేలిరి. సింహపురి, కడప, కందనవోలు సీమలలో వారి వంశీయులు పూర్వమునుండియు బరిపాలించుచుండిరి. ఆ వంశమువారిలో మఱియొక శాఖ తెలంగాణము నందలి మంథెన ప్రాంతమును, గోదావరి దాటిన తరువాత నున్న పెదకొండాపురమును, గోదావరి నదికి దిగువ మన్నె ప్రాంతమును, పోలవరమును అచ్చటనుండి నిరవద్యప్రోలు సీమయు విశివిడిగ పాలించిరి. వీరు సూర్యవంశజులైన క్షత్రియులు. మిక్కిలి పరాక్రమ వంతులు. వీరి రాజధాని గోదావరి నదికి పశ్చిమమున నున్న కామవరపుకోట. ఈ వంశమందు నల్లభీముడని

ప్రసిద్ధి కెక్కిన రాజు ప్రథముగణ్యుడు. ఆయన తరువాత నైదవతరమువాడు భక్తిరాజు. ఈతడు మహావీరుడై గోదావరి దిగువనున్న కోన, పానారసీమల జలదుర్గము లన్నింటిని జయించెను. అతనికి కామరాజని అసలు పేరు అతడు గొప్ప శివభక్తుడగుటచే నాతనికి భక్తిరాజని ప్రఖ్యాత నామము కలిగినది. అతడొకప్పుడు అనవోత భూపాలునిగూడ భరణిపురమునొద్ద మార్గాని జయించినవాడు. ఆయన కిద్దరు రాణులు. పెద్దరాణి యందు భీమదేవుడును, అన్నమాంబయను రెండవరాణి యందు అన్నదేవచోడుడును జన్మించిరి. భీమదేవునకు అనవేమభూపాలుడు తన కుమార్తెనిచ్చి వివాహము చేసెను. భక్తిరాజు ఆయన మరణమునకు ముందే నిరవద్యప్రోలు రాజ్యమును భీమదేవున కిచ్చెను. కామవరపు కోట మొదలు గోదావరి కెగువనున్న పెదకొండాపురము వరకును గల సీమను అన్నదేవచోడున కొసగెను. ఒకప్పుడు అన్నదేవచోడు డత్యాశపరుడగుటచే అన్నతో విరోధించి ఆయన పాలించు నిరవద్యప్రోలు రాజ్యము నాక్రమించుకొని అతనిని పదభ్రష్టుని చేసెను. కోన, పానారసీమలలోని హాయహాయులు మున్నగు క్షత్రియరాజులు అన్నదేవచోడుని రాణియగు అన్నమాంబకు సన్నిహిత బంధువులగుటచే వారతనికి సహాయము చేయరైరి. అనవేమారెడ్డి యల్లుడైన భీమదేవుడు చేయునది లేక, భార్యాసమేతుడై కొండవీటికి బోయెను తన యల్లుని పదవీచ్యుతుని జేసిన అన్నదేవచోడునిపై అలిగి అప్పటి యువవీరులలో పరాక్రమశాలియగు కాటయవేముని పెద్దసైన్యముతో నిరవద్య పురమునకు

బంపెను. కాటయవేముడా యుద్ధములో అన్నదేవచోడు నోడించి భీమదేవుని రాజ్య సింహాసనము నెక్కించుటయే గాక, బహు దుర్గమారణ్యములతోడను పర్వతములతోడను నిండిన గోదావరి కెగువసీమల కాతని తరిమెను.

అన్నదేవచోడుడు తానోడిపోయిన దానికంటె, పలాయనుడగుచు పడిన కష్టము లింతింతయనరానివి. అందుచేత నతడు సమయమునకు వేచుకొని యుండెను కందనవోలు ప్రాంతము నేలు ఈయువరాజులు తనకు బంధువులగుటచే వారిని పురికొల్పి యిప్పుడు కొండవీటి రాజ్యమును గల్లోల పఱచ వలెనని యత్నించుచుండెను. కొండవీటి రాజ్యపు పడమటి సరిహద్దులలో దోపిడి దొంగల నచ్చటి యేలిన రాజు అన్నదేవచోడుని ప్రోద్బలము వలననే దోపిడిచేయ బంపుచుండెను. అంతియ కాదు. చందవోలు ప్రభువైన పెదకోమటి వేమునికడకేగి, తన్ను కాటయవేముడు రాజ్య భ్రష్టునిజేసి తన రాజధానియగు కామవరపుకోటను, మఱి కొన్ని ప్రాంతములను గూడ భీమదేవుని రాజ్యములో గలిపి వేసినట్లు చెప్పి, యాతని యండను సంపాదించుకో గలిగెను. పెదకోమటి వేముడు గొప్ప వీరుడును, పౌరుషశాలియు నగు అన్నదేవచోడుని తనకు మంచి స్నేహితునిగా భావించి తానును కాటయవేముని గర్వమణచి, కుమారగిరిని నిర్జించి, కొండవీటి రాజ్యసింహాసన మధిష్ఠించుట కతని తోడుండుట మంచిదనుకొనెను రాజ్యము పోగొట్టుకొని దేశదేశములు తిరుగుచున్న అన్నదేవచోడునకు కావలసినంత ధనమిచ్చియు, సైనికులకు గావలసిన గుఱ్ఱములిచ్చియు "కొంతవారు

బట్టు" మని చెప్పి పంపెను. అన్నదేవచోడు డతని యాదరణకు సంతోషించియు, దనకు దృష్టి లేకపోవుటచే రాచకొండ దేవరకొండ పద్మనాయక వెలమ ప్రభువులను గూడ కలిసికొని వారి సహాయ మర్థించెను. వారు "సత్పురుషుడును తమకు మిత్రుడైన కుమారగిరి రాజ్యమేలుచుండగను, రాజనీతిని ప్రకటించి తమతో స్నేహించుచున్న కాటయవేముడు ప్రధానిగ నున్నంత కాలమును దా మతనికి సహాయమొనర్పలే" మని స్పష్టముగ జెప్పివేసిరి. అతడు చేయునదిలేక నిరుత్సాహియై కందనవోలు ప్రాంతము నేలు తమ బంధువులను గలిసినప్పుడు వా రతనితో విద్యానగర ప్రభువైన రెండవ హరిహరరాయల కూతు డల్లుడగుటచే ప్రస్తుతము కాటయవేముని మన మేమియు జేయలేమని వారు గట్టిగ చెప్పిన మీదట త్రిపురాంతకమునకు బోయి యచ్చటి శివదేవుని దర్శించుకొని తిరుగు ప్రయాణముచేసి తన మూలస్థానమగు పెదకొండాపురమున కేగెను.

ఒకనాడు వేగులవారు వచ్చి అన్నదేవచోడుడు తన వంశపు బంధువర్గమును గలిసికొని, తరువాత త్రిపురాంతక దేవుని దర్శించి తిరిగి గోదావరి యెగువ సీమ కేగినట్లు కాటయవేమునకు నివేదించిరి. యామికశాఖవారు దోపిడి దొంగల దుండగములను దనకు జెప్పినప్పుడు తా ననుమానించినదే యదార్థమని తలచెను. అప్పటికి రాజధానికి రాజకార్యములపై వచ్చిన వెలుగోటి రాయపనాయకుని బిలిపించి, "దుండగులగు చోరులను మన రాజ్యముపై బంపినచో కందనవోలునున్న ఈఱువ వంశీయులకు రాజ్యము నిలువదని

తన మాటలుగా జెప్పిన” మ్మని రాయబారి నంపెను.

దానికంగీకరించి రాయపనాయకుడు గండగోలికేగెను. వారసత్వ సంబంధమైన సభయందు రాయపనాయకుడు తాను బాహాటముగా పెదకోమటి వేముని పక్షమూని యుండుటచే, దన్ను పరీక్షింపనెంచియే కాటయవేముడు తన్ను రాయబారిగ బంపుచున్నాడని గ్రహించెను. ఐనను, తన స్వామిభక్తి నిప్పుడు చాటదలచి కూడ దాని కాత డంగీకరించెను.

* * *

ఒకనాటి మధ్యాహ్నసమయమున దొడ్డాంబిక తన యంతఃపురమున పులిజూద మాడుచుండెను. ఆమె కా యాటయనిని మిక్కిలి మక్కువ. అందుచే తీరిక వేళలందు తనతో తుల్యమైన ప్రజ్ఞకల చంద్రకాంతియను వేశ్యాంగనను బిలిపించుకొనును. చంద్రకాంతి ఆమెతో పులిజూద మాడు స్నేహితురాలే కాదు. ఆమె కొండవీట గొప్పగాయనీమణి. ప్రతి శుక్రవారమును దొడ్డాంబిక వరలక్ష్మిదేవిని పూజించు టాచారము. ప్రధాని యిల్లాలు పూజ ముగించిన వెనుక ప్రతి శుక్రవారమును చంద్రకాంతి గజ్జెకట్టి యమ్మవారి ముందు నాట్యముచేయు టాచారము. దొడ్డాంబిక ఆమెను సంవత్సరమున కొకసారి మదనపూర్ణిమనాడు పట్టుసెల్లాలు, రత్నములు, ముక్తాఫలములు, సుగంధద్రవ్యముల నొసగి సత్కరించును. శుక్రవారములయందే కాక వైష్ణవ పర్వ దినములయందును దన హర్మ్యమున నామెచే నాట్యప్రదర్శ నములు జరిపించును. ఆ నాట్యములను దిలకించుటకు వారి

హారాంబ మల్లికాంబ మొదలగు అంతఃపుర కాంత లందఱును వత్తురు. కాటయవేమునకు సంస్కృత సాహిత్యమనిన ఎంత యిష్టమో ఆమెకు నాట్యసంగీతములనిన అంత యిష్టము.

పులిజూదము చాల పట్టుదలగా ఆడుచున్నారు. దొడ్డాంబికి ఈ పర్యాయము పులులు మూడింటిని నెఱపు చున్నది. చంద్రకాంతి మేకలపక్షము. వర్తులాకారముగ నున్న గుడి యను కొండమీదనుండి ఒక్కపులి ముందు గడు లను పొలములోనికి దిగినది. పదిహేను మేకలును చురుకై నవి. చంద్రకాంతి మేకలను పులులు చంపుటకు వీలులేకుండ కదలించుచున్నది. దొడ్డాంబిక క్రమబద్ధముగ మేకలను జంపుటకై పులులను ఒడుపుగా, భీకరముగా నడుపు చున్నది. ముందొక్క పులి కొంతసేపటికొక మేకను జంపెను. వెంటనే రెండవపులి యుద్యమించి మఱియొక మేకను జంపెను. దొడ్డాంబిక కుత్సాహ మధికమయ్యెను. చంద్ర కాంతి పొలములో నున్న రెండు పులులను దన మేకలచే చుట్టుముట్టి కదలకుండజేసి కొండమీదనున్న మూడవపులిని గూడ దొడ్డాంబిక చంపునట్లు జేయవలెనని చంద్రకాంతి యాలోచనలతో సతమతమగుచు జాగ్రత్తగ మేకలను నడపు చున్నది. చంద్రకాంతి, కడకు ఒక్కపులిని దిగ్బంధము చేసినది. దొడ్డాంబిక ఆలోచన తీవ్రమైనది. ఆమె రెండవ పులిని కట్టివేయు యత్నములో దిగ్బంధమైన పులికెదుర నున్న మేకను కదిపినది. దానితో అచ్చటి పులి మరొక్క మేకను జంపినది. రెండవపులి విజృంభించి యింక నొక్క మేకను హతమార్చెను. ఇక చంద్రకాంతికి ఆ రెండు

పులులను గట్టివేయుట కుదరలేదు. అట్టి సమయమున కిక కొండమీద నున్న పులి నెట్లు పొలములోనికి దిగునట్లు చేయ గలదు? అది యిక సాధ్యపడదు. రాజువలె ఆ పులి అచ్చట నే యున్నది. పొలములలో నున్న రెండు పులులను అంకినప్పుడెల్ల అంకిలి తీకుండు మేకలను వరుసగా కసిమ సంగుచుండెను. ఇక చంద్రకాంతి ఎంత తెలివి నుపయోగించి మేకలు పులుల కందకుండ జేయ యత్నించినను పులులు విజృంభించి మేకలను జంపివేయుచుండెను. వారిద్దఱును పరస్పర విజిగీషువులై నిశితాలోచనలో పులులను మేకలను నడుపుచుండ కాటయవేముని మేడలనుండి యొక పరిచారిక వచ్చి "అమ్మా! ప్రధాని మిమ్ము జూడవచ్చుచున్నామని చెప్పుమనిరి" అనెను. అది దొడ్డాంబిక వినలేదు. చంద్రకాంతి యా మాటలు విని యూరకుండెను. ఇంతలో దొడ్డాంబిక ఒక్క మేకను జంపి, "నే నొక గడ్డు మేకను జంపితి" నని యుత్సాహముతో బిగ్గరగా బలికెను. చంద్రకాంతి నివ్వెరబోయెను. తా నాట ఓడిపోయి, "మీరు మేకలను జంపుదురు. మీ స్వామి యట్లే శత్రువులను జంపును. మీరు వినలేదు. ఆ పరిచారిక ప్రధానమంత్రి మీకడకు రాగోరుచున్నారని చెప్పుచున్నది" అని ఆట దగ్గరనుండి లేచెను. "ఆ! సరే రావచ్చునని చెప్పుము" అని దొడ్డాంబిక పనికత్తెను పంపివేసెను. చంద్రకాంతి యామె సెలవు గైకొని వెడలిపోయినది.

దొడ్డాంబిక తొందరగ చెలికత్తెల సహాయముతో నలంకారము జేసికొని జపాకుసుమముల బంగారు జరీ అల్లకపు పనితనముతో మెఱయుచున్న సన్ననూలు చీర ధరించి

యమునా రైక దొడిగికొని తన భర్త రాక కెదురు చూచు చుండెను. ఆమె లోగిలి ప్రాంగణము నందుకొని యున్న పెద్ద గది జక్కగ నలిపి శిల్పములైన విగ్రహములను, పీఠములను, పుష్పగుచ్ఛములచే సుందరముగనున్న బంగారు కుండికలును సర్దబడినవి. గది పరిశుభ్రముగ నుంచబడినది. ఆమె తన స్వామికై ఫలహారములను సిద్ధము జేయవలసి నదిగా పనికత్తెల కాజ్ఞ యిచ్చి ఆయనకై నిరీక్షించు చుండెను.

ఇంతలో కాటయవేముడు అండజాసారూఢుడై చకచక వచ్చుచుండెను. ఆయన ప్రాంగణములోనికి రాగానే ఆమె ఎదురేగి లోనికి తోడ్కొని పోయినది. ఇరువురును సుఖా సనాసీనులైరి.

దొడ్డాం: ఇది చిత్రముగ నున్నదే!

కాట. వే: ఏది?

దొడ్డాం: మధ్యాహ్న సమయమున విశ్రాంతి రాక.

కాట. వే: ఓహో, అదియా!

దొడ్డాం: కాదా, మరి!

కాట. వే: ఔను, దేవీ! మనము రాజవంశములోని వారముగనుక ముందు కబురుపెట్టుట; అజ్ఞగొనుట; వచ్చుట. సాధారణ ప్రజలు తీరిక వేళల భార్యాభర్తలొక చోటనే యుందురు గదా!

దొడ్డాం: ఈ సంప్రదాయములను పాటించుట మిక్కిలి కష్టమేగా!

కాట. వే: అబ్బే, కాదు.

దొడ్డాం: కానిచో, మీ సేవలు విడిచి యిచ్చుటనే యిటులైన, నేను కాదంటినా ?

కాట. వే: నేను సాధారణులవలె జీవించు భాగ్యము నకు నోచుకోలేదు. ఎప్పుడును రాజ్యకార్యముల భారమేకదా!

దొడ్డాం: మీ కెప్పుడును రాజ్యతంత్రమును నడపుట యిష్టము. యుద్ధములు చేయుట అంతకంటె యిష్టము. నా యందును హరిహరాంబ యందును అంత యిష్టము లేదు. మా తల్లిదండ్రులు మీకు గట్టబెట్టిరి. వారు కట్టబెట్టిరి కనుక మీరు కాపురము జేసిరి. అంతేకదా?

కాట. వే: ఇది నీ నిజమైన అభిప్రాయమా? నేను నిమ్ము ప్రేమించుటలేదా?

దొడ్డాం: అట్లనను. మీరు మాయందు ప్రేమలేని వారని నే ననుట లేదు.

కాట. వే: నేను మిమ్ము ప్రేమించుచున్నానని మీ రిరువురు ననుకొనినచో, నా కంతకంటె నానందము కలిగించు సంగతి మరియొకటి లేదు. నే నెప్పుడును నీవు నా కాంతా యనియు, హరిహరాంబ హృదయ మనియు భావింతును. ఎంత రాజకీయవేత్తనైనను, నా ప్రేమయందు రాజకీయము గాని, అపరిశుద్ధతగాని లేదనుకొందును. అది నేను జీవితములో తృప్తిపడు విషయములయం దొకటి.

దొడ్డాం: మీ మాటలకు నిజముగ సంతోషించు చున్నాను. ఈనాడు నా జన్మ వ్యర్థము కాదనుకొనుచుంటిని. ప్రేమకు లౌక్యముగాని, రాజకీయముగాని యుండవన్న

మహోన్నత భావ మెఱిగిన ప్రభువున కిల్లాల నగుటయే నా సుకృతము.

కాట. వే: దేవీ, అందు నా సుకృతము కూడ నున్నది.

దొడ్డాం: ఔను, ప్రభూ!

కాట. వే: నీ కొక విషయము చెప్పదలంచితిని.

దొడ్డాం: (నవ్వుచు) ఒకటి కానిచో, రెండు చెప్పుడు.

కాట. వే: నీ వన్నట్లు రెండు విషయములే చెప్పవలెను. మూడవది మరియొకటి కలదు. అది హృదయమును నీరవముగ జెప్పునట్టి భాషలో నుండును దానికి మానవుల భాష సరిపోదు. (అని నవ్వెను)

దొడ్డాం: ఓహో! మా తమ్మునివలె మీరును లలిత సుకుమార భాష యలవడుచున్నది కాబోలు!

కాట. వే: ఆరు నెలలు స్నేహము చేసిన వారు వీ రౌదురని సామెత. నీవును, రాజైన నీ తమ్ముడును నాకు చిన్ననాటినుండియు ప్రియమైనవారు గదా! అందుచేత మీ భాషయే వచ్చుచున్నది.

దొడ్డాం: సరే, ఇక చెప్పవచ్చును.

కాట. వే: నీ తమ్ముడు కొన్ని సౌధములు గట్టించుమని యన్నాడు. అందొకటి చాల చిత్రమైనది. దాని కొక్కే స్తంభముండును. దానికి గృహరాజ సౌధమని పేరు. అది ముందర కట్టింపవలయు నన్నాడు. అప్పన పెద్దిగారే దానిని గూర్చి చెప్పిరి ఆయనకే ఆ నిర్మాణము చేయించు బాధ్యత నప్పగించితిని ఆ పని జరుగుచున్నది.

దొడ్డాం: మా తమ్ముడు [illegible]; లలితమైన స్వభావముగలవాడు. మా వంశమునందున మీకున్న గౌరవమును బట్టియే మా నాయనగారు ఉన్నప్పుడు మా తమ్ముని మీ చేతులలో బెట్టి సుఖముగ కన్ను మూసిరి.

కాట. వే: మా మామగారు, గొప్ప రాజకీయవేత్త; రణకోవిదులు. ఆయన దూరదృష్టి గణనీయమైనది.

దొడ్డాం: ఒక వీరునకు తనయనై మరియొక వీరునకు ధర్మపత్ని నగుటయే గర్వకారణముగా ననుకొందును.

కాట. వే: సరేగాని, నీకింకొక మాట చెప్పెదను.

దొడ్డాం: చెప్పవచ్చును.

కాట. వే: నీ తమ్ముడింకొక కోరిక కోరినాడు.

దొడ్డాం: అది యేమి?

కాట. వే: తన కొండవీటి రాజ్యమునకు పడమటను, దక్షిణమునను, ఉత్తరమునను నున్న రాజులందరును తనకు మిత్రులై యున్నారు. అందుచేత తన కానందముగ నున్నదట. నాతో "తస్మాత్సింహాద్రి పర్యంత ప్రాచ్యా ఏవ మహీశ్వరాః జేతవ్యాః" అని, తన కోరిక వెలిబుచ్చి నన్ను తూర్పు దండయాత్రకు బొమ్మని యాజ్ఞాపించినాడు. నేను దాని కంగీకరించితిని; సర్వసైన్యములను సిద్ధము జేసితిని

దొడ్డాం: మా తమ్ముడు సింహాచలమువరకును రాజ్యమును విస్తరింపజేయ తలపెట్టినాడన్నమాట. ఏ కోరికనైనను దీర్చు చతురుపాయశాలియగు బావయుండ వాని కేమి లోటు? కోశములో ధనము చాలినంత యున్నదా?

కాట. వే: అది ముందే పరిశీలించితిని. పెద్దకోశము ముట్టుకొనకుండనే అటు కట్టడములును, ఇటు యుద్ధములును పూర్తి చేయవచ్చును.

దొడ్డాం: అయినచో, ఆర్థికస్థితి బాగున్నది కానిండు, మీకు వాని కోరిక తీర్చుటయే ధ్యేయము గదా!

కాట. వే: నీ యంగీకారమును బొందగోరియే వచ్చితిని.

దొడ్డాం: నేను దానికి సంతోషముగ నంగీకరింతును.

కాట. వే: అనుగుణ భార్యావంతు డగు వాని యదృష్టము నా వంటి జాతకునకు బట్టును! (అని పక పక నవ్వెను.)

అతనితో దొడ్డాంబికయు నవ్వెను. ఆ దంపతుల కిలకిలారు నవ్వుల రవళి ఆనందదేవతా పాదమంజీరముల ఘల ఘలనాదమై యెల్లవ వచ్చిన యేటివరదై నది. అప్పు డామె పరిచారికను బిలిచి భర్త కిష్టమని తాను చేయించిన అల్పాహారములను దెప్పించి తాను స్వయముగ బెట్టినది. ఆయన ముమ్మరించిన ఆనందముతో భుజించి తన కుమార్తైను అనితల్లిని చూడగోరెను. దాది యా పిల్ల నెత్తుకొని వచ్చి దొడ్డాంబిక కిచ్చెను. ఆమె యనితల్లిని ముద్దాడి తన భర్త కందిచ్చెను. ఆయన ఆ పాప నెత్తుకొని ముద్దాడుచు, "అమ్మా, నేను తూర్పునాట యుద్ధములు ముగించుకొని యింతలో తిరిగి వత్తును. నీవు చక్కగ నవ్వుచు నాడుకొను చుండు" మని తల్లి కిచ్చెను. దొడ్డాంబిక నవ్వి, "ఇంతలో వత్తునని తెలియని బిడ్డకు జెప్పినారు. నాకేమి చెప్పెదరు?"

అనెను. "మరల దేవిగారి దర్శనము పది మాసము
లలో చేసికొందును అని" అని బదులు పలికెను. తరువాత
ఆయన పీఠమునుండి లేచి, "ఇక నేను పోయి వత్తునా?"
యనెను. "రాజమహేంద్రపురము చేరిన వెనుక నగరిలో
వేంచేసియున్న వేణుగోపాలదేవునికి పూజలు జరిపించి ఆ
స్వామికి మీరు విజేతలై తిరిగి యచ్చటికి చేరిన వెనుక
యుత్సవములు జరిపింతునని పాదములంటి మొక్కుకొని
యుద్ధములకు పొండు. ఆ స్వామియు నచ్చటి మార్కండేయ శివమూర్తియు మీకు రక్షయగుదురు గాక" అని శాంత
గంభీరముగ బలికి, "హరిహరాంబను జూచి వెళ్ళవలయు"
ననెను. దానికా మంత్రిసేనాపతి సంతోషించి, "ఆ...
అచ్చటికి బోయెదను, రేపు ప్రయాణించుటకు ఉదయము
ఆరు గంటలకే జ్యోతిషికులు ముహూర్తము నుంచిరి. అప్ప
టికే సేనాసమేతుడనై తరలి పోవలయును" అని చిఱునవ్వు
నవ్వెను దొడ్డాంబిక నిండు హృదయముయొక్క స్వచ్ఛ
కాంతి మోమునందు బఱచుకొని తిరిగి నవ్విన వెలుగున కలయుచు
కాటయవేము డట కదలిపోయెను.

అతనికి హరిహరాంబ మేడలవైపు బోవుచున్నప్పుడు
వీరమున శృంగారము దోచినది. తాను దొడ్డాంబికను జూడ
బోయినప్పుడు తన యందలి వీరభావమున కొక ప్రేరణ
గలిగెను. తన సతుల గూర్చిన యీ పరస్పర భేదభావ
మాయనకు చిత్రమనిపించెను. దొడ్డాంబిక సాహచర్య
మాతని కనులకు గనిపించు నాకసమున కావలనున్న ఎన్నో
నూతన గోళములైన యూహలను గోచరింపజేయును. ఆమె

మిక్కిలి తెలివైనది; ఆమె సహానసంపద తనకు జీవితమున సంసార సుఖకారణమైనది. ఆమెతో మాటలాడుటయు, వినోదించుటయు తనకు బృహస్పతి లోకమున తిరుగాడుట వలె భాసించును; హరిహరాంబతో మాటలాడుటగాని, భోగించుటగాని తనకు ఆ భోగ భోగమైన ఇంద్రలోకమున మసలుట వంటిది; ఆమె అమాయక కోమలమై నిసర్గ మధుర మైన పలుకు తీరుగాని, సున్నితములును ప్రణయోద్దీపక ములు నైన చర్యలు గాని తన్ను మన్మథ దేవుని పాదపరాగ రేణువుగా జేయును. ఆమె తన్ను ప్రేమించుటయే యెఱుగును. తన భర్త తన్ను గాఢముగ ప్రేమించుచుండెనాయని యెప్పుడును సందేహించు నట్లనిపించును. అచ్ఛమైన ప్రణయార్ద్రహృదయమున కిది నికషోపలమైన వైఖరి కాబోలు ననుకొనెను. దొడ్డాంబిక ప్రేమకు రేయి వెలుగు నేత్రము లున్నవి. హరిహరాంబ యనురాగము విశ్వప్రణయమున రెండు కనులు మాత్రము - ఒక కన్ను ఆమె; రెండవ కన్ను తాను.

ఇట్లనుకొనుచు కాటయవేముడు హరిహరాంబ ప్రాసాదముల వైపుగా పోవుచునే యుండెను.

ఆమె భావము శరత్తున లెల్లుపూవులు గాలికూగు నట్లును, పలుకులు తెలిమబ్బులు తెఱలు తెఱలుగా, సుందరముగా, మందగమనముతో నిర్మలాకాశమున నడచునట్లును, నడలు స్వచ్ఛనీరములతో, వంతకు పూర్వము కంటె సన్నగిలి, గల గల ప్రవహించు సెలయేటి వసనట్లును, ఆమె

కాలి బంగారు మంజీరముల ధ్వని రాయంచల పలుకు లట్లును, ఆమె జీవిత నిర్మల నిశీథిని సింగారించుకొనిన కలువ పుష్పాదుల పయ్యెదకొంగు విసరుబాటు వలెను. భావించుకొనెను. అతని కాంక్షగన్న వూహలు శుభాస్పదము లైనవి.

అంతలో నాతడు కనులెత్తి చూచెను. హారిహారాంబ ద్వారము చేరువ నిలిచి యాతని రాకను ప్రతీక్షించు చుండెను. అతడది గమనించెను; ఆమె దరహాసిత వదనార విందయై యాతనికి స్వాగతము నెరపెను. అతడు తల వంకించి నవ్వుచు నామెతో లోనికేగెను.

ఇరువురును పరిష్వగము సమీపమున నున్న పీఠము లపై గూర్చుండిరి ఒకరి కనులలోని కింకొకరు సాభిప్రాయ ముగ జూచుకొనిరి ఆ కనులు మాటలాడుకొనెను. అది సద్దులేని ప్రణయ ముద్దుకొనిన భాష.

హారిహా: ఈ శరత్తున నా స్వామికి క్రొత్తవెలుగులు వచ్చినట్లున్నదే! (అని నవ్వెను)

కాట వే: (ఆశ్చర్యపడి) ఏమి యట్లనుచున్నావు?

హారిహా: మీ యందు నవీనమైన మనోజ్ఞత యేదో గోచరించుచున్నది గనుక.

కాట. వే: విద్యానగర రాధిపుల తనయ సమీపమం దుండుటచే వచ్చియుండును!

హారిహా: ఓహో! అదియా, సంగతి.

కాట. వే: నిజము దేవీ! నీ వట్లనగానే నాకు ఆశ్చ ర్యము గలిగినది.

హారిహా: ఎందులకు?

కాట. వే: నేను నీ దగ్గరకు వచ్చుచు నగరిలో నింత దూరము నెట్లు నడచితినో తెలియదు. దారిలో నిన్నుగూర్చి యాలోచించుచు వచ్చితిని. నేను నీ సౌధములు సమీపించు వరకు నీ యందు నాకు శరచ్చిహ్నములే తోచినవి. తల యెత్తి చూచితిని. నీవు కనపించితివి. నీ వనిన మొదటి మాటయు నదియే! అందుల కాశ్చర్యము కలిగినది.

హారిహా: నేను ఈ శరద్వేళ మీకు క్రొత్త వెలుగులు వచ్చిన ట్లున్నవని మిమ్ములనంటిని.

కాట. వే: నేను నిన్నుగూర్చి యట్లనుకొంటినికదా!

హారిహా: నేను మిమ్ములను గూర్చి యట్లనుకొంటిని గదా! అయినను, పగలంతయు రాచకార్యములను జూచుకొని, రాత్రికి గూటికి చేరుకొను ప్రభువు నేడు మధ్యాహ్నమే వచ్చుటకూడ క్రొత్త వెలుగు.

కాట. వే: దొడ్డాంబిక ఇంతకు పూర్వమే నేను మధ్యాహ్న వేళ తన భవనమునకు వెళ్ళుట వింతగ నున్నద నెను. నీవు కూడ నట్లను చున్నావు. ఈ పాండువారికి దూరముగ నున్నచో నొకచిక్కు; దగ్గరగనున్నచో మరియొక చిక్కు. (అని మరల నవ్వెను)

హారిహా: తమ చిక్కునకు ముక్కువయే కారణము.

కాట. వే: (చమత్కారముగ) నాకు ఎవరిమీదను ముక్కువ లేదు.

హారిహా: ఇది క్రొత్తవార్త! అట్లయిన సరియే, ముక్కు

వ లేని మహామంత్రికిని, రాగము లేని రథినీపతికిని యిచట పని లేదు. అందుచే దయచేయవచ్చును.

కాట. వే: నే నట్లు పోవుటకు రాలేను.

హారిహా: నా మీదగాని, ద్రోణాంబిక మీదగాని ప్రేమ లేదని ఇప్పుడే మీ రన్నారుగదా!

కాట. వే: అది చమత్కారము.

హారిహా: ఇదియు చమత్కారమే!

కాట. వే: ఇంకొక విషయము చెప్పెదను.

హారిహా: ఏ విషయము?

కాట. వే: ప్రేమ విషయము!

హారిహా: అయిన చెప్పవచ్చును.

కాట. వే: శ్రీ రామచంద్రుడు ఏకపత్నీవ్రతుడు. ఆయన ప్రేమ ఒక్క తావుననే రాశిపోసికొన్నది; నేను ద్విపత్నీవ్రతుడను. అందుచేత నా ప్రేమ ద్విధాకరింపబడి రెండు తావుల రెండు రాసులైనది.

హారిహా: దానికి మీ రాజనీతియు నంగీకరించును గదా! "రాజు లెక్కువమంది స్త్రీలను వరించవచ్చును; వివాహ మాడవచ్చును" అను సూత్రమును పాటించి యీ కాలమున చాలమంది రాజు లట్లు చేయుచున్నారు కాని, మీరిద్దరితో సరిపెట్టుకొనిరి సంతోషము(అని పరిహసించెను).

కాట. వే: దేవీ! నా మీద నీకు కోపమా?

హారిహా: లేదు.

కాట. వే: మరి యట్లందు వేమి?

హారిహా: ఏమియు పనలేదు.

కాట. వే: అట్లయినచో నేను చరితార్థుడను.

హరిహ: మేముకూడ సంతియే కదా!

కాట. వే: నేను కుమారగిరి యాజ్ఞచే తూర్పునాట దండయాత్రల కేగుచున్నాను. పదినెలలు గడచి తిరిగివత్తును. అందుచేత నన్ను దీవించి పంపుము.

అనగానే, సంతోషించి హరిహరాంబ ఆయన కాపూట నుపచారములు జేసెను. కాటయవేముడు రెండు గంటలామెతో గడిపిన వెనుక, తానామె కేదో చెప్పబోవుచుండగ హరిహరాంబ తనబిడ్డ నాతనికి చూపించెను. ఆతడు ముద్దుపెట్టుకొని "తల్లీ! నేను సింహాచలము, కళింగము, కటకము మున్నగు తావుల రాజ్యము జయించి తిరిగి వచ్చి నిన్నెత్తుకొందు" ననెను. హరిహరాంబ కా మాటలను కొంత విచారము కలిగినను నది తప్పని యత్నము గనుక సంతోషముతో పూర్వము తన తండ్రి కాటయవేమునకు కానుక పెట్టిన వజ్రాలపిడిగల కత్తిని, తాబేలు ఆకారముగా మణులతో మెరయుచున్న వర్తులమైన డాలును నొసగి దీవించి పంపెను.

కాటయవేముడు తన హర్మ్యమునకు వచ్చుసరికి వెలుగోటి రాయపనాయకుడు, గజరావు తిప్పనాయకుడు, అప్పనపెద్ది, రాయనిబాచడు, నారాయణయ్య కూర్చుండియుండిరి. ఆతడు వారి నందరను బలుకరించి సుఖాసీనుడయ్యెను.

అప్ప. పె: తూర్పు దండయాత్రలకు మీరు బయలుదేరుచున్నట్లును, వారినికూడ నచ్చటి సైన్యము నాయత్తపరచి సిద్ధముగ నుండమనియు అల్లాడరెడ్డి మంత్రికి వారము

దినములు క్రితము రౌతు నొకని బంపి మీ లేఖ నందించితిని. వారును సంసిద్ధులగుచున్నట్లు వ్రాసి తిరుగు జవాబు నంపిరి.

కాట. వే: సరియే రాయని బాచని తండ్రి భాస్కర మంత్రి కొండపల్లి గిరి దుర్గాధిపతి కదా! నేను రాజధాని యందుండను గనుక రాయని బాచన్న యీ కొండవీటి దుర్గమును గాచుకొని యుండవలయును ఆతడిచ్చటికి నేను తిరిగి వచ్చువరకును దుర్గాధిపతి! అట్లాజ్ఞాపత్రమును వ్రాయించి యుండు.

అప్ప. పె: చిత్తము. (నవ్వుచు) ఈ లేఖకుడు తనకు వచ్చిన భాషలలో ఏ భాష యందైనను, ఆజ్ఞాపత్రము వ్రాసికొని రాజముద్రిక వేయించుకొని, తన నిండుచట్ట జేబులో పెట్టుకొనవచ్చును గదా!

రాయ. బా: అయితే, మీ యభిప్రాయము ప్రకారము, నేనే తుమ్ముకోవలమును, చిరంజీవి ననుకొనవలయు ననియా?

అప్ప. పె: నీ వలె సువర్ణాక్షరములను సుందరముగ వ్రాయువారున్నచో, నీపదవియందు నియమించియుందుము.

రాయ. బా: మంత్రి పుంగవు లెట్లాజ్ఞాపించినను జెల్లును.

కాట. వే: (నవ్వి) మీ సరసము బాగున్నది.

అప్ప. పె: కందనవోలు ప్రాంతమున నున్న ఈటువ వంశజులు, మన రాయప నాయకులు గట్టిగ మందలించిన వెనుక కుక్కిన పేలవలె పడియుండిరి.

గజ రా. తి: రాయపనాయనింగారు మందలించినప్పుడు

పడియుండక యేమి చేయుదురు?

రాయప. నా: వారి నొక కంట కనిపెట్టుకొనియే యుండవలెయును.

కాట. వే: ఔను రాయపనాయనింగారును గజరావు తిప్పనాయనింగారును, అప్పన పెద్దిగారు రాజ్యకార్యము లందు నిమగ్నులయి యుందురుగనుక దక్షిణోత్తర పశ్చిమ దిక్కులను గనిపెట్టుకొనియే యుండవలయును.

రాయప.నా: అట్లే చేయుదము లెండు. మన సేనతో మీరు తరలు టెప్పుడు?

కాట వే: సిద్ధాంతుల పంచాంగము ప్రకారము రేపటి ఉదయము ఎనిమిది గంటలకే మేము చమూసమూహము లతో గదలవలయును-అని చెప్పి కాటయవేముడు వారిని వీడ్కొలిపెను.

అదియొక శరద్వాసర ముఖము కొండవీటి పురమున నప్పటికి రెండు రోజుల నుండియు వీరభటు లనేక సీమల నుండి వచ్చుచుండిరి. వీధులలోను, విపణి వీథులలోను గూడ భటతండముల కోలాహలములుమిన్నుముట్టియుండెను. కాటయవేయుడు సర్వసేనాధిపతియై కొండవీటినుండి కదలి తూర్పునాటి దండయాత్రలకు బోవుచుండెనని ప్రజ లెల్లరకు దెలియును. అందుచే వారు సైనికుల నుత్సాహపరచుచు వారి క్షేమైనను గావలసిన యెడల ఉదారముగ దెచ్చి యిచ్చుచు. మాతృదేశ విస్తరణ కొరకు వీరభటులు తమ ప్రాణముల నొడ్డుచున్నారని ప్రజలకు వారి యందు గౌర

వాభిమానము లెక్కువ. ఎచ్చట జూచినను వీర రసావేశ ములు, వీరుల బిరుదులను జెప్పు భట్టువారి నేయు సంలాప ములు; వీరగీతములు నాలాపించుచు నటించు నాట్యకత్తెల ప్రదర్శనములు; వారితో బాటు నారాయణయ్య వంటి బ్రాహ్మణ నృత్తకార గురువులు కూడ తమదుందుమ్ముల దేశి సంగీత నాట్యప్రదర్శనములు జరిపించుచుండిరి. వీరభట సమూహములు గుంపు గుంపులుగ ప్రయాణసన్నాహములను యుద్రేకపూరిత వాక్యవిజృంభణములు సల్పుచుండిరి. అది యొక సముద్రము పొంగువలె నున్నది.

కాటయవేముడు బ్రాహ్మముహూర్తముననే లేచి స్నానమాచరించి, శుచియై భద్రకాళికాదేవిని, వీరభద్రుని పూజకులు మంత్రోచ్చాటనము జేయ బూజించెను. తరువాత నాతడు నగరిలో కుమారగిరి ప్రభువు పర్వదినములందు సహస్ర నామార్చన జేయుటకై నిర్మించిన గోపాలస్వామి దేవాలయమునందు శ్రీచక్రవర్తుల శ్రీనివాసులును, కందాళ అయ్యవారలును వైష్ణవాగమ మంత్రపఠన మొనరించు చుండ, ఆ దేవదేవు నర్చించెను. అప్పుడు స్మార్త బ్రాహ్మణ బృందము వేద మంత్రములను శ్రవణాలంకారముగున ట్లుదాత్తానుదాత్తస్వరిత సంబద్ధమనోహర మార్గమున గాన మొనరించిరి. పూజ ముగించుకొని, బ్రాహ్మణులకు దక్షిణ లుగ తాంబూలము లొసగి సత్కరించి, వైష్ణవ గురువులకు పాదాభివందన మాచరించి, వారి యాశీర్వాదముల నొంది తన ప్రాసాదముల కేగెను.

అప్పటికి, మువ్విధముగనున్న సేనావాహిని యంతయు

దళములు దళములుగా క్రమబద్ధముగ నిలిచి యుండెను. ఆ యా వివిధ చమూ సమూహములు నేర్పాటుగ నిలిచి యుండెను. సేనాసమూహ మంతయు తూర్పుముఖముగ నిక్కనిలిచి యున్నది. ఇదివరకు అనవోతారెడ్డియు ఆయన తమ్ముడన వేమారెడ్డియు జయించిన తూర్పునాటి రాజ్యము గాక, ఇంకను కటకమువరకు రాజ్యమును విస్తరింప జేయవలెనను కోరిక ప్రతి వీరభటుని యందును నొక మహత్తరాశయముగను, దృఢపరిస్పంది భావముగను పాదుకొని యుండెను.

అప్పటికి ఉదయము ఏడుగంట లయినది. కాటయ వేముడు లోహశిరస్త్రాణ తనుత్రాణములు ధరించి పాదములను గప్పి చీలమండల వరకును నెగసియున్న నిండు పాదరక్షలు దొడిగి, నడ్డికట్టియుందు, జఘనమున, వామభాగమందు వజ్రాలపిడి కత్తి ధరించి రూపము దాల్చిన శౌర్యరసమో యనునట్లు ఆ సేనాకల్లోలిని దరియవచ్చెను.

ఆ మహాసేనలో ముందు కాల్బలమున్నది. అది నాలుగు భాగములై యున్నది. మొదట సెలగోల బలము నిలచెను. తరువాత విలుకాండ్ర సేన నిలిచెను. తరువాత కైజీతగాండ్రుండిరి. వారి వెనుక ఎక్కటీల బలమువారు నిలిచియుండిరి. ఆ సేనాముఖమున నున్న సెలగోల బలమునే జాయీటీలవారు ముందుండిరి. నిడివి యీటెలవారు వారికి వెనుకగా నుండిరి. సెలగోలు బలమునకును విలుకాండ్ర బలమునకు నను మధ్య నాలుగు బారల మేర ఖాళీస్థల మేర్పడినది,

విలుకాండ్ర మూపులయందు దొనలున్నవి. ఆ యమ్ముల పొదులలో బాణము లున్నవి. వారి యెడమచేతుల యందలి విండ్లు బహువర్ణ చిత్రితములై యున్నవి. ఆ ధనుస్సుల పై కొప్పులను ఎడమచేతితో బట్టుకొని నేలకానిచ్చి సిటారుగ నిలిచి యుండిరి. ముందు వరుసలలో నున్న విలుకాండ్ర కుడిచేతులలో నొక్కొక బాణమున్నది ఆ బాణముల కొనలకును పింజల నడుమ ఆ ధానుష్కుల బిరుదనామములు లిఖింపబడి యున్నవి. వారనేక యుద్ధములం దారితేరి పేరు గడించిన వారు. వారి బిరుదులను జూచి శత్రువుల గుండెలు దద్దరిల్ల వలయును. వారి వెనుక సాధారణులైన విలుకాండ్రున్నారు. అందరును నడుమునకు బిగించుకొన్న వెడల్పయిన యొఱ్ఱ పట్టీలయందు పిడిబాకు నమర్చుకొనిరి; వాని ప్రక్క ఒఱల యందు ఖడ్గములుకూడ ధరించిరి.

కాల్బలమునకును విలుకాండ్రకును మధ్య యెడమున్నట్లే, విలుకాండ్రకును ఆశ్వికదళమునకును మధ్య యెడమున్నది. గుఱ్ఱపురౌతువీరులు అందమైన వస్త్రములతోడను ముత్యములతోడను నలంకరించిన గుఱ్ఱములమీద నెక్కియుండిరి. అవి యన్నియు అరేబియాదేశమునుండి దిగుమతిచేసికొనిన గుఱ్ఱములు. అవి చాల చురుకయి శరీరకాంతితో నిగనిగలాడుచుండెను. గుఱ్ఱపు జీనులు మెఱయుచున్నవి. ఆ శ్వములు హేషించుచున్నవి. వానితో బోల్చినప్పుడు భారతదేశము పడమటి దిక్కుననున్న సింధు, ఆరట్టదేశముల యందు జనించిన గుఱ్ఱములు కొంత తక్కువ తరగతి గుఱ్ఱములుగా కాన్పించును. ఆ యాశ్వికదళమున చివఱ నవి

కూడ నున్నవి. అన్ని గుఱ్ఱములకును ముందు కళ్ళెములను బట్టుకొని రేవంతులు నిలిచిరి. గుఱ్ఱములపై నధిరోహించి రాహుత్తులు కత్తులు చేతబట్టి పౌరుషశ్రీ యుట్టిపడునట్లుండిరి. ఈ యాశ్వికదళము కొన్నివే లున్నది.

ఆశ్వికదళమునకును దరువాతనున్న యేనుగుల బలము నకును నడిమి భాగమున మరల నెడమున్నది. నాలుగు వందల యేనుగుల బలము చివర నిలిచియుండు యుద్ధముతీవ్రమైనపుడు సంగ్రామ విజయ శీలము తమది యున్నట్లు నిలిచి యున్నవి. గుఱ్ఱములవలె యేనుగులును రంగురంగుల పట్టు వస్త్రములతో నలంకరింపబడి యున్నవి. అతగటుపటములను దంటగ నొనర్చి కూర్చిన గంతలు వెన్నుపై వేయబడినవి. వానిపై ముఖమూలు పరుపులు వేసి యున్నవి. దానికి రత్నములు తీర్చిదిద్దిన చాడోళ్ళు అలంకరింపబడినవి. వాని మీద చప్పరము నమకూర్చబడినది. వానిమీద బంగారు వన్నె శిఖర మేర్పరుపబడినది. గంటలు మువ్వలు గట్టబడినవి. తొండములకు పైన గంటలు గట్టియున్నవి. కుంభస్థలములయందును చిత్రవర్ణములైన వస్త్రములు గట్టిరి. ఆ యేనుగుల దంతములకు లోహవలయము లమర్చి, వాని చివరలందు మిక్కిలి వాడవైన రెండేసి కత్తు లమరించిరి. వాని పాదము లన్నిటికిని నాలుగేసి లోహపు గొలుసులు చక్కగ కట్టిరి. అవి మెరయుచున్నవి. యేనుగుల వీపుల ప్రక్క పెద్ద పెద్ద మందసముల వంటి తొట్టెలు వ్రేలు చున్నవి. ఆ యిరువైపుల తొట్టెయందు నొక్కొక్క

దానిలో కత్తులు, బల్లెములు, సీటెలు ధరించిన పోటుబంట్లు పన్నెండుగురు చొప్పున నుండిరి. వానిమెడల దిగువకు గొలుసులు వేయబడి, ఆ గొలుసుల రెండు చివరల కొక్కె-ములకును తొట్టె లమర్చబడినవి. ఆ తొట్టెలయందు గజశిక్షకు లాయుధోపేతులై కూర్చుండిరి. వారు యుద్ధము జరుగుచున్నప్పుడు గజములకు చేయవలసిన సూచనలు చేయుదురు. అవి యప్పుడు రణరంగమున విజృంభించును. ఆ భద్ర గజముల తుండముల కొనలపైకి నిలిచియుండునట్లు నిడుపైన ఉక్కు కత్తులు కట్టబడి తళతళలాడుచు నా యేనుగుల కొక భయంకరత్వ మాపాదించినవి.

యుద్ధము జరుగుచున్నప్పుడు ఎక్కటులైన బంటరులు గజబలమునకు కూడ తావొసగి వెనుక నిలతురు ఏనుగులు విజృంభించి శత్రు సంహార మొనరించుచున్నను విజయ మనుమానాస్పద మగునేని, యప్పుడీ యేకాంగ వీరుల బలము కలుగు పౌరుషముతో నుప్పొంగి యొగసి రణాంగణమున పరవీరు లొక్కొక్కరితో బాహాబాహీ యుద్ధము జేయుదురు. గెలుపను వోటమియు నప్పుడు తేలవలయును! ఇది తేలుటకు పాషాణ యంత్రములు త్రిప్పబడి శత్రువుల మీద రాళ్ళవాన యెడతెగక కురియుటయు జరుగును. ఆ రాళ్ళ యంత్ర మన్నింటికిని చివర నున్నది. దాని దగ్గర నైదుగురు సైనికులున్నారు

తీక్ష్ణమైన దృక్కులతో నిశితముగ సైనిక సర్వాంగ విభాగములను చకచక తిరుగుచున్న రథినీపతి కాలయ వేముని వెంట సైనికాధికారులందరు నేగుచుండిరి. పడినాయ

కులు, దళవాయిలు, దండనాయకులు, ఆయనతో శీఘ్రగమ
నమున బోవుచు వివరములను జెప్పుచుండిరి వారు చెప్పు
చున్న వివరములను "ఊ" కొట్టి సవరణలు చెప్పుచు ఆత
డచ్చటచ్చట నిలుచుచు సేనాసముద్రము నంతను కడపట
నున్న పాషాణ యంత్రముల దగ్గరనుండి వెనుదిరిగి యొక్క
మారు చూచెను. అప్పుడు కాటయ వేముడు సేనాపతుల
యందున్న తరగతుల వారికిని వారి వారి నియమిత స్థలములకు
బోవ నట్లాజ్ఞాపించెను.

అతడు అచ్చటనే నిలబడియుండి యా రాళ్ళ మూకల
వెనుక, ఆయుధములతో నిండియున్న రెండెడ్ల బండ్లను దిల
కించెను. మంచములు, పీటలు, ఎత్తుబల్లలు, ఆసనములు,
పరపులు, గుడారములు, మోకులు నింకను అనేక పదార్థ
జాలములను మోయుచు వరుసలు వరుసలుగానున్న యెడ్లను
దున్నపోతులు కట్టబడిన బండ్లను జూచెను. ఆ వెనుక ఎత్త
బండ్ల మీద నడ దుకాణములు బెట్టుకొనిన వర్తకులను
నర్తకీమణులను, వాద్య గాండ్రను బరిశీలించెను. గాయన
గాయనీ మణులకు నాయకుడై యచ్చట నొక బండిలో నిల
బడియున్న నారాయణయ్యను గూడ జూచెను, అప్పుడు
కాటయ వేముడు వెనుకకు బోయెను. అచ్చట పది జతల
యెడ్లు కట్టబడిన బండ్లు వరుసగ నున్నవి. దాని కిరువైపు
లను సైనికులు సాయుధులై కావలియుండిరి. ఆ బండ్లలో
యుద్ధఖర్చులకుగా ఎన్నియో పెట్టెలతో బంగారము, రత్న
ములు, నాణెములు నుంచబడినవి. ఆ పెట్టెలకు పెద్ద పెద్ద
తాళములు వేసిరి. అప్పన పెద్ది మంత్రియు, రాయని

బాచన్నయు తొందరగా ఆ రథినీపతి దగ్గరకు వచ్చి యేవో పత్రములను చూపించి లెక్కలు చెప్పిరి. అవి పెట్టెలలోని ధనమునకు సంబంధించిన వివరములు. అతడు శ్రద్ధగ విని ఆ పత్రముల నొక యుద్యోగి కిచ్చెను

ఆ తరువాత నాతడు సేనల ముందు భాగమునకు వచ్చెను తమ ప్రభువైన కుమారగిరి కోరిక ప్రకారము కటకము వరకును జయింపదలచి నట్లప్పనపెద్దితో చెప్పి, తను సాగనంపువప్పుడు ప్రభువు మిక్కిలి యుత్సాహముగా సంభాషించెననిగూడ చెప్పి సేనా సముద్రము కదలునట్లాజ్ఞాపించెను. వెంటనే కాహాళులు, బూరాలు, కనక తప్పెటలు, శంఖములు మున్నగు యుద్ధవాద్యములు మోగుట మొదలు పెట్టెను. అప్పన పెద్దికిని, రాయన బాచన్నకు నేదియో చెప్పి ఆతడు గజబలమున ముందున్న అంబారీ యేనుగుపై నధిరోహించెను. జయజయధ్వానములు మిన్నుముట్ట ఆ సేన అప్పుడు తూర్పుగా గదలెను.

ఆరు

కొండవీటి సేనలను కాటయవేముడు రోజున కిరువది మైళ్ళు నడిపించి, ఆరు దినములకు పుట్టెలమీద గోదావరి నదిని దాటి రాజమహేంద్రవరమునకు జేరుకొనెను.

అచ్చట వీరశిఖామణియగు నల్లాడ మంత్రి సేనాపతి కాటయవేముడు బంపిన కబు రందుకొని, సర్వ సైన్యములను [illegible]చియుండెను. అల్లాడరెడ్డి రాజమ[illegible]

కాటయవేముని గారవించి రాచదేవిటిలోని రమ్యహర్మ్యము లలో విడియించెను. రాజమహేంద్రవర రాజ్యమెప్పుడును కొండవీటి రాజ్యములోని రాష్ట్రము. అల్లాడ రెడ్డి వంశము వారు వంశపారంపర్యముగా గొండవీటి రాజ్యమంత్రి మండలియందు మంత్రులు, సేనాధిపతులుగ నుండుటయేగాక వారు రాజబంధువర్గము వారు గూడ నగుటచే శత్రువు లెందఱు యత్నించినను ఆ కోట దుర్భేద్యముగ నొనర్చి తూర్పునాట ప్రఖ్యాతులై యుండిరి అల్లాడరెడ్డి కుమార గిరి భూపాలుడన్నను, ప్రధానియగు కాటయవేము డన్నను మిక్కిలి యభిమానమును బంధుభావమును గలవాడు.

మొదటి రెడ్డిరాజగు ప్రోలయవేముడు రెడ్డి రాజ్యము నద్దంకియందు స్థాపించినది మొదలు కొండవీడు, కందుకూరు, నెల్లూరు సీమలనుండి యెందరో తన బంధువర్గము వారికి రాజోద్యోగము లొసగి, వారిని రాజమహేంద్రవరసీమకు కుటుంబములతో వలస పంపెను. తన తండ్రివలెనే అన వోతారెడ్డియు బంధుప్రేమ గలవా డగుటచే మఱి కొన్ని రెడ్డి కుటుంబముల నచ్చట జేర్చెను. రాజబంధువులను నెత్తిపై బెట్టుకొని రాజులు గౌరవముగా జూచినచో వారు ఎచ్చటనైన రాజ్యలోభముచే పార్థివునకు నీళ్ళతోడు వా రగుచుండగా, కొండవీటి రాజబంధువులు చాలమంది రాజ్య సుస్థితికిని, రాజ్యవ్యాప్తికిని తోడుపడిరి, అట్టి మహనీయ గుణశీలురలో అల్లాడరెడ్డి ముఖ్యుడు. ఆయన సోదరులు గూడ నట్టివారే. వారు మిక్కిలి పరాక్రమవంతు లగుటచే కోరుకొండరాజులు, ఉండిరాజు, కోనసీమ, పానారసీమలను

బరిపాలించిన హైహాయులును సామంతులై యుండిరి, ఈయుప రాజవంశీయులలో భక్తిరాజు రెండవకుమారుడును. ఆత్మాశాపరుడ నగు ఒక్క అన్నదేవచోడుడు తప్ప, ఆ ప్రాంతమందలి చిన్నచిన్న రాజులందరును రెడ్డిరాజ్య సామంతులే. పీఠికాపురము మొదలు ఎలమంచిలి వరకును నున్న రాజ్యము నేలు కొప్పుల వంశజులగు దొరలుకూడ కొండవీటి రాజులకు విధేయులై మిత్రులై యుండిరి. అల్లాడ రెడ్డి వంశము వారందరును స్వామిభక్తి పరాయణులగు టచే కాటయవేమునకీ దువ్వూరురెడ్డి వంశమువారనిన చాల యభిమానము. అతని యభిమానమునకింకొక కారణము, వారందరును యుద్ధవిద్యలయందు నిపుణులై విద్యాపక్షపాతులై, శైవాచార సంపన్నులై తెలివిగలవారగుట, అందును, అల్లాడరెడ్డి నలుగురు పుత్రులును తమ పన్నెండవ యేటనుండియే ఖడ్గవిద్య, మున్నగు రణవిద్యలు గఱచుటయేకాక రాజనీతి శాస్త్రమును చక్కగ చదువుకొనిన వారు; వ్యాయామాది నియమములచే సుశిక్షిత శరీరులు. వారి వయసునకు మించిన శరీర సౌష్ఠవముచేత గున్నయేనుగులవలె నుండిరి. అల్లాడరెడ్డి పెద్దకుమారుడగు అల్లయ వేముడు పదిహేను సంవత్సరములు గలవాడు; వీరభద్రారెడ్డి పదునాల్గు సంవత్సరముల వయసువాడు. దొడ్డారెడ్డికి పదమూడేండ్లు. అన్నారెడ్డికి పన్నెండు సంవత్సరముల ప్రాయము. ఈ నలువురన్నదమ్ములును పెరిగి పెద్దవారైన యెడల అల్లాడరెడ్డి చతుస్సాగరపర్యంతము రాజ్యముచేయ గలవాడని రాజమహేంద్రవర సీమలో, ఆ మంత్రి పుంగ-

వుని సంతానమును గూర్చి చెప్పుకొనుచుండెడివారు. అది కాటయవేముడుకూడ వినియుండెను.

రాజమహేంద్రవరమున కాటయవేము డొకవారము రోజులుండెను. ఒకనాడు, అతడు తన భార్య దొడ్డాంబిక చెప్పిన ప్రకారము నగరిలోని వేణుగోపాలదేవుని దర్శింపనేగెను. ఆ స్వామి దివ్యసుందర విగ్రహమును గనులార గాంచి, పరవశుడై కాటయవేమ చమూపతి తనివితీర నతులు, నుతులు గలిపి తన కా స్వామి కళింగము నరకును దానుపోవు దండయాత్రలయందు విజయము జేకూర్పవలెననియు, తాను జైత్రశీలియై తిరిగివచ్చి యా మురదైత్య దమనునకు భోగము జరిపింతుననియు మ్రొక్కుకొనెను. ఆ స్వామి యతని మనవి నాలించెనో యన, పూజ చేసినప్పటి పారిజాత సుమ మొక్కటి శిరఃప్రదేశమునుండి ముందునకు జారిపడెను.

తరువాత కాటయవేముడు తన విడిసిన మేడలకు తిరిగి వచ్చెను. అల్లాడరెడ్డి తన కుమారులను నల్వురను నాతనికి పొడ జూపించెను ఆతడు వారిని నలువురను దగ్గర కూర్చుండబెట్టుకొని వారి రణవిద్యల సంగతు లడిగి తెలిసికొనెను, ఆ బాలురును వారివారి యుద్ధ విద్యాప్రావీణ్యమునుగూర్చి స్వోత్కర్ష లేకుండ జెప్పిరి. వారిలో పెద్దవాడైన అల్లయవేముని, వీరభద్రారెడ్డినిగూడ రాజనీతిశాస్త్రములో పరీక్షింపనెంచి యా సచివాగ్రణి యనేకములైన ప్రశ్నలడిగెను. వేముడును వీరభద్రుడును చురుకుగా సమాధానము లొసగిరి. అతడు వారి నిశితబుద్ధికి సంతో

పించి లోలోన తన కుమారుల విద్యావైభవమునకు ఆనందించుచున్న అల్లాడ రెడ్డితో, "మీ కుమారులు రత్నమాణిక్యములవంటివారు; మీరదృష్టవంతులు నా వంటివాడు రత్నమాణిక్యములను వెదకుకోవలసినవాడు" అని గర్వితముగా మాటలాడెను. ఆ పలుకులకు అల్లాడరెడ్డి మనమున అనేక భావములు దూసుకొని పోయినవి. ఆ ప్రధాని పలికినమాటల యందలి భావ మిదమిత్థమని యా మంత్రిపుంగవునకు దెలియబడలేదు. కొంతసేపు గడిచినది. ఆ బాలురలో అల్లయ వేముడును, వీరభద్రయ్యయు తాముకూడ తూర్పునాటి యుద్ధములకు వత్తుమనియు, దానికి తాత డంగీకరింపవలసిన దనియు కోరిరి. దానికి కాటయవేముడు "మీ తండ్రిగా రంగీకరింపవలయునుగదా! ముందాయన నడుగు"డని బదులు చెప్పెను. అల్లాడరెడ్డి తన పుత్రులతో "ప్రధానమంత్రి యంగీకరించినచో మీ రాక నా కభ్యంతరము లే" దనెను. వారు మరల కాటయవేము నడిగిరి.

కాటయవే: కొందరు 'బుద్ధిమంతు'లీ తెలుగు నేలలో పుట్టి బాలురు తల్లిదండ్రులమాట విననక్కరలేదను వరకును మీరు మీ తండ్రియాజ్ఞనే ముందు పొందవలయును.

ఆ కుమారుల కాతడు చెప్పినది బోధపడక శిల్పపు బొమ్మలవలె నిలబడిరేకాని, లోగడ తండ్రి చెప్పినదానిని బట్టివారికా ప్రధాని యనిన మిక్కిలి గౌరవముండుటచే ఏమియు పలుకక మరల తండ్రివేపు జూచిరి. అల్లాడరెడ్డి కాటయవేమునివైపు గాంచి నవ్వెను.

అల్లాడరె: ప్రధాని చెప్పినది ఆగామికాలములో

జరుగనచ్చును. వర్తమాన కాలమున నట్లు కాదుగదా! ఐనను నేను కొండవీటి రాజ్యమందొక మంత్రిని. ఆయన ప్రధానమంత్రి. అందుచేత ముందాయనయే అంగీకరింపవల యును. ప్రధాని యాజ్ఞ రాజాజ్ఞతో సమమైనది.

కాటయవే: నేను మీతో బంధువుగా మాటలాడుచు న్నానుగాని, ప్రధానిగా మాటలాడుటలేదే! (అని నవ్వెను)

అల్లా. రె:(నవ్వి అల్లయవేముని, వీరభద్రుని చూచి) అట్లయిన మీరు యుద్ధములకు రావచ్చును.

కాటయవే: మీ తండ్రిగా రంగీకరించిరిగాన, మీ నలుగురిలో పెద్దవా రిద్దరును రావచ్చును.

ఆ బాలకు లా మాటలకు తృప్తిపడినట్లు కనబడిరి. చిన్న బాలకు లిద్దరును "మరి మేమో" యనిరి. కాటయ వేముడు "కొన్ని యేండ్లుగడచిన వెనుక మీరును రావచ్చు" ననెను. వా రందుకు సమ్మతిపూర్వకముగా తల లూపిరి.

తరువాత బాలకులను బంపివేసి రాజమహేంద్రవర సీమయందలి రాజకీయ విషయముల గూర్చి మాటలాడు కొనిరి. అల్లాడరెడ్డి ఉండిరాజులు, హైహయులను గూర్చి కాటయవేమునకు విస్తరించిచెప్పి ఉండిరాజు సోదరికుమార్తె యైన ఇరుగాంబికను అన్న దేవచోడున కిచ్చి వివాహముచేసి యుండుటచే గోదావరి కిరువైపుల నున్న యా చిన్న రాజ్య ముల వారు, అన్న దేవచోడుడు లోగడ నిరవద్యప్రోలినుండి గోదావరి కెగువనున్న మన్యమునకు దరిమివేయబడుటచే అసంతృప్తులయి సమయము వచ్చినచో రాజమహేంద్రవర

రాజ్యమును ఛిన్నాభిన్నముచేయ సంకల్పించినట్లు కనబడు చున్నదని చెప్పెను. ఐనను తాను బలవంతుడై యున్న కారణముచేత గాదిలోని పందికొక్కులవలె నుండిరని యు జెప్పెను. మన అనుగ్రహమువలన బ్రతుకుచు మన్యము యందు మనకెగ్గు తలపెట్టుచుండి రనెను.

అది యంతయు విని కాటయవేముడు "మనమును నిది తెలియనట్లేయుండి, వారు తలెత్తినప్పుడు శిరోఘాతము లను నడుపుద" మని బదులు చెప్పెను. తాను కొండవీటి నుండి వచ్చునప్పుడు సిరవద్ద ప్రోలువరకును సేనలతో వచ్చి యచ్చటనుండి గోదావరి పశ్చిమసీమకేగి, శ్రీరారామమును తిరిగివచ్చుచు గునుపూడియందు వేంచేసియున్న సోమారామమందలి సోమేశ్వర దేవునిగూడ దర్శించి అత్రి గ్రామము మీదుగా ప్రయాణముచేసి సేనలు గోపూరుదగ్గర గోదావరిని పుట్టిలయందు దాటువేళకు కలిసికొనిన ట్లతనితో చెప్పెను.

రాజమహేంద్రవర సైన్యములను, కొండవీటి వాహినియు గలిసి, రెండు మహాసముద్రములు గలసినట్లు విస్తారమై, గభీరమై, యల్లోలకల్లోలమై భాసిల్లినది. అల్లాడ రెడ్డికూడ కాటయవేముని వలె ఆయన కాల్బలమునకును, అశ్వికదళమునకును వెనుకనున్న సమదగజ సమూహము నడుమ నంబారీవేసి యలంకరించిన ప్రోన్నత మదేభము నెక్కెను. ఆయనతోకూడ ఆయన పెద్దకుమారు డగు అల్లయవేముడును, వీరభద్రారెడ్డియు నుండిరి. ఆ బాలకు లత్యుత్సాహముతో సంగర కథాలాపములు జేయుచుండిరి.

ఆ వాహినులు ముందు మొల్లేటి దుర్గమును బట్టుకొనుటకు బయలుదేరినవి.

మొల్లేటి దుర్గము రాజమహేంద్రవరమున కావల యెల్లవరము సీమలో నున్నది. తద్దుర్గాధిపతి బహుకాలము నుండి రాజమహేంద్రవరము పాలకులకు కప్పము గట్టకుండ చీకాకు బెట్టుచుండెను.

కొండపీటి, రాజమహేంద్రవర సేనలు రెండును రెండు పాయలుగా తూర్పు పడమరలనుండి ఆ దుర్గమును ముట్టడించినవి. ఆ దుర్గాధిపుడు తల బిరుసుగలవాడు. అందుచేత సేనలు మోహరించుటకు ముందే కాటయవేముడు వానిని సజీవముగా బట్టి తెమ్మని సైనికులకును, దండనాయకులకును ప్రకటించెను. అది చిన్నకోట యినను గట్టి నిర్మాణము ఆ దుర్గాధిపతి తన సేనలను కోట గోడలపై నిలిపి యుద్ధము చేయుచుండెను. కోట గోడలమీదనుండి మొల్లేటిసేనలు ఈటెలు, బల్లెములు, కత్తులు మున్నగు నాయుధములను దుర్గమును ముట్టడించుచు క్రిందనున్న సేనలపై విసరుచుండిరి. పైనుండి వచ్చుచున్న ఆయుధ పరంపరలు తగిలి, క్రింది సైనికులు జచ్చుచుండిరి. అప్పుడు కాటయవేముడును నల్లాడ రెడ్డియు నాలోచించి కొంతసేనను కోట దక్షిణ ద్వారము వైపు ముట్టడించుటకు ఏర్పాటుచేసిరి. విలుకాండ్ర బలములో కొంతభాగము నెదుటబెట్టి, కాల్బలము నుపసంహరించిరి. ఆ యసాధారణ ధానుష్కుల శరసమూహముల ముందు కోట బురుజులమీదను,గోడలమీదను నిలచి యుద్ధము చేయుచున్న మొల్లేటి సైనికులు,నింబతైలమునకు శిరోజములనుండి రాలు

పేలవలె, తండతండములుగా రాలుచుండిరి. మొల్లేటి సేనికి మూడువైపుల తాకిడి కోర్వగల సేన లేకపోవుటచేత తబ్బిబ్బగుచుండెను దక్షిణమునకు పంపబడిన ఏకాంగవీరదళము నిచ్చెనలుగట్టి సులువుగ కోటగోడల కెగబ్రాకెను. ఇంతలో రెండు ఏనుగులు మూలమునను తొండములయందు పట్టివేసి కొని కోట సింహద్వారము తలుపుల నూడగొట్టెను. అల్లాడ రెడ్డి యాజ్ఞ ప్రకారము రెండుదళములుమాత్రము కోటలో ప్రవేశించెను. కోటపైనను, లోపలనుగూడ తీవ్రయుద్ధము జరుగుచుండెను. అసలే నిరాశతో యుద్ధము చేయుచున్న మొల్లేటి సైనికులు తమ దుర్గాధిపతి కోటలోపల యుద్ధములో తల తెగి నేల కొరిగెనను వార్త వినిరి దానితో భీతిల్లి, హతశేష సైన్యము లొంగిపోవుసది. కొందరు పారి పోయిరి. దానితో యుద్ధ మాగినది. వార్తాహరులు వచ్చి యుద్ధ విశేషములు కాటయవేమున కెరిగించిరి చిన్న రాజ్య మయ్యు సైనికబలము మిక్కిలి తక్కువైనను ఆ గోదావరి వీరభటుల సాహసోపేతమైన రణకౌశలమున కాత డాశ్చర్య చకితు డయ్యెను.

అల్లాడరెడ్డి ఆ కోటను స్వాధీనము చేసికొనెను. తరువాత కాటయవేముడు కోటలో ప్రవేశించెను. అచ్చట సైనిక సభ నేర్పరచి అల్లయవేముడు, కాటయవేమున కొసగిన సలహాప్రకార మతడు ఉప్పల హానుమయ్యా అను దండనాథుని బిలిపించెను. ఆ యుద్ధమందు హానుమయ్యా ఏకాంగ వీరదళముతో శత్రువుల కోట గర్భమునందు ప్రవేశించి దుర్గాధిపతిని కసిమసంగినవాడు. అతనిని సత్క

రించి, కాటయవేముడు ఆతని కా చిన్న రాజ్య మిచ్చి తమకు సామంతునిగా నేలుమని యాజ్ఞాపించెను. అది యాతని కానందమును జేకూర్చుటయే కాక, ప్రధాని సత్కారించినగరి మకు మెచ్చి, దండనాథులును వీరభటులును హర్షధ్వానము లొనర్చిరి. ఉప్పల హనుమయ్య నతశిరస్కుడై ఆ ప్రధాని తన కొనర్చిన సత్కారమును మహాప్రసాదనుని స్వీకరించెను.

తరువాత సేనలతో గదలి కాటయవేముడు, నల్లాడ రెడ్డియు మరునాడు కిమ్మీరు రాజ్యమున ప్రవేశించిరి.

"ఇది యేబది మైదూళ్ళు గల చిన్న రాజ్యము. కిమ్మీరు దుర్గము పవిత్ర శివక్షేత్రమైన దాక్షారామము నకు పదునాల్గు క్రోసుల దూరమ మదున్నది. ఈ యూరును రాజధానిగా పూర్వము కిమ్మీరుడను కిరాతరాజు పాలించెను. ఆతడు తన పేర కిమ్మీరు పురమును గట్టించెను. అస లీ రాజ్యమంతయు మెట్టప్రదేశము. అన్నియు కొండలు, అడవులే గాని పంటపొలాలు తక్కువ. ఇచ్చటి ప్రజలెల్లరు నడవులలోని తేనె, సారపప్పు, కలప మున్నగు ననేక ద్రవ్యములను విక్రయించి జీవింతురు. అటవీ సంపద పెంపున వీరు సిరిసంపదలకు లోటులేని ప్రజలు. కిమ్మీరు పురమే కొండల ప్రక్క కట్టబడినది గదా! ఈ నగరమును ఆ కిమ్మీరుని వంశమువాడగు నల్లకొండ రాజు పరిపాలించుచున్నాడు. వీడు దుర్మార్గుడు. ప్రజల ననేక విధముల హింసించుచు, వారి యొద్ద పన్నుల రూపముననే కాక, కట్నములుగా, కానుకలుగా పండుగల వేళలయందు బలాత్కారముగగూడ

ధనము నొడిచికొనును. వీడు పాపాత్ముడు. టక్కరివాడు" యని అల్లాడరెడ్డి కాటయవేమునకు జెప్పెను. అదివిని కాటయవేముడు "ఈ దుర్మార్గుని మూలమున యేలికను చంపి, ప్రజలకు నిరంతరమైన యీ పీడ వదిలింపవలయును. అసత్యపురుషుడు, విద్యా దారిద్ర్యముబట్టినవాడు, సంస్కారరహితుడు నగువాడు పరిపాలకుడగునచో ప్రజల దుఃఖమునకు పారముండదు" అనెను.

కిమ్మూరు పర్వతదుర్గము వనదుర్గము గూడనయి యున్నది. ఈ చిన్న రాజ్యమునకు ఏబదియైదూళ్ళున్నవి. తన్మైను (పెద్దాపురము), కట్టమూరు, కాట్రావులపల్లి, గుడివాడ, ఉలిమేశ్వరము, కాండ్రకోట, జగ్గంపేట, మట్టిపాక మున్నగు గ్రామము లన్నియు కిమ్మూరు సీమలో నున్నవి.

కాటయవేముని సేనలు దండెత్తివచ్చుచున్నవని విని యా నల్లకొండ రాజు కోట గోడపైనుండి చూచెను. రాజమహేంద్రవర సేనలును, కొండవీటి సేనలును గోదావరికి వరద వచ్చినట్లు భయంకరముగా మీదకు వచ్చుచున్నవి. వాడు దిగ్భ్రమ చెంది, చేయునదిలేక తన కిరాత సైన్యముతో కోటముందే వారిని ఢీకొనెను. వాని తెలివితక్కువ తనమునకు కాటయవేముడు నవ్వుకొనెను. ఐదువందలమంది గోదావరి పదాతిదళమును, మఱి యైదువందలమంది కొండవీటి విలుకాండ్రను, కాటయవేముడు శత్రువు మీదకు బంపెను. మిగిలిన మహాసైన్యము నంతను ముచ్చటగ యుద్ధము చూచుచుండవలసినదని చెప్పెను. నల్లకొండ రాజు బండయుద్ధము చేయగలవాడేకాని, కాకలుదీరిన యోధ

వరుడు గాడు. అతనికి మూడువేల కాల్బలముదప్ప ఆశ్వీక సేనగాని, గజబలముగాని లేదు. అందొక వేయిమంది మంచి విలువిద్యయందు నేర్పరు లుండిరి. మిగిలిన రెండువేలును కత్తి యుద్ధమును, కఱ్ఱసాములును చేయగలవారు. ఇందొక వేయిమంది కండబలము బెంచినవారు. ఘుస్తీలు పెంచినవారు; వారు కుస్తీలకు మిక్కిలి పనికివత్తురు ఈ సంగతి నొక్క నిమునములో కాటయవేముడు దెల్సికొనియే ఒంటరులనబడు ఏకాంగ బలమునే ముందు బంపెను. రణము జరుగునప్పుడు ఏకాంగ వీరులకు గడపటగాని పనియుండదు. యుద్ధ మటో యిటో తేలవలసి నప్పుడుగాని ఒంటరులను యుద్ధమునకు బంపరు. కాటయవేముడు కిమ్మీరుసేన మల్లురేగాని, యుద్ధవీరులు గారనిసిర్ణయించుకొని ఇట్లొనర్చెను.

రెండు సేనలును ఢీకొన్నవి. పదాతులును, పదాతులును మార్కొనిరి. ఇరువాగుల నున్న విలుకాండ్రును శర పరంపరలు గురియించుచుండిరి. కిమ్మీరు కాల్బలము, కత్తి యుద్ధమందు రాజమహేంద్రవర సైనికులు నిపుణులని గమనించెను. ఎక్కువమంది కిమ్మీరు సేనలోని భటులు మడియు చుండుటచే వారి సేనాపతి మల్లయుద్ధమున కాజ్ఞాపించెను. ఒంటరులు శరీరబల సంపన్నులగుటచే, వారి పడాళ్ళు ఆజ్ఞాపించినట్లుగా, వారు కూడ కత్తులను విడిచి మల్లయుద్ధము జేయుచుండిరి. ఇది యంతయు లోనగదోచి బాలుడయిన అల్లయ వేముడు తండ్రి యాజ్ఞ గైకొని ఒక ప్రక్క కత్తి యుద్ధ మొనర్చుచున్న నల్లకొండ రాజును దాకెను. కిమ్మీరు కిరాతుడు, ఆ బాలుని జూచి నవ్వి, "నీ వేమి

యుద్ధము చేయుదువు. నేను కొట్టిన నొక దెబ్బతో చత్తువు. కాలుబాలుడవు. పొ"మ్మనెను. "నేను బాలుడనో, నీ పాలికి కాలుడనో నీవే తేల్చుకొందువు. మాటలు గట్టిపెట్టి పోరాడు" మనెను. వారిద్దరును, చక్క సుందరముగ కత్తులను దిప్పుచు నొకరి నొకరు బొడుచు యత్నమున తీవ్రముగ పోరసల్పు చుండిరి. ఆ కుమారకుని నల్లకొండరాజు, చేతిమీద నొక పోటు పొడిచెను. అది కుడిచేయి. నెత్తురు కారుచున్నను వరకుసేయక అతని పౌరుష మినుమడించి, కోపించి, వాని మీదకు కుప్పించి యెగసి, గుండెలో కరాసి నిండుగ చయ్యున చొప్పించి, కత్తి వెలికి లాగెను. వాడు నేలకు బడెను. అల్లయ వేమున కింకను గసితీరక మరల కత్తినెత్తి శిరచ్ఛేదము చేయబోగా, దూరమునుండి చూచుచున్న అతని తండ్రి అల్లయరెడ్డి "వలదు, వలదు" అని యఱచెను. దానితో నత డాగెను. వెను వెంటనే యుద్ధ మాగెను. చావగా మిగిలిన కిమ్మీరుగు సైనికులు నలుదిక్కులకును బరువెత్తిరి. వారి వెంట నింకను యుద్ధముజేయుచున్న విలు కాండ్రును బలాయనము చిత్తగించిరి

కోట వారి వశమైనది. కాటయవేముడును అల్లాడ రెడ్డియు కోటలో ప్రవేశించిరి. కోటలోని మేడలో వారు తిరుగుచుండగ, నెనిమిది భోషాణములు (భూషణ పేటికలు) కనబడినవి. అవి తెరిపించి చూడగా వానియందా కిరాతుడు ప్రజలనుండి గుంజుకొనిన కాసులు, బంగారపు కడ్డీలు, వెండి ముద్దలు, బంగారు నగలు మున్నగునవి దాచియుంచి నాడు. ఆ దురాత్ముడైన రాజు మరణించిన వార్త నెఱిగి,

ఆ యూరనున్న స్త్రీలు, పురుషులు, బాలబాలికలు, వృద్ధులు అందఱు గుంపులు గుంపులుగ వచ్చి, కాటయ వేమునకు నమస్కారములు జేసి యా అండగుడైన రాజు దురాగతములను మార్చి మనసు చేసికొని, ఆయనను స్తుతించిరి. అప్పుడు కాటయవేముడు, "నన్నుగాదు మీరు పొగడ వలసినది. ఆ దుర్మార్గుని చంపిన బాలు డితడగో. ఇతనికి మీరు ఋణపడియున్నా" రనెను. అల్లయ వేముడు కాటయ వేముడు పూర్వము తన ఆసనము ప్రక్క నిలబడి నవ్వుచుండెను. వారందఱును ఆ కుమారుని కొనియాడిరి. అతడు మొల్లేటి దుర్గమును ఒట్టికొనినప్పుడు లభించిన ధనమును తన కైవసము జేసికొనెనుగాని; కిమ్మూరు దుర్గమందు భూమిలో పెట్టెలలోని బంగారము వెలికి రాశిపోయించి, తాను స్వయముగ ఆ ప్రజా సందోహములో నలుమూలలకును దడవలు తడవలుగా వెదజిమ్మెను. ప్రజలందరు ఆ తన సువర్ణదానమునకును, రజితదానమునకును మహానందము నందుచు "మహావీరా" యని చెప్పుకొనుచు పోయిరి.

అప్పుడు కాటయవేము డా యుద్ధమున విలుకాండ్రలో నతిశయించి, పందుమంది శత్రువుల నొక్క చేతి మీదుగ హతమార్చిన గడ్డి పెదవీరప్పను పిలిపించెను. అతనితో నతని కుమారుడగు పెద వెంకప్పయు వచ్చెను. పెద వీరప్ప కాటయవేమునకు సాష్టాంగాభివందన మాచరించి నిలచెను. అతని ప్రక్కన చిఱునవ్వులు నవ్వుచు నిల

చిన యువకు డెవరని యడిగెను. ఆతడు పెద వీరప్ప కొడు కైన వెంకప్పయని దండనాథులు చెప్పిరి. అతని చిఱునవ్వు నందును, నిలబడిన వైఖరి యందును గాటయవేమ డొక రాచఠీవిని గాంచెను. రెడ్డి పెదవీరప్పతో, "ఈ సీమను నీవును, నీ తరువాత నీ కుమారుడును, ఏలుకొనుచు మాకు సామంతులయి కప్పములు చెల్లించుచుండు"డని అట్లు శాసన పత్రిక నిప్పించి, యాతని సత్కరించెను. అప్పుడు నల్లకొండ రాజు శవము నా సమీపమున ప్రవహించుచున్న ఏలేరు నదిలో విసరివేయున ట్లాజ్ఞాపించెను.

ఆనాటి కచట గడిపి కాటయవేముడు నల్లాడరెడ్డి ప్రజల సత్కారము లంది మరునాటి యుదయముననే సేనలను తరలించుకొని, బెండపూడి ముఖముగా ప్రయాణించెను. దారిలో పీఠికాపురమం దొకనాడు మాగి, కొప్పుల వారి సత్కారము స్వీకరించి పయనించెను.

బెండపూడి దుర్గ మభేద్యమని అంతకుపూర్వము నుండియు ప్రసిద్ధిజెందియుండెను. తుని, బెండపూడి మున్నగు ప్రదేశముల యందలి వీరభటులు యుద్ధవిద్యలయం దారితేరిన యోధవరులని కీర్తి గడించినవారు. ఆ దుర్గమును స్వాధీన మొనర్చుకొనుటకు అనవోతరెడ్డియు, అనవేమారెడ్డియు చాల ప్రయాసపడినట్లు కాటయవేమునకును, అల్లాడరెడ్డికిని గూడ బాగుగ తెలియును. అందుచేత వారిద్దరిలో నెవరో యొకరు స్వయముగ సేనాముఖముననుండి బెండపూడి కోట ముట్టడి సాగింపవలసియున్నదని కాటయవేమ డల్లాడరెడ్డితో ననెను.

అల్లా. రె: మన కా దుర్గము స్వాధీనపడుట అంత కష్ట మయిన పని కాదనుకొందును. మీరుగాని, నేనుగాని స్వయ ముగా సేనలను నడిపింప నవసరము లేదు. మాకు సచివు లును, విశిష్ట విద్యానిధియు, శూరాగ్రగణియునైన అరియేటి లింగనామాత్యులును, వారి తమ్ముడైన అన్నయయు జాలు దురు. ఆ సోదరు లిద్దరును కాటమరేని కోట బట్టుకొనుటలో మీ కొండవీటి సేనలకు సహాయపడినవారు గదా! బహుశః అది మీరు గమనించియే యుందురు.

కాట. వే: ఔను, కొండవీటి సేనలు గౌతమీనది దాటగనే కొన్ని గంటలలో కాటమరేని కోట జయించిరి. మాకు తెలియకయే, రాజమహేంద్రవరమునుండి మీ గీ విషయమును తెలిసికొని అరియేటి లింగనగారిని బంపినట్లు వింటిని.

అల్లా. రె: ఔను, వారిని నేను బంపితిని గనుక నే ఒక్క గంటలో ఆ కోట మనకు వశమైనది. మీరు గోదావరి యొడ్డుననే విడిసి కొంత సేనను బంపితిరి. మీకది తెలియదను కొంటిని.

కాట. వే: అరియేటిలింగనమంత్రి మకరవ్యూహమును బన్ని, మీరు జెప్పిన ట్లొక్కగంటలో కాటమరేని కోటను వశమొనర్చుకొనిరని మా సేనాపతులు చెప్పిరి. అట్లయిన మీ యభీష్టము ప్రకారము లింగనగారిని యుద్ధమునడిపించు నట్లు చెప్పవలెను.

అల్లా. రె: ఇప్పుడే ఆయనకు గబురు చేసెదను. ఆయన మన సేనల వెనుక వచ్చుచున్నారు.

అల్లాడ రెడ్డి అరియోటి లింగనామాత్యునకు గబురు పెట్టెను. రాజమహేంద్రవర సైన్యము కొంత, కొండవీటి బలము కొంత గలిపి, రణసాహసులుగా వాహినిని తరలించి, లింగనామాత్య సేనాని, బెండపూడి దుర్గమును ముట్టడించెను. ఆయన తమ్ముడగు అన్నయ, సోదరునకు తోడుగా నుండి సేనల కాజ్ఞ లొసగుచుండెను. బెండపూడి కోట కాకతీయ చక్రవర్తుల రోజులలో నిర్మింపబడినది. ఆ కోటకు చుట్టును నగడ్త యున్నది. ఆ పరిఖయందు సమృద్ధముగ జలమున్నది. అది చాల లోతైన అగడ్త. కోటను జేరుకొనవలెనన్నను, ముందు సేనలా కందకమును దాటవలసి యున్నది. బెండపూడి సేనలు బురుజుల నగ్గరను, కోటమీదను, కోటకు వెలుపల నాటను మోహరింపబడియుండెను. అరియోటి లింగన మంత్రి గొప్ప మేధావి. గోదావరికి తూర్పునను పడమటనున్న అనేక జలమార్గములనుగూడ తన యుపాయ శాలిత్వమును జలిపుంచి పట్టుకొనినవాడు. ఆయన యనుభవము మూడు తరగతుల దుర్గములను బట్టుకొనుటలో పరిపాక మయినది. అందుచేతనే అల్లాడ రెడ్డి ఆ యుద్ధమునకై ప్రత్యేకించిన కాల్బలమునకును, ఆశ్విక దళమునకును ఆయన నధ్యక్షునిగా బంపినాడు.

ప్రత్యేకింపబడిన వీరవాహిని యీ పరిఖను సమీపించుచుండగనే బెండపూడి సేనలు పుంఖానుపుంఖములుగా వాడి యమ్ములను విడుచుచుండిరి. వెంటనే ప్రత్యేక సేనలోని విలుకాండ్రు శరపరంపరలను వదిలిరి. కోట గోడలను గాచుచున్న బెండపూడి వీరులు పందలకొలది యీటెలను బల్లె

ములను బలముగొలంది విసరుచుండిరి. అవి యగడ్తను దాటి విసురుగ వచ్చి రాణ్మహేంద్రవర వీరభటులను మాతమార్చుచున్నవి. లింగనమంత్రి యొక్క విలుకాండ్రు విడుచు బాణముల ధాటికు బెండపూడి విలుకాండ్రు నిలువలేకుండిరి. బెండపూడి రాజు సేనలో ధానుష్క లెక్కువమంది జచ్చుచుండుటయు, తన సేనలో పరంపరగావచ్చు యీటెలంతగిలి చాలమంది సైనికులు మరణించుచుండుటయు, గమనించిన లింగనమంత్రి తనకు సైనిక నష్ట మెట్లను దప్పదని నిర్ణయించుకొని గజ యీతగాండ్రైన రాణ్మహేంద్ర సేనలోని యోధాగ్ర వీరులను రెండువేలమంది నొక్కమారుగ కందకమునం దీదుకొనిపోయి, కోట వెలుపలనున్న వీరభట తండములపై బడవలసిన దని యాజ్ఞాపించెను. సేనకు వెనుక నున్న యా యొంటరుల బలము వరదవచ్చిన గోదావరిలో గొట్టుకొని పోవు కలప నొడ్డునకు తిగుచు నలవాటు గల గొప్ప యీతగాండ్రగుటచే, నొక్క మారా యగడ్త జలములయం దురికి యీదుచు బోవుచుండిరి. వారి యుద్యమమును దెలిసికొనిన బెండపూడి సేనలు వారి శరపరంపరలను, ఖడ్గపరంపరలను, లక్ష్యముజేసి విడచుచుండిరి. వారి దృష్టి మరల్చుటకై లింగనమంత్రి యా వెంటనే విలుకాండ్ర బలమును బెంచి కోటను గాపాడు సేనలు, ఈదుచున్నవారిని జూచుటకుగూడ వ్యవధినీయక, బాణపరంపరల విడుచునట్లు శాసించెను శరపరంపర ముమ్మరించుటచే నీదుకొనివచ్చుచున్నవారిని జూచుటకైన వీలులేక శత్రుశరములకు సమాధానము జెప్పుటలో

బెండపూడి సేన నిమగ్నమయ్యెను. ఆకురాలు కాలమున చెట్లనుండి పండుటాకు లసంఖ్యాకముగా రాలునట్లు, బెండపూడి సైనికులు నేల వ్రాలుచుండిరి.

ఇంతలో ఏకాంగ వీరయోధులు నిర్లక్ష్యభావమున కపరాపతారములయి యా తడిగుడ్డలతోడ నడ్డిపట్టికలనుండి కత్తులను దూసి యొడ్డు చేరగనే ఒక్కుమ్మడిగ, నా దుర్గరక్షణ వ్యగ్రమైన సేనను ఢీకొనిరి. ఆ వెనువెంటనే ఆశ్విక దళమును కందకములోని కురికించి యువవీరుడయిన అన్నయ, వారిని గుఱ్ఱములతో నీదించి, పదినిముసములలో నగడ్త దాటించెను. అట్లా గుఱ్ఱపుదళము దాటునప్పుడు కోటమీది యుద్ధభటులు వారిపై యీటెలు విసరిరి. ఆ దెబ్బలకు దాటుచున్న గుఱ్ఱములు కొన్నియు, భటులు కొందఱును మడిసిరి. ఐనను, నరియేటియన్నయ భయంకరముగ నఱచుచు, సేనను వీరాలాపములతో నుత్సాహపరచుచు, కందకము దాటించెను. అట్లు దాటించినది తడవుగ వారు శత్రుసేన నెదుర్కొనిరి. దానితో బెండపూడి విలుకాండ్ర నీచ మడగినది. మిక్కిలి సమీపస్థులైన శత్రువులపై బాణములు విడుచు వీలులేక విల్లమ్ములను బారవైచి, సిద్ధముగ నున్న కత్తులనుబట్టి, ఖడ్గయుద్ధ మారంభించిరి. ఆశ్వికులు గుఱ్ఱముల నడ్డదిడ్డముగ స్వైరవిహారము జేయించి, యా ఖడ్గయుద్ధ మొనర్చు వారి తలలు సొరకాయలవలె తఱుగుచుండిరి కోటమీదనున్న సేనను, కందకమును దాటని విలు
క బలము, క్రిందనుండియైనను లాఘవమును ప్రకటిం
నివాత మొనర్చుచుండిరి. ఇంతలో రెండు పర్వత

ముల వంటి యేనుగులు కందకము దాటించబడినవి. ఆ సంకుల సమర మధ్యమున, సైనికులను దమ కాళ్ళతోడను, తొండములతోడను, మట్టివేయుచు, నా మత్తగజములు వేగముగ తరలింపబడి, వైకుంఠ ద్వారమువలెనున్న కోట బోరు తలుపులను కుంభస్థలములతో బొడిచి, పొడిచి యా తలుపులకు లోపలి వయిపున నున్న గడియలను విఱుగగొట్టినవి; తలుపులను బీటలు జేసినవి. అది గమనించిన రాణ్మాహేంద్రవర సైన్యము తలుపులను నెట్టికొని కోటలో ప్రవేశించెను. కొండవీటి సేన వారిని వెంబడించినది. వారు కోటలో నున్న సేనతో, లోపలివైపున్న మెట్లెక్కి, గోడమీదనున్న వీరభట సమూహములతో నొక్కుమ్మడి దాకి యుద్ధమొనర్చుచుండిరి. ఎక్కడి కక్కడ ఘోరసంగ్రామము జరుగుచున్నది. స్వర్గకింకరులకు బెండపూడి వీరభటుల ప్రాణములను గొనిపోవు పనిలో నూపిరి యాడకుండెను. అప్పుడరియేటి లింగన మంత్రి కోటలోనుండి తన సైనికులను త్సాహపరచుచున్న బెండపూడి రాజును దాకెను. ఆ రాజు కుమారు లిద్దరు నది జూచి లింగనమీద కురికిరి. అన్నయ దూరమునుండి తన యన్న ప్రమాదస్థితియందున్నాడని గమనించి, పరుగున వచ్చి తన ఖడ్గముతో నా ముగ్వురను ఢీకొనెను. వారు ముగ్గురు; వీ రిద్దరు; అటు తండ్రీ; కుమారులు, ఇటు నిద్దరు సోదరులు, ఖడ్గవిద్యాకౌశల మైదుమూర్తులయి తాండవించుచున్నట్లున్నది. ఇంతలో నరియేటి లింగనమంత్రిని బెండపూడి రాజు, తలమీద గొట్టెను. నెత్తురోడికగట్టి యాయన క్రింద పడిపోయెను. యువకు

డయిన అన్నయ తన యగ్రజుడు నేలమీఁద బడుటచే సాధ్వసోద్రేకియై బెండపూడి రాజు తల తఱిగెను. ఆ మొండె మెదుటకు నాలు గడుగులు వెట్టి నేలఁబడెను. ఇంతలో నా రాజు కుమారు లిద్దరును విజృంభించిరి. అప్పుడు అల్లయ వేముఁడు పిడుగువలె వచ్చటి కురికి, అన్నయకు కండగా నిలచెను. బెండపూడి రాజు కుమారులిద్దరకును-అన్నయ, అల్లయ వేములకును ఖడ్గయుద్ధము తీవ్రమైనది. ఇంతలో సైనికులు కొందరు లింగనమంత్రి నెత్తుకొని వారి యెదుట నున్న మేడగదిలోనుంచి నెత్తురు తుడిచి కట్టుకట్టిరి. ఒక పది మంది వీరభటు లచ్చట కావలియుండిరి.

తమ రాజు మరణించినను, రాజపుత్రులు యుద్ధము చేయుచుండుటచే లోలోన నిరుత్సాహపడుచున్నను, బయికి పౌరుషము వీడక బెండపూడి వీరభటులు యుద్ధము విడువరైరి.

కాటయ వేమునకు గోపము వచ్చినది. ఉదయము మొదలుపెట్టిన యుద్ధ మెంతకును తెమలక పోవుటచే దాను స్వయముగ నశ్వారూఢుడై ప్రజ్వలితమైన ఖడ్గమును చేబూని, స్వేచ్ఛావిహార మొనర్చుచు కోటలో నన్నివైపులను రణ మొనర్చుచున్న బెండపూడి సైనికుల కుత్తుకలు కత్తిరించుచుండెను. ఆయన ధాటికు తట్టుకొనలేక శత్రు వీరు లప్పుడు వెన్నిచ్చి పరుగు పెట్టుచుండ, రాజమహేంద్రవర సైనికులును, కొండవీటి సైనికులును వారు భయభ్రాంతులై పగవెత్తి కందక జలములలో నురుకు పరకును దరిమిరి.

ఇంతలో నిచ్చట అన్నయ్యాయు, అల్లయ్యా వేముడును బెండపూడి రాజకుమారుల నిద్దరను జంపివేసిరి. కాటయ వేముడు బెండపూడి రాజు తల నూడ బెరికించి యీటెకు గ్రుచ్చి గుఱ్ఱముపై నిలచి, ప్రదర్శించుచున్నట్లొనర్చెను. ఆయన కుమారుల దలలు నట్లే ప్రదర్శించిరి. దానితో బెండపూడి సైనికుల గుండెలు గుభిల్లుమనినవి. హత శేషసైన్యము పారిపోయినది. "ఈ కోట మాది" యను వారసులైన లేక పోయిరి; యుద్ధ మాగెను.

అప్పుడు కాటయవేము డా యుద్ధమున రణకౌశలము జూపిన అరియేటి లింగనమంత్రి సోదరుడగు అన్నయను రాష్ట్రాధిపునిగా నియమించెను. దానితో వారు బెండపూడి వారైరి. కాటయవేముడు, నల్లాడరెడ్డియు దమ సేనలు మిక్కిలి శ్రమించి యుండుటచే మూడు దినములు విశ్రాంతిగ నచ్చటనే యుండెను.

తరువాత నచ్చటనుండి బయలుదేరి సేనలతో కాటయవేముడు, నల్లాడరెడ్డియు ననకాపల్లికి పోవు మార్గమున సర్వసిద్ధపట్టణమును, పల్లెటూరికి మూడు క్రోసుల మేర నున్న వజ్రకూటమను కోటపై దాడి జరిపెను.

ఆ కోట రెండుకొండల నడుమ కట్టబడి యుండుటచే ఆ రెండు కొండలకును నడుమ నొక పెద్ద మట్టికొండ యున్నదా యనిపించును. వజ్రకూటమును ముట్టడించు నప్పుడు బెండపూడి ముట్టడించిన సేనలను వెనుకనుంచి యందు శాల్గొనని సేనలను దరలించి కాటయవేముడు ఆ కోట ముట్టడి జరిపెను. ఆ మహాసేనా సముద్రమును జూచి

వజ్రకూటరాజు భీతినొంది రత్నములు, బంగారము, వజ్రములు, ఆణిముత్యములు, మధుర పదార్థములు మున్నగు నెన్నియో కానుకలను కావడుల కెత్తించి కాటయవేముని కెదురేగి, తానాతనికి భృత్యుడనై యుందునని మనవిచేసి కొని ఆ కానుకలు సమర్పించి సగౌరవముగ తోడితెచ్చి, యాతిథ్యమిచ్చెను. అల్లాడరెడ్డియు, కాటయవేముడును ఆ బక్కవాడైన రాజును గనికరించి యాతనినే యా సీమ యందు కొండవీటి సామంతునిగా నియమించిరి.

వారు తమ మనవి నంగీకరించుటచేత, నాతడు వారిని, వారి సేనలను మృష్టాన్న భోజనాదులచేత మిక్కిలి తృప్తిపర చెను. రెండురోజులు సంగీత నాట్యప్రదర్శనములు జరిపించెను.

వారందఱు నా వినోదములను దిలకించుటయే కాక కొండవీటి వేశ్యాంగనా నాట్యప్రదర్శనములను, వీధిభాగవతము లను గూడ జరిపించిరి. కాటయవేముని యాజ్ఞానుసారము కుమారగిరి వేడుక చెలికాడగు నారాయణయ్య ఆ ప్రదర్శనముల నన్నిటిని తాను సూత్రధారుడై నడిపించెను. కొండవీటి సేనలకును రాజమహేంద్రవర సేనలకును గూడ ఆ వినోదములతో గొప్ప విశ్రాంతియు, నానందమును గలిగినవి

మూడవ దినమున బయలుదేరి యా సైన్యములతో నిరంతర ప్రయాణ మొనర్చి రామగిరి దుర్గమును, వీరకూట దుర్గమును స్వాధీన మొనర్చుకొని యచ్చటనున్న యా రాజులనే కొండవీటికి సామంతులుగా జేసికొని, వారొసగిన కానుకలు బొంది, వేడుకలు జరిపించుట కాజ్ఞాపించెను. సాధారణ ప్రభువులైన ఆ రాజులు కాటయవేముడు తమ్ము తమ

చిన్న రాజ్యములలో కొండవీటి రాజ్య ప్రతినిధులుగా వంగీకరించుటయే మహాభాగ్యమని భావించిరి.

తరువాత వజ్రకూటము, రామగిరి, వీరకూటముల రాజుల సేనలనుగూడ దీసికొని కాటయవేము డుత్సాహియై కళింగరాజ్యముపై దండెత్తెను.

ఒడ్డె రాజ్యమునకు కటకము రాజధాని. దానిని నరసింహ దేవుడను రాజు పాలించుచుండెను. అతని తండ్రి భానుదేవుడు. మిక్కిలి పరాక్రమవంతులు. ఒడ్డె, కళింగ రాజ్యములు రెండును గలిపి వారు పాలించుచుండిరి. వారి సైనికబలమునందు గజబల మెక్కువ. అందుచేత వారికి గజపతులని పేరు. కొండవీటి రాజ్యమువలెనే ఆ రాజ్యము మిక్కిలి అంగబలమును, నైశ్వర్యబలమును గలిగినది

తన బల సంపదకు గజపతుల బలసంపద తులతూగునియు, గజపతులను జయించినచో గుమారగిరి ప్రభువు కోరిక నెరవేర్చినవాడ నగుదుననియు నాతడు భావించెను. అతడు వజ్రసంకల్పుడు. తాను కటకమును జయించెనేని మహావీరుడని యొరులెవ్వరు బలుకకయే తాను దప్పకననుకొనవచ్చును. అదికాక, తన సేనల కింతవరకు మూడు చిన్న రాజ్యములను వశపరచుకొనుటయందు నెక్కువ విశ్రాంతియు, వినోదమును లభించినవి. తన జీవితమున నింతవరకు విజయపరంపర లేకాని, అపజయ మెరుగడు. తాను రణకండూభరముగలవా డగుటచే ఒడ్డె, కళింగ రాజ్యముల వశ మొనర్చుకొనుట చరితార్థత. తాను కటకచూరకారుడు గావలయునను ఇట్టాతని కా ప్రయాణములో నాలోచనలు

కొనసాగినవి.

కాటయవేముడు తన రాజ్యముపై దండెత్తుచున్న వార్తలు నరసింహదేవునికి తెలిసినవి. అతడు సర్వసైన్యమును సమాయత్త మొనర్చుకొని యుద్ధమునకు సంసిద్ధుడై యుండెను.

అప్పుడు కాటయవేముడు స్వయముగ సేనలను నడిపించెను. దండనాథులకు తాము కటకము నెట్లు ముట్టడింపవలసి యున్నదో విస్తరించి చెప్పెను. అల్లాడరెడ్డి సేనల మధ్యను, తాను అనిమొన యందును, యల్లయ వేముడు, వీరభద్రుడు కడపటను నుండునట్లు నిశ్చయించెను.

పదునైదు దినములకు కొండవీటి సేనలు కటకము జేరుకొన్నవి అట్లా నగరము పొలిమేరలు చేరుకొనిన కటలో యుద్ధము ప్రారంభ మైనది. నరసింహదేవుడు స్వయముగా గౌడీయ సేనలకు సర్వసైన్యాధిపతియై కాటయవేముని మార్కొనెను.

విలుకాండ్రును, విలుకాండ్రును బాణ పరంపరలు గురియుంచుండిరి కాల్బలము, కాల్బలమును డీకొనిరి. ఆశ్వికులు, నాశ్వికులు మార్కొనిరి. వీరందరును సామాన్య రణవీరులు అనేక యుద్ధములయందు బిరుదు లొందిన వీరులైన ధానుష్కులును, ఖడ్గవీరులును, ఆశ్వికులును, గజదళములును నిరువాగుల యందును కదల నుంచబడిరి.

ఆ భయంకర సంగ్రామము నాలుగవనాటి సాయంకాలమునకు తీవ్రరూపము దాల్చినది. రాతిమరలు, పాషాణ స్ఫోటములను శత్రుకూటముల తలలపై యొడళ్ళపై

మొత్తుచున్నవి బిరదులందిన ఖడ్గవీరులు, ధానుష్కులు, గజబలవీరులు గూడ డీకొనిరి. కుంభస్థలములను విదళింపగ కొన్ని యేనుగులు విషాద ఘీంకార మొనర్చుచు, శత్రువుల గుండె లవియించుచు బర్వతములవలె నేలగూలు చుండెను. కొన్ని తమ తుండములకు కట్టిన కత్తులతో బ్రక్కల యుద్ధ మొనర్చు శత్రువీరుల నరకుచుండెను. కొన్ని పరవీరులను పాదములతో పడగొట్టి పిప్పియగునట్లు నేలరాచు చుండెను. ఉభయసేనలలోని కాల్బలము విలుకాండ్రు గుఱ్ఱపు దళము లందును వందలకొలది మరణించుచుండిరి. యుద్ధభూమియందు నెత్తు రేరులై ప్రవహించుచుండెను. శిరములు తెగిన మొండెములు, కత్తుల నింకను త్రిప్పి త్రిప్పి నేల గూలు మొండెములు, మడుగైన నెత్తురులో నేలమీదపడి నిశ్చల నేత్రముల వెలయించు శిరస్సులు, జతలు జతలుగను, ఖండ ఖండములుగను తెగిన కాళ్ళు, చేతులు మున్నగు నవయవములను నెచ్చట జూచినను రణరంగమున బీభత్స భయానక దృశ్యములే దర్శనీయము లయ్యెను. ఐనను, విజయలక్ష్మీ సనాథు లెవరో తేలలేదు. సాయంకాల మారుగంటలకు ప్రతిదిన మెట్లో అట్లే యుద్ధ మాగినది.

ఐదవరోజున ఉదయవేళ ఆరుగంటలకు యథాప్రకారము యుద్ధమారంభ మైనది. రణము మొదలైన యొక గంటకే రణరంగము పీనుగుల కునికి పట్టయినది. గ్రద్దలు, రాబందులు, కాకులు, నక్కలు ఆ విశాల యుద్ధ మైదానమందు స్వేచ్ఛగా సంచరించుచు, కండుగభోజన మొనర్చుచున్నట్లున్నది.

నాటి మధ్యాహ్న కాలమందు కాటయవేమ చమూపతియు, నరసింహదేవుడును ముందేనుగులపై నెక్కి యుద్ధము జేసిరి ఆ యేనుగులకు గట్టిన యిరుప్రక్కల తొట్టెలయందలి యుద్ధభటులు ముందు జచ్చిరి. తరువాత నా మదేభముల మెడ క్రింద వ్రేలుచున్న తొట్టెలలోని శూలపాణులు జచ్చిరి. ఏనుగుల తుండములు సగమునకు తెగిపడినవి. అవి భయంకర దుఃఖ ఘీంకారరావ సంకులముగా నొకదానితో నొకటి ఢీకొన్నవి. అంతవరకును బాణపాతముల నొకరిపై యొకరు గురియించు కొనుచున్న వారిద్దరును, ఏనుగులు రెండును మిక్కిలి సమీపమునకు రాగా కత్తులతో కుంభస్థలములను జీల్చిరి. కొంచె మించుమించు రెండేనుగులు నొక్కసారి నేలగూలి చావునకై తన్నుకొన్నవి. అవి పడునప్పుడు కాటయవేమ, నరసింహదేవు లిద్దరును క్రిందకురికి గుఱ్ఱము లెక్కి మరల నొండురులు దాకిరి. గుఱ్ఱము లొకదాని మీదకు మరొకటి ముందు కాళ్ళెత్తి తీవ్రముగ సకిలించుచు మూర్కొన్నవి. ఖడ్గఘాతముల తో వారిరువురకును నొసటను, భుజములయందును రక్తమాగక కారుచున్నను కత్తులు "ఠంగు, ఠంగు"న శబ్దించుచున్నవి. వారిద్దరు నొకరి నొకరు చంపుకొను చిక్కని కోరికతో దీర్ఘ కరవాలములతో నొక్కసారి పురఃపీడనము జేయుగా అశ్వము లొకత్తిపోట్లకు నేల గూలినవి. వారు గుఱ్ఱములను గూడ విడిచిపెట్టక తప్పలేదు. అప్పుడు వారు సాధారణ పదాతి వీరభటులవలె నొకరిపై నొకరు విజృంభించిరి. ఒకరు కొట్టిన కత్తిదెబ్బ నొకరు తప్పించుకొని పోడు

చుకో యత్నపడుచుండిరి; చురుకుగ తప్పించుకొనుచుండిరి.
ఇంతలో నరసింహదేవుడు కాటయవేముని వామ భుజమందు
కత్తి గ్రుచ్చిలాగెను; అతని బుజము నెత్తురు కారుచుండెను.
కాటయవేముడు దానితో రౌద్ర సన్నిభుడై యా ఒడ్డెరాజు
డాలు నెగురగొట్టెను; వెంటనే వాని యెడమ భుజమున
ఖడ్గముతో తాను పొడిచి లాగెను. శీఘ్రముగ నాతని
కత్తిని రెండు ముక్కలుగా విరుగగొట్టెను. అతడు నివ్వెర
పోయి నెత్తురు కారుచు నట్లే నిలచెను. కాటయవేము
డాతని జుట్టు వట్టి ముందునకు లాగి తన కుడికాలితో
రొమ్ముపై నొక్క తాపు తాచెను. దానితో నరసింహ
దేవుడు నేలపై బడెను. అప్పుడు రాణ్మహేంద్రవర దండ
నాథు లిరువు రతనిని బందీ జేసిరి

తన ఆనందము మిన్నుముట్టగా కాటయవేము చమూ
పతి యింకను. యుద్ధ మొనర్చుచున్న గాడీయ సైనికుల
గుండెలు దద్దరిల్లునట్లు సింహనాద మొనర్చి "సంగ్రామ
పార్థుడై" నిలచెను.

తమ ప్రభువు పట్టుబడిన వార్తను వినిన ఒడ్డె, కళింగ
సైన్యములు యుద్ధమున కల్లోలపడెను. సంధిచిహ్నముగా
గాడీయ మంత్రులు ధర్మదార పట్టించిరి. యుద్ధ మాగినది.

బందీయైన నరసింహదేవునితో కాటయవేముడు మాట
లాడెను. అతడాతని పరాక్రమమును గొనియాడెను. నర
సింహదేవుడు నత శిరస్కుడై, "నేను మీకు సామంతునిగా
నా రాజ్య మేలుకొనుట కంగీకరింపు" డనెను. ఉదారుడైన
కాటయవేము డాతని ప్రార్థన నంగీకరించెను.

తరువాత నరసింహదేవుడు విడుదలచేయబడి సగౌరవముగా పురమునకు బంపబడెను.

గౌడాధిపతి కాటయవేమని, అల్లాడరెడ్డిని, అల్లయ వేముని, వీరభద్రయ్యను రాజలాంఛనములతో కటకపుర ప్రవేశము జేయించెను. వారి వెంబడినే కొండవీటి, రాజమహేంద్రవర సేనలును పురప్రవేశ మొనర్చినవి.

వీరుడైన నరసింహదేవుడు తన రాజధానియందు వారి కుచిత సత్కారము లొనర్చెను. ఒక్క యిరువది దినములు తెలుగువారి సేనలు వినోద విహారములతో, స్వర్గతుల్యమైన భోగములతో నచ్చట గడపినవి. కొండవీటి నుండియు రాజమహేంద్రవరమునుండియు సేనావినోదములకై వచ్చిన వేశ్యాంగనలు నాట్యప్రదర్శనము లు జరిపిరి; గాయకులు పాడిరి. నటీనటులు దేశినాటకము లాడిరి. వారితో పాటు నారాయణయ్య రామాయణ, భారతగాథ లితివృత్తములుగా భాగవతము లాడించినాడు. అట్లే ఓఢ్ర వేశ్యలును, నటీనటులు ననేకములైన విచిత్రవిచిత్ర నాట్యప్రదర్శనములును, నాటకప్రదర్శనములనుజరిపివిజేతలనానందాంబుధినోలలార్చిరి.

ఇరువదిదినములకు కాటయవేముడు తిరుగు ప్రయాణమున కాజ్ఞాపించెను. నరసింహదేవుడు రత్నములను, వజ్రవైఢూర్యములను, సువర్ణము ననేక పేటికలతోడ నొసగి కాటయవేముని సత్కరించెను. అతడు ప్రీతుడయ్యెను. వీరవాహినులతో నా మహాసేనాని బయలుదేరునప్పుడు నరసింహదేవుడు వచ్చి "మీవంటి వీరశిఖామణి కెన్ని కానుక లొసగినను దనివి నసదు. మీ ప్రభువైన కుమారగిరి భూ

నాథునకు నా కానుకగా మా కళింగారణ్యములలో దొరుకు శ్రేష్ఠమైన యేనుగుల నందనందలను గానుక పెట్టుచున్నాను. ఇది మాకు ప్రత్యేక సంపద" యనెను. దానికి కాటయ వేముడు మిక్కిలి యానందించి, "మీరు జెప్పినది నిజము. మేము మా గజబలమునకు గావలసిన మత్తేభములను సింహళ ద్వీపమునుండియే దిగుమతి చేసికొనుచున్నాము. మా మిత్రుడవచ్చి తిప్పయ వానిని సింహళమునుండి మాకు సమకూర్చును. మీ కానుకతో మా కుమారగిరి ప్రభువు మిక్కిలి సంతోషించు"నని చెప్పెను.

సేనలతో కాటయవేముడు పయనించెను. నరసింహదేవుడు కటకము దాటి కొన్ని క్రోసు లాయనను సాగనంపి వెడలిపోయెను.

కొండవీటి రాణ్మహేంద్రవర సైన్యములతో కాటయవేముడు తిరిగి వచ్చుచు ముఖలింగము, శ్రీకూర్మమును దర్శించి యచ్చటి శివకేశవులకు పూజలు చేయించెను.

కాటయవేముడు అల్లాడరెడ్డి కటకమం దుండగనే యువవీరులైన అల్లయవేముడును, వీరభద్రయ్యయు చిల్కసముద్రము అను మంచినీటి సరస్సు యొడ్డున విజయస్తంభము వేయించి వచ్చిరి.

ఆ సేనలు విశాఖపురియను జనపదమునకు జేరుకొని యుండ నియమించి, కాటయవేముడు నల్లాడరెడ్డియు,నాయన కుమారులును సింహాద్రిపై వేంచేసియున్న వరాహనరసింహస్వామిని దర్శించిరి. ఆ స్వామి నారాధించి కానులు కన్న

ముగా జదివించి, యా కొండ ప్రకృతి వైభవమును గొని యాడి, విశాఖపురి జేరుకొనిరి.

అచ్చటనుండి సర్వసైన్యముతో కాటయవేముడు రాజమహేంద్రవరమునకు బయలుదేరెను.

ఏడు

కాటయవేముడు విశాఖ జనపదమునుండి రాజమహేంద్రమునకు తిరిగి వచ్చుచు దారిలో నొడ్డాది మత్స్యవంశీయులను, ఎలమంచిలిని పాలించుచున్న చాళుక్య రాజులను గూడ జయించెను. కళింగ రాజ్యముపై దండయాత్ర పోవునప్పుడు తన దండనాధులు చెప్పినను వారు మిక్కిలి చిన్నరాజులని నిర్లక్ష్యము జేసినుగాని, తాను "కటక చూరకారుడై"న యుత్సాహములో తిరుగు ప్రయాణములో వీరిని లోంగదీసి కొని కొండవీటి రాజ్యమునకు రాష్ట్రాధిపతులుగా వారు వారి రాజ్యము లేలుకొనున ట్లంకగీరించి, చారొసగిన ధన మును, కానుకలను గొని పదునైదు దినములకు దిరిగి రాజ మహేంద్రవరము జేరుకొనెను.

అచ్చట సేనాధిపతి నాలుగు నెలలనుండి, అల్లాడరెడ్డి సహాయముతో రాజమహేంద్రసీమకు సంబంధించిన రాచ కార్యములను బరిష్కార మొనర్చుచుండెను. ఆతడు తూర్పు దండయాత్రలతో మిక్కిలి అలసియుండుటచేతను, అల్లాడరెడ్డి తనను కుమారగిరి ప్రభువును జూచినట్లే చూచి,

తుల్యమైన బంధు భావమును జూపుచుండుటచేతను, విశ్రాంతిగ నుండెను. ఆతనికి రాజకార్యములనుండి తీరిక గలిగిన వేళలందు కుమారగిరికి వేడుక చెలికాడైన నారాయణయ్యతో కాలక్షేపము జేయుచుండెడివాడు. నారాయణయ్య సంగీత నాట్యప్రదర్శనములను జరిపించుచు కాటయవేముని కా నాలుగు నెలలును నానందముగ కాలము క్రమించునట్లు చేసెను.

అట్లు నాలుగు నెలలు గడువగా, కొండవీటి తూర్పు రాష్ట్రమగు రాజమహేంద్రపురమునకు సంబంధించిన రాచరికపు సమస్యలన్నియు బరిష్కరింపబడినవి. కాని, ఆతని మనమున దెప్పుడును, పెదకోమటివేముడు దనపై జూపుచున్న శత్రుభావమును, రాజ్యభ్రష్టుడై దేశములు దిరుగుచు; నెచ్చటనైన తనకు బలమైన మిత్రుడు దొరికిన యెడల నాతనిని కని మసంగవలెనని యత్నించుచున్న అన్నదేవ చోడుడును, మెదలుచునే యుండిరి. తాను మహావీర్య సంపన్నుడై గజపతియైన నరసింహదేవునిగూడ యుద్ధమున నోడించినవాడు. అందుచేత తాను వంకరబుద్ధి గలవాడును, నీర్ష్యాళువులు నైన పెదకోమటివేముని, అన్నదేవచోళుని నరకు గొనసక్కర లేదని తనకు దానే సమాధానము జెప్పుకొని ఆ యాలోచనలను విడచుచుండెడివాడు. అల్లాడ రెడ్డియు, నారాయణయ్యయు నేకాంతముగ దనదగ్గరనున్నప్పుడెల్ల వారినిగూర్చియే మాట్లాడుచుండెడివాడు.

ఒకనాడు అల్లాడరెడ్డియు, మిత్రుడైన నారాయ

ణయ్యాయు దానును వాట్లాడుకొనుచుండిరి. అతడాలోచనా మగ్నుడై కొంతసేపటివరకును మాటలాడలేదు.

నారా: మీ రెప్పుడు వారిద్దరిః గూర్చియే ఆలోచించుచుందురు. మీ బుద్ధిబలమునకును, సైనిక బలమునకును, జాలని వారినిగూర్చి తరచుగ నాలోచించుట యనవసరము.

అల్లా: పెదకోమటి వేముడు కుమారగిరి ప్రభువును సింహాసన భ్రష్టుని జేయుటకు మీ రాటంక మనుకొనును. అది కారణముగా, మీ రనిన అతనికి గిట్టదు. అట్లే, అన్న దేవచోడుడు రాజ్యము మీవలన బోగొట్టుకొనినాడు గనుక, మరల తన పిత్రార్జిత మనుకొనునట్టి నిరవద్యప్రోలు రాజ్యము నెట్లయిన దిరిగి వశపరచుకొనవలె ననియు, గోదావరి పశ్చిమ సీమ కంతకు దా నేలికయైనచో బాగుండు ననియు ననుకొనుచున్నాడు. దానికి తోడు, వానికి యుభయ గోదావరి సీమలలోని చిన్న రాజులైన హైహయులును, ఉండిరాజును భార్యావలన సన్నిహిత బంధువు లగుటయు గలిసివచ్చినది. కాని, నే నెప్పుడును వానిపైనను, వాని బంధువర్గముపైనను నొక కన్ను వేసియే యుంచితిని. మీ రింత ఆలోచింప నవసరము లేదు. మనల నాత డెప్పుడును జయించలేడు.

కాట. వే: మీ రట్లనవలదు. అవకాశము వచ్చినప్పు డల్పబలులుగూడ మహాబలవంతు లగుదురు. వీ రిరువుర నెప్పుడును గనిపెట్టుకొనియే యుండవలయును. అట్లు కానిచో మనకు ముప్పు దప్పదు.

నారా: మనము వీరి విషయమై జాగరూకులమై యుండు టవసరమేగాని, మనము గజపతు లంతటి మహాబల సంపన్నులను గెలిచితిమి. అది యెట్లన, దారిలో ఎన్ని రాజ్యములను వశపరచుకొని, యాటగా, పాటగా వేశ్యాంగనల నర్తనముల జరిపించుచు, వీధి భాగవతము లాడించుచు, దేశి సంగీతముల వినుచు జయించితిమి. ఇక మీకు కష్టమైన దేమి!

కాట. వే: వీ రిరువురను జయించు టొక క్లిష్టసమస్య గాదు గాని, వీ రెప్పుడును వెన్నుపోటు బొడువ జూతురు.

అల్లా. రెడ్డి: మీ రట్లనినను, వా రిద్దరికంటె మీ రాజ్యతంత్ర జ్ఞానము మిన్నయే కదా?

నారా: అల్లాడ సేనాపతియు, ఆయన నలువురు కుమారులును మీ కండగానుండ, వారు మిమ్మేమియు జేయలేరు. నేను మీ కొక్కమాట చెప్పెదను. లోకాతిశాయి యగువానిని వానియందున్న విశేష శక్తి కారణముగ వానికేవిధముగను దుల్యులు కానివారు ద్వేషింతురు. అందుచేత, మీ ప్రతిభయే మీకు విరోధి. మీ ప్రతిభకు వారు మిమ్ము ద్వేషించుచున్నారు. లోకమందు విశేషగుణ సంపన్నుల కెప్పుడు నిట్టి బాధ తప్పదు.

అల్లా. రెడ్డి: మన నారాయణయ్యచెప్పినది సత్యము.

కాట. వే: నిజము కావచ్చును.

అల్లా. రెడ్డి: మీరు లీలగ తూర్పు రాజ్యములను జయించితిరి. కొల్లలుగా ధనమును రాజులయొద్ద కానుకలుగా

గడించితిరి. కుమారగిరి ప్రభువును మహారాజు నొనర్చితిరి. ఆయన కోరిక తీర్చిరి. ఇంత సంతోషసమయమున మీకీ యాలోచన వలదు

కా. వే: నే నిప్పు డా విషయ మాలోచించుటలేదు. మీరు చెప్పినట్లు నేను కుమారగిరి నాకు బావమరదియే కాక, ప్రియమిత్రుడగుటచే త్రికరణశుద్ధిగ నాయన కొఱకై నా జీవిత మంకితము జేసితిని. నా కంఠమున ప్రాణము లున్నంతవరకు నాతని యధికారమును ధిక్కార మొనర్చిన వారిని సహింపను. ఆతడు నాకు ప్రాణములో ప్రాణము. దాని కాతని యుదాత్త గంభీరమై, కళామయమైన శీలమే కారణము. ఒక్కొక్కప్పుడు నే నాతనిని డొడ్డాంబికకంటె నెక్కుడుగ ప్రేమించితి ననిపించును.

నా రా: ఇది యదార్థము. రాజ్యమందందరును నిదియే యనుకొందురు, మీ రొకరి కొకరు ప్రాణము వంటివారని

కాట వే: ఒక స్త్రీని ఒక పురుషుడు ప్రేమించును; ఒక పురుషుని ఒక స్త్రీ ప్రేమించును; ఒక పురుషు. మరి యొక పురుషుడు ప్రేమించుట అతని యందలి ఉదాత్త గుణములకు ప్రేమించుట యగును. అనగా, శరీరావధుల కతీతమైన యొక మహాభావమును ప్రేమించుటని నిశ్చితమగు విషయము. అం "దానందము దప్ప స్వార్థము లేనిచో దైవీయమగు ప్రేమ యగును. అది స్నేహము; అగ్ని వంటిది;—దానికి చదలంటవు. శరీరావధులను దాటునేని యిట్టి ప్రేమ పరస్పరము పురుషులయందు నుండ

మ్చును. కనుక ప్రేమ దైవపదార్థము. అట్టిమన్మ్యులు దేవతలవంటివారు. అదిఅరుదైన విషయము. కాళిదాస మహాకవి పోకడలో నాకెప్పుడు నీ తీరు పాత్రచిత్రణ కనిపించును.

అల్లా. రె: మా మనస్సు నర్థము జేసికొనుట కష్టము.

నా రా: ఇప్పుడు సరిగా కుమారగిరి ప్రభునివలెమాటలాడితిరి. ఆయన యూహాలు గూడ నిట్లే మానవ మనస్సముద్రాంతర్భాగములయందు సంచరించును. విశాలాకాశ గోళములం దెగురును.

కాట. వే: నీ మిత్రుడెంతటి సుకుమార స్వభావము గలవాడో నీకు దెలియునుగదా, నారాయణయ్యా!

నా రా: ఆ...... తెలియును.

అల్లా. రె: ఆయనవంటి కళామయజీవి, సత్పురుషుడు గనగ నుండరుడు.

కాట. వే: నారాయణయ్యా, నే నొక నిశ్చయము జేసితిని.

నారా: ఏమని?

కాట. వే: రేపటి యుదయమే మనము సేనలను దరలించుకొని కొండవీటికి ప్రయాణము సాగింపవలయును. అందుచేత నీవు దండనాథులకు నా ఆజ్ఞగా చెప్పుము.

నా రా: చిత్తము.

అల్లా. రె: మరినాలుగురోజులుండి పోవచ్చును లెండు.

కాట. వే: అట్లుకాదు. మీరు చూపుచున్న యభిమానమును, ఆదరమును గణనీయములు. ఇప్పటికే నాల్గు నెలలు గడచినది అచ్చట అప్పన పెద్దియు, రాయని బాచన్నయు మిక్కిలి భారమును మోయుచున్నారు - నేను అచ్చటకు పోయినగాని వారి కార్యభారము తగ్గదు.

అంతలో నారాయణయ్య సెలవు గైకొని వెడలి పోయెను. అల్లాడరెడ్డియు ప్రధానియొద్ద సెలవు గైకొని వెడలి పోయెను.

కొండవీటి సేనలను దరలించుకొని కాటయ వేముడు పదునైదు దినములకు వసంతునివలె, తిరిగి రాజధానికి వచ్చెను. రాజధాని యందలి పురుషులును, స్త్రీలును, రాజోగులు నతని విజయములకు మహానంద పరవశులై స్వాగతమిచ్చిరి. ఆ ప్రజల ఆదరాభిమానములకు సంతసించెను. తాను మహా విజేతయై రాజ్యము విస్తరిల్ల జేసినందులకు వారు ముగ్ధులై పూర్వ మెన్నడును లేని మహోత్సవములతో, వేడుకలతో దన్ను పురప్రవేశము జేయించుట ఆతనికి గర్వకారణమైనది

ఆతనికి శత్రుపక్షము వారైన మామిడి పెద్దన్నకును, మామిడి సింగన్నకును, పెదకోమటి వేము డనిన ఎంత గట్టి అభిమానమున్నను కాటయ వేముని బలపరాక్రమములకు, శౌర్యప్రతాపములకును నాతనిని మిక్కిలి యభినందించిరి.

కాటయ వేముడు నేరుగ రాచదేవిడీలోనికిపోయెను. అచ్చట కుమారగిరి భూపాలుడు తనకై కాటయ వేముడు

సమకూర్చిన మహావిజయములకును, తెచ్చిన శత్రురాజ్య సిరిసంపదలకును మిక్కిలి ఆనందించి, ఆతని నాదరపూర్వకముగా గౌగలించుకొని తన ప్రేమాతిశయమును ప్రకటించినాడు. అప్పన పెద్దియు, రాయని గాచన్నయు కూడ మేము మురచిన ఆనందమును బట్టలేక ఆ మహావీరుని అభినందన పూర్వకముగా పరిష్వంగ మొనర్చిరి.

కుమా: నాకై మీరు పూనుకొనిన రెండు పనులును సక్రమముగ నెరవేరినవి. ఇచట మన అప్పన పెద్ది మంత్రి రాజకార్యములను మీరు లేని లోటు లేకుండ నడపుచుండుటయే కాక; నా యూహాలు మాపు గొన్నట్లు, గృహరాజ సౌధ నిర్మాణమును బూర్తి చేసిరి. మీ రాకకై మేము స్వాతివానలకు ముత్యపుచిప్పల వలె నెదురు జూచుచున్నాము. ఇప్పుడు గృహరాజ సౌధ ప్రవేశమును, వసంతోత్సవములును నొకే పర్యాయము జరుపవలయును.

కాట. వే: మీ రెట్లు తలపెట్టిన నట్లే జరుపవచ్చును. మీ సుందరోహ ప్రపంచమును దివినుండి భువికి దెచ్చుటకే నేను పుట్టితిని. అనచి తిప్పయసెట్టికి కబురుపెట్టి మన గృహప్రవేశమునకు, వసంతోత్సవములకును గావలసిన సుగంధ ద్రవ్యములను బండ్ల మీద మోటుపల్లి రేవునుండి దిగుమతి చేయించి పంపించుమనట్లు చెప్పి పంపుడు.

కుమా: కస్తూరి, కర్పూరము, పునుగు, జవ్వాజి, గొజ్జంగి నీరు, హరిచందనము మున్నగు పదార్థము లన్నియు మా పినతండ్రిగారి కాలమునందు వలె దెప్పించి, వసంతో

త్సవములలో ఈ రాజధాని నమరావతీ పట్టణము గావింపవలయును. అచ్చట అందగత్తెలయిన అప్సరోంగనలగు రంభ, తిలోత్తమ, మేనక, లీలావతులు నాట్యము జేసినట్లు, రాజమహేంద్రపురము, మండపేట, పలనేఁ, దక్షారామము, గుంటూరు, విజయవాడ, నెల్లూరు మున్నగు ననేక సీమల నుండి సౌందర్యవతులు, నాట్య విద్యా వైభవోపేతులు, గానసరస్వతులు నయిన వేశ్యాంగనలు వచ్చి నేత్ర తర్పణముగ నర్తింపవలయును. కవులు వసంతగీతము లాలపింపవలయును. చిత్రలేఖనా భోగమైన ఆనందముతో, తద్గతభావ సౌందర్యముతో తెలుగుజాతి మనఃకుహరోద్గతమై బ్రహ్మానంద తుల్యమయిన,ఆనందము వెల్లువలై తెలుగుజాతి కిసిమె పత్వ మబ్బవలయును.

అప్పా పెః ప్రభువు భావనా బలము సుందరమే కాక పరమ సుకుమారము.

రాయ బా: నిజము. ప్రభువు అదృష్టవంతుడు. ఆయన పినతండ్రిగారి రోజులలో నభివృద్ధి చెందిన రెడ్డి రాజ్య సిరిసంపద లీనాడు కాటయ వేముని తూర్పునాటి దండయాత్రలతో నభివృద్ధి జెందుటయే కాక, అంతకంటె సార్థకమైనవి. కొండవీటి రాజ్యము లలితకళా సరస్వతీ నిలయమై యొప్పారుచున్నది.

కాట. వే: నేను పేటికలలో భద్రపరచి తెచ్చిన వైశ్వర్యమున కొంత భాగము మాత్రమే మనము భోగములకు వెచ్చింపవచ్చును.

రాయ. బా: మూడు వంతుల రత్నరాసులను, బంగా

రమును, వజ్రములను శాశ్వత ఖజానాలో వేసి, యొకవంతు తాత్కాలికోపయోగమునకై నిత్యోపయోగమయినఖజానా యందుంచగలుగుదుము.

కుమా: అట్లే చేయవచ్చును.

ఈ విధముగ వారాలోచించుకొనిన వెనుక, కాటయ వేముడు దాను దెచ్చిన ధనపేటిక లన్నింటిని ఆయవ్యయ శాఖవారి కప్పగించి, తన మేడకు బోయెను. అచ్చటనుండి కొంతసేపు తన విశ్రాంతిభవనమునం దుండి, తరువాత దొడ్డాంబిక, వారిహారాంబికల మేడలకు బోయెను.

వారు తమ పతి తూర్పునాట గొప్ప విజయములను బొంది బహుకాలమునకు తిరిగివచ్చుటచేత, రెండు సంతోష సాగరములు పొంగి తమ కెరటాల హస్తాలతో చెలియలి కట్టపై బడుచుకొన్నట్లు వారిని హృదయమున కెగబ్రాకి, యాక్రమించుకొని, మహానందము నొందిరి.

దొడ్డాంబిక, వారివారాంబికల హృదయములలో నవ వసంతాగమములతో రాగరంజితములై పల్లవించినవి; మనోహరములయిన జంట పుష్పములమీద రాగ పుష్పరసమునకై నిరంతరమును వ్రాలు పుష్పంధయ ప్రౌఢ మనోజ్ఞ మూర్తియై కాటయవేముడొప్పారెను. దక్షిణ పవన ప్రౌఢ మూర్తి బల్లిదుడై బంధుర లతానికుంజములందును, వనములందును, మాధురీ నిహిత కించిదుష్ణ శీతలగతి వర్తించుచు సుఖాస్పదుడైనట్లు కాటయవేముడును సుఖాస్పదుడయ్యెను. పరభృత కంఠ నిర్యాతామృత పంచమస్వర మహిమాయత

హృదయుడయి యా మహావీరుడు మదన వసంతు లను నిద్దఱు నెచ్చెలులను దనకు సామంతుల నొనగించుకొని రాజ్యపాలనా సామర్థ్యమె తనదో, రాగ సామ్రాజ్యపాలనా దక్షతయు నంతటిదై యా వసంత దినములలో ప్రశాంత శృంగార సీమా పర్యటనన్నవ దినాధినాథుడయి భాసిల్లెను.

"తానెల్ల కృష్ణుడు స్వర్గనాథుడు గాడు. తన బావమరిదియు, ప్రభువు నయిన కుమారగిరియే నాకపతి. తా నా యింద్రునకు సేనాధిపతియు, మంత్రి బృహస్పతియు నై యున్నాడు. అంతియే కాన తా నాతడు కాడు. తన భుజ బలమును, బుద్ధిబలమును కుమారగిరి నింద్రునిగా జేసినవి అది రాజ్యమందలి ప్రజలందరకును దెలియును. తన శాపు లయిన అప్పన పెద్ది, రాయని బాచన్నలకు దెలియును. కడకా విషయము తనకు ప్రతిస్పర్థులయిన పెదకోమటి వేమ, అన్నదేవచోళులకును దెలియును వీరును వారును ననేల, అది తన ప్రియురాండ్రయిన యిల్లాండ్రకును తనకును మిక్కిలి దెలియును ఎద్దాని యందలి సత్యమెవ్వారికి దర్శనీయమైనను, నదృష్టము బెట్టిపుట్టనివాని కదృష్టము బట్టదు; అదృష్టము బెట్టిపుట్టినవాని కదృష్టము పుట్టిన కాలమందు దూరదృష్టము పట్టదు. అది పుట్టుటగాని, ఇది పుట్టుటగాని మానవుల యదుపాజ్ఞలలో లేదు" అని తనకు సుఖవ్యవధాన సమయమందు దాత డొకడు వసంతకాలమున దల పోసికొనుచుండెను

ఇంతలో నవచి తిప్పయసెట్టి తన్ను చూడవచ్చినట్లు

కబురు వచ్చినది. ఆత డప్పటికి హరిహరాంబిక మేడల యందు తన కుమార్తె యగు హరిహరాంబను, అని తల్లిని దగ్గర కూర్చుండ బెట్టుకొని చిన్నపిల్లలతో బ్రొద్దుబుచ్చు చుండెను. వారు తన ప్రణయ వసంత వనమం దావిర్భవించిన రెండు ఫలములు; తనకు రెండు ప్రతిరూపములు; తన సుందర రూపమునకు పునఃరూపములైన రెండు కరువుపోసిన బొమ్మలు. తా నా పిల్లలను తన కంటె సదృష్టవంతులను జేయవలెను. తన పిల్లలకైనను తా నఖండమగు సదృష్టమును దెచ్చిపెట్టలేదు. ఎందులకు? వారు తన సంతానమే కదా! అది పూర్తిగ తన చేతులలో లేదు. కాని తవరకు దాను వారి సదృష్టవంతులను జేయగలడు. వారి సదృష్టవంతులను తనకు జేతనయినంతవరకైనను జేయవలయు నన్నచో వారిరువురను అల్లాడరెడ్డి కుమారులగు అల్లయవేమునకు హరిహరాంబను, వీరభద్రయ్యకు అనితల్లిని ఇచ్చి వివాహము జేయవలయును. వారు వారి తండ్రి యంతటి వీరులు. తనకు తూర్పునాటి దండయాత్రలలో ఆ కుమారకు లిద్దరును దమ తండ్రితో సమానముగ తనకు నండగా నిలచిరి. వారు తనకు పితృతుల్యమైన గౌరవమును నెఱపినారు. అయినను నిదిఇప్పటి మాట కాదు; ఇంకను పది సంవత్సరముల నాటిది. ఇట్టి యూహాలతని యేకాంతమున సాగుచునే యున్నవి. ఇదివరకు రాజ్మహేంద్రవర పురమునం దున్నప్పుడుగూడ తన కిట్టి యాలోచనలే వచ్చినవి. ఇది తన మేధస్సుకొక రుగ్మత కాదు గదా! కావచ్చును; కాకపోవచ్చును" అనుకొనుటతో నతని కవి ఇంక రాలేదు.

అవచి తిప్పయ్యసెట్టి తన కొఱకు వచ్చినాడనిన వార్తనువరచి యాలోచించినాడు. ఆ యాలోచన సాగగా అతడు తనకై తన హర్మ్యమునందు వేచి యుండునని గుర్తు వచ్చినది అప్పుడు వెంటనే లేచి వెళ్ళినాడు.

అవచి. తి: మహా విజేతకు నమస్కారము.

కాట. వే: ఏదియో నాకు క్రొత్త బిరుదు నొసగు చుంటివే!

అవ. తి: నేను మీ వంటి మహనీయులకు బిరుదు లివ్వగల దక్షత గలవాడను కాను గదా! ఉన్నది యంటిని.

కాట. వే; అట్లందువేమి! నిరతసేవా వశీకృత శివు డవు; కోటీశ్వరుడవు విశేషించి కుమారగిరి ప్రభువున కాప్తుడవు. బిరుదు లిచ్చు దక్షత నీ వంటివారికి గాక మరి యెవరికుండును?

అవ. తి: అభిజ్ఞాన శాకుంతలాది కవి ప్రభుని నాటక ములను వ్యాఖ్యానింపగల మీవంటి రసజ్ఞులయిన పండితులు సమర్థులు-లేదా, నాట్య సంగీతాది శాస్త్రముల యందు కూలంకష ప్రజ్ఞ గల కుమారగిరి ప్రభుని వంటి పండితులు; సహృదయులును దక్షులు. నాకేమి తెలియును?

కాట. వే: కప్పలి, జోంగులు అను నావలపై విదేశ వాణిజ్య చక్రమును, దేశీయ వర్తకమును నొక్కచేతిమీద త్రిప్పుచున్న గణనీయత దెలియును.

అవ తి: వాణిజ్యమును మా వైశ్యసంఘముగాని, బలాంజ్య సమయములుగాని, మాల్వ, మహారాష్ట్ర వర్తక సంఘములుగాని చక్కగ నడపగలుగుటకు మీరే కారణులు గదా! మీ మామగారైన వీరాన్నవోతారెడ్డి మహాసీయులు. ఆయన మా వర్తక సమయముల నన్నింటిని స్వయం సత్తాధికారము గలవిగా జేసిరి. మా పన్నుల భారమును దగ్గించిరి. ఆయన ' కా దండములను, 'కద్దాయములు' అను పన్నులను తగ్గించుటచేతనే మేమిల్లు బ్రదుక గలుగుచున్నాము. మీరు రాజ్యమును శత్రునిర్భేద్యము జేసి, శాంతి భద్రతలు నెలకొనునట్లు చేసినారు అట్టిచో మా వాణిజ్య మభివృద్ధి జెందుటకేమి? అందుచేతనే నుమ్ము మహా విజేత యుంటిని.

కాటయ వే: (ఇంక నతని పొగడ్త వినుట కిష్టపడక) అది సరేకాని మా వర్తమానము చేరినదా?

అవ. తి: ఆ, చేరినది. అప్పుడే మా వణిజ సమయముల కాజ్ఞలుగూడ నిచ్చితిని.

కాటయ వే: ఏ యే పదార్థజాలము పరదేశములనుండి దెప్పించుట కేర్పాట్లు జరిగినవి?

అవ. తి: అనవేమారెడ్డిగారి కాలమున వసంతోత్సవములకై నా తండ్రి దేవయసెట్టి గారు యే విశిష్ట వస్తువులను దెప్పించినాడో; మరల నవి యన్నియు దెప్పించుచుంటిని. ఏలకులు, లవంగములు, మిరియములు, కస్తూరి, పునుగు, అగరు,

జవ్వాజి, చందనము, హిమాంబువు, కుంకుమపువ్వు, కర్పూ రము మున్నగు నన్ని ద్రవ్యములను పంజార, సింహళము, జలసోంగీ, హురుమంజి, గోవ, యూ॥వ, భోట, చీని, రమ ॥, తరుణాసీరి, తవాయి ఆదిగాగల విదేశములనుండి తెప్పించు చుంటిని ఆ గణనీయమైన వస్తుసమూహముతో కుమారగిరి ప్రభువు కర్పూర వసంతరాయ డనిపించుకో వలయును. అదె నా కోరిక.

కాటయ వే: కానిమ్ము. నీ కోరిక తీర్చుకొనుము.

అవ. తి: మీ కొక్కమాట చెప్పవలయును.

కాటయ వే: ఏమి?

అవ.తి: మొన్న నేను మోటుపల్లికి పోయినప్పుడొక రహస్యము దెలిసినది. పెదకోమటి వేముడును, అన్న దేవ చోడుడును గలిసి కొండవీటిపై దండెత్తుటకు సేనలను సను కూర్చుకొనుచున్నారట. మీరు అప్రమత్తులై యుండవల యును. అదీ విశేషము.

కాటయ వే: (నవ్వి) నేనును వారిని గురించియే ఆలో చించుచున్నాను. చంద్రవోలునుండి వారెప్పుడు వచ్చినను బుద్ధి చెప్పి పంపగలను

అవ. తి: అది రణరంగమున గదా!

కాటయ వే: అదియే నే ననుచున్నది ఈ పర్యా యము వారిద్దరను దేహములు జర్ఝరితములుగా గొట్టి పంప దలచితిని. పూర్వము నీపర్యాయ మీ చీడపురుగులను విడువదలచ లేదు.

అవ. తి: బాగుగనున్నది. మరియొక విన్నపము. ఈ రహస్యము నేను జెప్పిన ట్లెవరికిని జెప్పవద్దు. ఇది యాతనికి దెలిసినచో పెదకోమటి వేముడు నన్ను బ్రతుకనీయడు.

కాటయ వే: నీవు మా కాప్తుడవు నేను నిన్నేల బాహిర పెట్టెదను? అట్లు కలలోనైన తలపకుము.

అవ. తి: చిత్తము.

తిప్పయ కాటయవేమునియొద్ద సెలవుగైకొని వెడలి పోయెను.

తరువాత నా ప్రధానమంత్రి, చెలుగోటి రాయన నాయకుని, గజరాజు తిప్పానాయకుని మినహాయించి సర్వ సేనాపతులను రప్పించి వారు వసంతోత్సవ సమయము లందు గూడ అప్రమత్తులై మెలగవలె ననియు, నెప్పుడైన సంగ్రామమునకు సిద్ధముగ నుండవలెననియు రహస్యముగ చెప్పి పంపెను.

శ్రీ చక్రవర్తుల శ్రీనివాసులును, శ్రీ కందాళ అయ్యావారలును ఈ చైత్రశుద్ధ విదియనాడు నిర్ణయించిన ఉదయ మూరు గడియల ముహూర్తమునకు, కుమారగిరి భూకాంతుడు మంగళవాద్యములతో దేవేంద్రుడు వైజయంతి దివ్య హర్మ్యమున శచీ సమేతుడై ప్రవేశించినట్లు, మల్లికాంబా సనాథుడై గృహరాజ సౌధమున బ్రవేశించెను.

బ్రాహ్మణులు వేదమంత్రములను జదివిరి. ఆ ప్రభువు

మల్లికాంబతో పీటలమీద కూర్చుండి సమంత్రముగా నాది లక్ష్మి కామేశ్వరీదేవిని మనసార పూజించెను. ఆ జగన్మాత తన సిరుల నిసుమడించ జేసిన దుకు చేతులు జోడించి సమస్కరించుకొనెను. మంత్రులు, సామంతులు, దండనాథులు, బ్రాహ్మణులు, ప్రముఖ రాజోద్యోగులు వారి భార్యలు నందరును నా గృహప్రవేశమున కచ్చట జేరుకొని, ఆ సుందర భవనము నందలి గోడలమీద చిత్రింపబడిన గోపాలదేవుని చిత్రవిచిత్ర జీవిత విశేషములను ఆకర్షణీయముగ సమర్చబడిన సాలభంజికలను, చక్కగ నిలిపిన వాయు యంత్రములను, అందముగా నిర్మించిన జాలకములను, ద్వారములను, గదులను జూచి యానందించిరి.

మేడ కెదుట తూర్పువైపున నొక కమలాకరమున్నది. ఆ తామర చెరువులోని కమలము లన్నియు విచ్చుకొని యుదయ సవితుని యందు దమ సువాసనను గలిపి, యమ్మవారికి కైమోడ్పు లొనరించుచున్నట్లు ఆ మేడ కిటికీల నుండియు, ద్వారముల నుండియు లోపల బ్రవేశించి యాండు లక్ష్మి కామేశ్వరీ సుందర విగ్రహము నంతను స్పృశించుచున్నవి. అచ్చట పూజచేయుచున్న కుమారగిరి భూనాథుని మేన సురభిళ పరివేష్టనము లొనరించుచున్నవి. ఆ మేడ యొంటి స్తంభము మీద నిశ్చలముగ నెట్లు మనోజ్ఞముగ నిలచినదో అట్లే కుమారగిరి ప్రభుని మధురభక్తి యుతమైన కళామయ జీవితసౌధము భావనాబలముమీద నిలచినది.

ప్రభువు అమ్మవారిని పూజించి, పీటలమీదనుండి

లేచిన వెనుక బ్రాహ్మణులకు ఘనముగ దక్షిణ లొసగి సత్కరించెను భూదాన, గోదాన, సువర్ణదాన, వస్త్రదాన, అన్నదానము జేసినాడు.

సాధారణ ప్రజలు మొదలు సామంతులవరకు నంద రును, తమ ప్రభువుయొక్క సుందరసౌధ భావ సమున్నేమమును, అప్పనపెద్ది మంత్రి శ్రద్ధాళువై దానిని నిర్మింపజేసిన విధానమునకును నాశ్చర్యచకితులైరి. ఆ మేడకు నాలుగు వైపులను చెంగలువల తీవ లల్లుకొనిన నీరాకరము లున్నవి. వెన్నెల గాత్రుల యందా విచ్చుకొనిన కోక నదసమూహ ముల మీదనుండి వచ్చు గాలి, వాయు యంత్ర ప్రచాలి తమై యన్ని గదులయందు నావరించుకొనును. పగలు పద్మినీ కాంతుడైన భాస్వంతుడును, నిశాసమయములందు కోకనద కాంతుడైన చంద్రదేవుడును తమ సతులతో నా సౌధరాజ మందు వేంచేసియున్న ఆదిలక్ష్మి కామేశ్వరిని దర్శించి; స్తుతించి పోవుచున్నట్లనిపించును.

కుమారగిరి రాజు తన కృతజ్ఞత తెలియజేసికొనుటకో యన గృహప్రవేశమును, పూజలు, బ్రాహ్మణ సత్కార మును ముగిసిన వెనుక అప్పనపెద్ది మంత్రిని సమీపమునకు బిలిచి చీనిచీనాంబరములును, పసిడియు తాంబూల మునిచిన క్రొత్త పళ్ళెరము దుంచి, కాటయవేముని జూచి నవ్వుచు నాయన కొసగి "ఈ సౌధ నిర్మాణ విషయమందు మీరు పొందిన శ్రమ కిది మా సత్కార" మనెను. అప్పనపెద్ది "మహాప్రసాద" మని యా పళ్ళెర మందుకొనెను. తరువాత

నా ప్రభువు రాయుడు భాస్కర మంత్రిసమానుడును దన కత్యంతము సన్నిహితుడునైన రాయనమంత్రిని, కవియు సంప్రతియునైన రాయని భాచన్న సెట్టిని సత్కరించి "ప్రధాని తూర్పునాటి దండయాత్రల ముగించుకొని వచ్చువరకును కొండవీటి దుర్గాధిపత్యము వహించిన దాని కిది సత్కార" మని యాయన కాదరపూర్వకముగా నొసగెను. అప్పటి కా శుభకార్యము ముగిసినది.

మూడురోజులు గడచినవి. ఆనాడు చైత్రశుద్ధ పంచమి. వసంతోత్సవములు నాడు మొదలైనవి. కొండవీటి రాజధాని యందే వైపున నే ఇల్లు జూచినను మామిడితోరణములతో విరాజిల్లుచున్నవి. ఏ యువతీ యువకులుగాని, ఏ దంపతులుగాని, ఏ వృద్ధ దంపతులుగాని వయోభేదము లేకుండ నందరును తలకు స్నానములుజేసి నూత్న పరిధానములు గట్టుకొని తమ లోగిండ్లయందు పూజామందిరములలో శుచిగా శివాశివులను, లక్ష్మీనారాయణులను, శచీపురందరులను, రతీమన్మథులను సమంత్రముగా నావాహన జేసికొని నిలువుకొని త్రయోదశివరకు ప్రతిదినమును తొమ్మిది పిండివంటలతో నా దంపతులకు హేమాద్రి ప్రోక్తమైన వ్రతకల్ప విధానమున బూజించుచు నైవేద్యము లిడుచుండిరి.

కుమారగిరి ప్రభువును, కాటయవేముడును దమ ఇల్లాండ్రతో రాచదేవిడీలోని వారి సౌధముల యందలంకరింపబడిన పూజామందిరములలో మన్మథదేవుని నెచ్చెలియైన వసంతుని విగ్రహమును, రతీమన్మథుల విగ్రహములను

నిలుపుకొని దినదినము చైత్రశుద్ధ త్రయోదశిపరకును శ్రద్ధాసక్తులతో పూజించి, మధ్యాహ్న సమయములయందు సభాభవనమున రాచవారందరును; మంత్రులు సామంతులు నందరును జేరి నాట్యప్రదర్శనములపోటీలను నాటకములపోటీలు వేశ్యలచే గోష్ఠికలాప భామాకలాపముల పోటీప్రదర్శలను దిలకించుచుండిరి. ఇంద్రజాలికులు తమ విద్యా ప్రదర్శనము లు జేసి ప్రేక్షకుల నాశ్చర్య సాగరమున నోలలాడించుచుండిరి. అప్పుడప్పుడు దేవిడీలో పోటీకు స్త్రీ ప్రదర్శనములు జరుపబడుచుండెను. ఇట్లు ఎనిమిదిరోజులు తమ ప్రత్యేక విద్యా ప్రాచుర్యమును జూపి రాజ్యమునందు నలుమూలల నుండియు వచ్చిన వేశ్యలు, నటులు, విటులు, గాయకులు, మల్లురు నైంద్రజాలికులు కుమారగిరి ప్రభువుచే ప్రథమ, ద్వితీయ శ్రేణులుగా సత్కరింపబడి పరితోషించుచుండిరి. ప్రతిదినమును ప్రదోషవేళ కితర కార్యక్రమము లన్నియు ముగిసి, సత్కారములు జరిగిన వెనుక నొక రెండుగంటలు విశ్రాంతి యుండును. ఆ సమయమునకు రాచవారు నక్తము లుందురు గనుక మరల స్నానము లాచరించి, పూజముగించుకొని యల్పాహారములను భుజించి సభాభవనమునకు వత్తురు. అచ్చట కుమారగిరి ప్రభువు, కవిపండిత సభలు జరిపించును. అది పూర్తియైన వెనుక నా పండితులను, కవులను పారితోషికముల నొసగి పంపివేయును. అటువెనుక ప్రతిరోజును కొందరు సంస్కృత కవులను రెండుగంట లచ్చటనే నిలిపి కుమారగిరి తాను వ్రాయుచున్న 'వసంత రాజీయ' మను

నాట్యశాస్త్రమునుండి కొన్ని భాగము లొక గంట వినిపించుచుండెను. తరువాత ప్రధాని కాటయవేము డాయన రచియించుచున్న 'కుమారగిరి రాజీయ' మను కాళిదాస నాటకత్రయ వ్యాఖ్యాన మొకగంట వినిపించుచుండెను. ఇట్లెనిమిది రోజులు గడచెను.

అది వసంత నవరాత్రములలో తొమ్మిదవరోజు. నాడు త్రయోదశి. రాజధాని యందలి స్త్రీ పురుషు లెల్లరును మజ్జనమాడి వారి వారి తాహతులకు తగినట్లు క్రొత్త పుట్టములను గట్టుకొనిరి. స్త్రీల క్రొత్త వలువలలో ననేకములయిన రంగుచీరెలును, కంచుకములును, చూపర కన్నులు మిరుమిట్లుగొల్పునట్లున్నవి. రాజ్యమునందలి సంపన్న గృహస్థులు వెలిపట్టు, నీలిపట్టు, హొంబట్టు, ఫులిగోరుపట్టు ఉదయరాగపుపట్టు, నేత్రపట్టు, వజ్రపట్టు లను నెన్నియో రకముల పట్టువస్త్రములనే కాక, అందు నలుపు, పసుపు, ఎరుపురంగుల పట్టు ధోవతులను గట్టుకొనిరి. రాచస్త్రీలు పట్టుచీరలలో హంసావళులు, హరిణావళులు, జలపంజరములు, రత్నకీలితములు, తారామండలములు ననుబట్టుచీరల నాకర్షణీయ విధానమున సవదరించుకొని, వాని కనువైన పట్టురైకల ధరించిరి బ్రాహ్మణస్త్రీలు శ్రీరామతోపులు, ద్రౌపదీ స్వయంవరంబులు, కర్పూరగంధులు, శ్రీతోపులు, రుద్రాక్షపన్నెలు, పూజాబంధములు నను చేనేతచీరలను ధరించి ముచ్చటగ నుండిరి. ఇతరజాతుల స్త్రీలందరును కామవరములు, సూరవరములు, కంటకి పన్నెలు,

పుష్పొడివన్నెలు నను నందమైన వలువల ధరించి వానికి జతయైన రంగు రైకల దొడిగిరి. పేదలైన కుటుంబములలోని వనితలు చందనకావులు, బొమ్మంచులు, పట్టెడ కావులు నగు చీరలు ధరించి వానికి నప్పు చక్కని రైకల బిగించుకొనిరి. వేశ్యాంగనలు రాజ్యము నందలి ప్రసిద్ధములయిన తూర్పునాటి సీమలనుండియు, దక్షిణోత్తర సీమలనుండియు వసంతోత్సవములకు వందలకొలది వచ్చియుండిరి. వారు వేటచాళ్ళు, తారామండలంబులు, లక్ష్మీవిలాసములు, మదన విలాసములు, తురగావళులు, గజావళులు, శ్రీకృష్ణవిలాసములు, వసంత విలాసములు నను పేరులుగల జగన్మోహనములయిన చీరలు గట్టుకొని వానికి కుదిరిన రంగు రైకలుధరించి మన్మథ దేవుని సేనలో ప్రధాన సేనా దళమా యనిపించునట్లుండిరి.

ఇక మగవారిలో రాచవారు, మంత్రులు, దండనాథులు ఎన్నో రకముల సన్న బట్టుపంచెలను ధరించిరి. సాధారణులైన కుటుంబములు చేనేతలు, అద్దకములు, చెంగావులు నైన దోవతులు దొడిగిరి. రాచవారు నిండుచట్టలను, సామాన్యు లరచట్టలను ధరించిరి. కూలియు నాలియు జేసికొని జీవించు సామాన్య జీవనులుగూడ నా వసంతవేళ క్రొత్త చెంగావులను ధరించి, ఎఱ్ఱని యుత్తరీయములను పైనివేసికొని రాచవారి ననుసరించి వారును, రకరకముల పూసల పేరులతో, వెండి, రాగి కంటెలతో, కర్ణాభరణములతో, కంకణములతో, కడియాలతో నొప్పారుచుండిరి.

పుర స్త్రీలందరును కళ్యాణపు బొట్టులు, చుక్క బొట్టులు, కుంకుమబొట్టులు, తళుకుబొట్టులు బెట్టుకొని మొగ ముల నంద మినుమడించుటకై మొగలి పుష్పొడిని, లొద్దుగ పుష్పొడిని ముఖములకు పూసికొని తళతళ లాడుచుండిరి. పునుగు, జవాది, కస్తూరి మేన నలదుకొని గుబగుబలు గొనుచుండిరి.

వేశ్యలు, వారి విటులు జతలు జతలుగ కొండవీటి వీధులలో హేలగా చేతులు జేతులు బట్టుకొని వయ్యారి నడకలు పోవుచు, పట్టణమునకు పడమటి పొలిమేరలోనున్న సుందరోద్యానమునకు బోయిరి.

ఆ వేశ్యలు, వారి ప్రియులు బోవుటతో జతలు జతలుగా పుర స్త్రీలందరును వారి భర్తలతో నిస్సంకోచముగా, లీలగా మాట్లాడుకొనుచునే వీధుల వెంబడి నేగి యాతోటకు జేరుకొనిరి.

బీదవారు, ధనికులు నను భేదభావ మానాడెచ్చటను గానరాదు. అందరు స్త్రీలు, పురుషులు ఉదయము 10 గంటలకు భోజనాదులు పూర్తి చేసికొని, తినుటకు కావలసిన మధుర పదార్థములను జేతపట్టుకొని యా విశాలోద్యానముల కేగిరి.

ఆ పట్టణపు బావులలో, తోటలలో, పునుగు, జవ్వాజి, కర్పూరము, కుంకుమపువ్వు, కస్తూరి, చందనము, పన్నీర

మున్నగు సువాసనా ద్రవ్యములతో తావులు గుబాళించు చుండెను.

అంతలో శుభ్ర వసనముల ధరించి, యలంకరించు కొని రాచవారందరును స్త్రీ పురుష భేదములేక దాదులచే పెద్ద పెద్ద పళ్ళెరములతో కావలసిన సుగంధ ద్రవ్యములు మొదలగు పదార్థములను గైకొని, వారి పతులు వారి కొంగులు బట్టుకొని వచ్చినట్లు రాగా, కాలినడకనే యా వన మును జేరుకొనిరి.

అచ్చట బ్రాహ్మణులైన పురోహితులు మన్మథునకు మందిరము గట్టిరి. ఆ మందిరమునకు అరటిచెట్లను స్తంభ ములుగా నిల్పిరి. తొమ్మిది వేదికల నేర్పరించిరి. ఒక్కొక్క వేదికను పునుగు, జవ్వాజి, కస్తూరి, కర్పూరము, అగరు హిమాంబువు, ఘుసృణము, చందనము, పచ్చకర్పూరము లతో మెత్తి యొక్కొక్క దానిపై శివపార్వతులను, లక్ష్మీ నారాయణులను, సరస్వతీదేవిని, శచీపురందరులను, శ్రీవల్లీ సుబ్రహ్మణ్యులను, రతీమన్మథులను గంధర్వదంపతులను, కిన్నెరదంపతులను, విద్యాధర యుగళమును నిల్పి మందిర ముల నన్నింటిని ముత్యములతో, రత్నములతో, వజ్రము లతో నలంకరించిరి.

పురవీధులలో బోయిన స్త్రీ పురుషు లందరును ప్రేమ గీతముల నాలాపించుచు బోయిరి.

ఆ వెనుక తన పట్టమహిషి యైన మల్లికాంబ తోడను, భూలోకాప్సరోంగనయైన లకుమా కళామయ మూర్తియు. వారిరువురి ననుసరించి యా దక్షిణ నాయకు

డైన కుమారగిరి ప్రభుని ప్రియురాండ్రైన యువతీ సుందరీ మణులును దాసదాసీ జనులతో వెడలిరి. ఆ తరువాత కాటయవేముని ఇల్లాండ్రగు దొడ్డాంబికా, హరిహరాంబిక లును వారి వెనుక కుమారగిరి కాటయవేములును తోటలకు బోయిరి. వారు పోవుచున్నప్పుడు భట్టులు వారి బిరుదావళులు చదువుచుండిరి. ఆ బిరుదుల పఠనము మధుర సాహితీ బంధు రమై వినువారి కానందజనకముగ నున్నది.

ఆ తోటలలో చక్కగ నలంకరింపబడి,నిర్మించిన డేరా లతో కుమారగిరి ప్రభువు ఆయన ప్రియురాండ్రు నుండిరి మరికొన్ని డేరాలలో కాటయవేముడు నాయన ఇల్లాండ్రు నుండిరి.

వేశ్యలు నర్తించుచుండిరి. వారి పాట శిఖామణులు వారి నభినందించుచుండిరి. మేళతాళములు సాగుచున్నవి. గాయకులు పాడుచుండిరి. కొందరు స్త్రీలు వారి యందము నద్దములలో జూచుకొనుచు దమ ప్రియులను నొక్కిరి చు చుండిరి. కొందరు శంఖములు పూరించుచుండిరి. కొందరు స్త్రీలు, పురుషులు, రుంజలు, సపిరీలుగొని వాయించుచుండిరి. కొందరు మద్దెలలు, డోళ్లు వాయించుచుండిరి. జనసందోహ ముల పల్కులు, అరుపులు, నవ్వులు, వాద్యఘోషలు, గాన ములు నన్నియు గలిసి ధ్వనికల్లోలిని సాగుచున్నది. ఏ వైపు జూచినను ఆనందదేవతా బహురూప నాట్యమై తేజరిల్లు చున్నది.

అప్పుడు శాస్త్రోక్త విధానముగా కుమారగిరి మున్నూ రుతీమన్మథులను మిగిలిన జంటలను తొమ్మిది మందిరములం

దును అప్పుడే వేశ్యాంగనలు కోసి తెచ్చిన పుష్పములతో పూజలొనర్చి వెలుపలికి రాగా, ఆయన దేవేరియు, ప్రియురా సదృశీప్రియమైన లకుమాదేవియు, తక్కుంగల ప్రియురాం డ్రును ఆయనపై వసంతము జల్లిరి. ఆయన వారిపై జల్లెను. అప్పుడు అనేకములయిన వాద్యములు పెద్దగా వాయింప బడినవి. స్త్రీ పురుషు లందరును వారి వారి భార్యలపై ప్రియులైన వేశ్యాంగనలపై వసంతములు జల్లిరి. ఒకరి నొకరు పూచెండ్లతో సయ్యాటముగ గొట్టుకొనిరి. స్త్రీలు పరువెత్తుచుండగా వెంబడించి పుష్పగుచ్ఛములతో గొట్టు శృంగార పురుషులును; పురుషులు పరువెత్తుచుండగా వారిని కదంబకములతో జరచుచు నవ్వుకొను స్త్రీలును నై యా వన మంతయు మన్మథ సామ్రాజ్యముగా నిలసిల్లినది.

మధ్యాహ్నము పన్నెండు గంటలైనది. కుమారగిరి ప్రభువు మల్లికాంబ; లకుమాదేవుతోడను; కాటయవేముడు దొడ్డాంబిక, హరిహరాంబికలతోడను వారికై ప్రత్యేకింప బడిన సమీపస్థ సరోవరములలో జలక్రీడలు సలిపి యొక గంటకు తిరిగి వచ్చిరి. వారట్లు తిరిగి వచ్చువరకును క్రీడా పరాయణులైన కొండవీటి స్త్రీ పురుషులెల్లరు వారు దెచ్చి కొనిన మధుర పదార్థములను భుజించి విశ్రాంతి నొందిరి.

ప్రభువు, ప్రధానమంత్రి వారి ప్రియురాండ్రును కూడ వారికై రాచనగరునుండి గొనిరాబడిన తినుబండార ముల నారగించి విశ్రాంతి నొందిరి.

మధ్యాహ్న అపరాహ్నములయందు జనసందోహము

తయు వేశ్యాంగనల జాజర పాటలు, ఏల పదములు, తుమ్మెద
పదములు వినుచు వారి అభినయములను గాంచుచు గూర్చుం
డిరి.

తరువాత కుమారగిరి ప్రభువు తాను మన్మథ దేవు
నకు పూజచేసిన కర్పూరము, కస్తూరి, జవ్వాజిముద్దలు,
అగరు, ఘుసృణము మున్నగు సువాసనా ద్రవ్యములను
దానును, కాటయవేముడును, మంత్రులును, సామంతులును,
దండనాథులు, వారి స్త్రీలును, అవచి తిప్పయసెట్టి రాసులు
బోసిన ఆయా పదార్థములలో గలిపి ప్రజలందరిపైనను వెద
జల్లిరి. ఆ రాసులన్నియు పూర్తి యగువరకును ప్రజలపై
దోసిళ్ళతో జల్లిరి. ప్రజ లా విలువైన పదార్థములను ప్రభుని
ప్రసాదముగా నందుకొనుచు క్రిందపడినవి ఏరుకొనుచు దాచు
కొనిరి.

చతుర్దశినాడు కూడ కార్యక్రమ మట్లే సాగినది.
నాడు ప్రభువు కర్పూరఖండముల నందరకు బంచిపెట్టెను.

మరునటి దినమే దవన పున్నమ. ఆనాడుగూడ మదన
దేవుని సేవించి ప్రభువు ప్రజలునుగూడ డోలోత్సవము జరుపు
కొనిరి అప్పుడు మామిడిచెట్ల కొమ్మలకు గట్టబడిన ఉయ్యా
లలో నొకరి తరువాత నొకరు దంపతు లూగిరి, ఆడిరి; వారు
మన్మథ స్తవముల పాడిరి.

ఆ రాత్రి వెన్నెల వెల్లువలలో సముద్రమం దీది
సోలుచు నడుగులు తడబడుచు నా స్త్రీ పురుషు లెల్లరు

రాచవారు బయలుదేరగనే ఇండ్లకు జేరుకొని మృష్టాన్న భోజనము లారగించి, సుఖించి నిద్రవోయిరి.

ఎనిమిది

కొండవీటి వసంతోత్సవములు జరుగుట కొక నెల క్రితము భక్తిరాజు కుమారుడగు అన్నదేవచోడుడు చంద వోలునకు వచ్చెను. చందవోలున పెదకోమటి వేమారెడ్డి యతని నిదివరకు వలెనే మిక్కిలి సత్కారపూర్వకముగా నాదరించెను అన్నదేవచోడునకును నతని సేనలకును దగిన వసతు లేర్పాటుచేసెను. పెదకోమటి వేమునకును అన్నదేవ చోడునకును నొక్కటే ధ్యేయము. ఇద్దరును బహుకాలము నుండియు కాటయవేమునిపై పగపూనియుండిరి. ఇరువురకును రాజ్యభ్రష్టతకు నాతడే కారణము. అతని నీపర్యాయమైన నిద్దరును నోడింపవలయును ఓడించుటయే కాదు; ఆతనిని చంపివేయవలయును. అప్పుడుగాని గోదావరితీర మన్యప్రదేశ ములు పట్టిసము నిరవద్యప్రోలు నాదిగాగల రాజ్య మంతయు అన్నదేవచోడుని రాజ్యములో తన తండ్రి రోజులలోవలె నుండదు. అట్లే పెదకోమటి వేముడు తాను కొండవీటి సింహాసన మాక్రమింప దలపెట్టి తన కది రావలె నని పూర్వము తగవు పెట్టెను. అప్పుడు పవిత్ర చరిత్ర యగు వేమసాని అనవేముని యభిప్రాయమైన లిఖితపూర్వక శాస నమును సభలో జూపనిచో దాను బలవంతులైన వెలుగోటి రాయపనాయకుని యొక్కయు, గజరావు తిప్పానాయకుని యొక్కయు సైనిక సహాయము తోడను, మామిడిపెద్దన్న

మామిడిసింగన్న మొదలగు మేధావులు రహస్యకార్యకలాప ములతోడను కుమారగిరిని సోదెలోనికి గూడ రాకుండజేసి, రాజ్యమును కైవసము జేసికొనెడువారు. అదికాక లోగడ నొకమారు దన్ను నమ్ముకొనిన బలవంతుడగు మిత్రునికాదని చంపివేసినాడు. ఇప్పు డాతడు వచ్చెను. అతని నిప్పుడుగూడ బంపివేసినచో దనకసలు కాటయవేముని సాధించుటకు గొంచెమైన అడ్డముండదు. ఇది యిట్లుండ కాటయవేముని కొండవీటి పెత్తనము నానాటికిని బెరుగుచున్నది. దీనికితోడతడు తూర్పున కళింగము, కటకములవరకు జయించి యశేష ధనమును, గీర్తిని గడించినాడు. కాటయవేముని, కుమారగిరిని ఇప్పుడు దాను అన్నదేవచోడుని సహాయముతో హఠాత్తుగ పైబడి యోడించి, కసిమసంగనేని ఇనుమడించిన కొండవీటి రాజ్యలక్ష్మి తన్ను వరించును. వారిరువురును జత్తురేని, ఇక దనకంటె దగ్గరవారను డుండడుగదా! ఇది యతని యాలోచన. అందుచేత తానేవో గ్రొత్తసేనలను సమకూర్చు కొనినట్లుగాని అన్నదేవచోడుని మాత్ర మొక రహస్యమందిరమున నుంచెను.

ప్రతిదినమును రాత్రులం దిద్దరును నా రహస్యగృహమున సమావేశమై తమ కార్యక్రమమును జర్చించుకొనుట, మరుచటి దినము దాని నాచరణయందు బెట్టుట, యొక నెల రోజులనుండియు జరుగుచున్నది. అన్నదేవచోడుడు అచ్చటికి వచ్చియున్నట్లు చందవోలు వీరభటుల కెవరికిని దెలియదు. ప్రజల కా విషయము బట్టలేదు. అతని సేనలువచ్చి నము వారికి దెలియును.

ఇంతలో కొండవీడునందు ఇమ్మడీంద్రులును మామిడి పెద్దన్నయు దొరసాని యగు వేమసానియుగూడ మరణించి నట్లు పెదకోమటి వేమునకు వార్తలందినవి. అతడు గోడ మీఁద పిల్లి వాటముగ నుండు ఇమ్మడీంద్రుడును, కుమారగిరి గద్దెయెక్కుటకు ముఖ్యకారకుఁడయిన వేమసానియు జనిపోవు టచే దనకు గొంత పీడవదలిన దనుకొనెనుగాని, తనపై మిక్కిలి ప్రేమాభిమానములుగల శైవమంత్రి పెద్దన్నకూడ మరణించుటచే విషాదమొందెను. ఐనను మామిడి సింగన మంత్రాంగ ప్రౌఢమైన ధిషణాగతబుద్ధి గనుక, తన కాలోచ నలలో సహాయపడగలవాఁడున్నాడనుకొని యూరటజెందెను.

పెదకోమటివేము డొకనాడు తన విశ్వాసమును జూర గొన్న ముగ్గురు గూఢచారులను బిలిపించి మామిడిసింగన్న కును, తిప్పానాయకునకును దానును నన్నదేవచోడుడును కొండవీటిపైకి నొక వారము రోజులలో దాడి వచ్చుచున్న ట్లును అందుచేత దమపక్షమువారైన శైవులను, సైన్యాధి పతులనుగూడ రహస్యముగ బిలిపించి యుభయసేనలును డీ కొనునప్పుడు, దమ పక్షమువారి నందరను దన సేనతో గలియునట్లేర్పాటు జేయవలసినదనియు కబురుపెట్టెను ఈ కబురుపెట్టుట-ఒక వారము దినములకు పెదకోమటి వేముడు, దానును, అన్నదేవచోడుడు కొండవీటిపై దండెత్తిపోవుదు రనగా జరిగినది.

చందవోలు, పెదకొండాపుర సేనలును కాల్బ లము, అశ్వబలము, గజబలముగా బయలుదేరి యొకనాటి

యుదయము వైశాఖమందు గ్రీష్మాయత్త సుమ్మమువల నుండగ కొండవీటి ముఖముగ సాగినవి. దారిలో పెదకోమటి వేముడును అన్నదేవచోడుడు నొక్క యుద్ధ సన్నద్ధమైన గజము నెక్కి మాటలాడుకొనుచు సైన్యములకు వెనుక బోవు చుండిరి.

అన్న. దే చో: మన మిద్దరము నుగాలయవేమ నికంటె వ్యక్తిగతము గ పరాక్రమవంతులము

పెదకో. వే: అది సత్యమే కాని, ఆతడు మనకంటె అని మొన యందు సేనలను మోహరించుట యందును, గణ మును నడిపించుటయందును నేర్పరి.

అన్న. దే. చో: మీ రట్లనుకొనుచున్నారుగాని నాయభి ప్రాయము వేరు.

పెద కో. వే: మీ యభిప్రాయ మేమి ?

అన్న. దే చో: వాని కందును మనము గీసిపోవువారము కామని.

పెదకో. వే: ఒక్కమాట చెప్పెదను. శత్రువుయొక్క బలమును సరియైన అంచనా వేసికొననిచో దానివలన మనకు దుష్ఫలితము వచ్చును.

అన్న. దే. చో: నేనట్లు లెక్కగట్టుటలేదు. అతనికి కాల మనుకూలించుటచే నన్నానిగవద్యప్రోలినుండియు, కామవరము నుండియు లోగడ తరుమ గలిగినాడుగాని లేనిచో నది యతని వల్లనగు చాతుర్యముగాదు; బలమంతకంటెనుగాదు.

పెద. కో. వే: మీరు ఇరువది సంవత్సరములనుండి వరుసగ, కొండవీటి రాజులను జయించు యత్నములు జేయు చున్నారు. ఈ యిరువది సంవత్సరములను వైఫల్యమును

బొందుచునే యున్నారుగదా! ప్రతి ఒక్కటే మనకు అను వైన కాలము సిరితో మరించి కళ్యాణము జీవితమును గడపు చున్న రాజును, పూర్వ దండయాత్రలలో అంతట విజయ ములు సాధించి 'జీవితములు'ను బొందిన బిరుదములుగలవాడు, వసంతోత్సవములు మొదలింతనుండు అలసము గానున్నట్లు దెలిసికొంటిని. దానికితోడు మనములలో నాయ దీప్తముగల సేనాధిపతు లచ్చటనున్నారు. వారి సహాయము మనకుం డును. అందుచేత మనమీ పూనిక చేయుచున్నాము. అందు చేత నీ తడప మనము విజయము సాధింపగల మనుకొను చున్నాను.

అన్నదే. చో: మీరు విషయ విమర్శనము చక్కగ జేసితిరి. పట్టుపట్టగరాదు, పట్టి విడువగరాదుగదా! ఈ పర్యాయము మన యంతో ఆతని యంతో తేలనే వలయును.

ఇద్దరును గర్వభూత చేతస్కులైనను నిద్దరిలో పెద కోమటివేముడు మిక్కిలి విషయ పరిజ్ఞానముగలవాడు. అన్న దేవచోడుడు దాను మహావీరుడనను గట్టి విశ్వాసముతో ముందంజ వేయువాడేకాని శత్రువునకుదనకునుగల తారతమ్య మును స్పష్టముగ దెలిసికొనుట కతని యహంకారము అడ్డువచ్చుచుండెను అది యతని యందలి నీరస గుణము. అతడు గొప్పవీరుడు గాకపోలేదు. కాని, ఆతని ఈ ప్రౌఢ్ఢి తనము నాస్కారము జేసికొనియే అనవేమారెడ్డి మొదలు కాటయవేమునివరకు నతనిని యుద్ధములందు పరాజితు నొనర్చుచునే యుండిరి. సేనలు పోయి పోయి చిలకలూరును జేరుకొన్నవి.

అంతకు పూర్వమే కాటయవేమున కీ విజయము చేకూర్చిన వాడగుటచే కొండపల్లి [illegible], చిలకలూరునకు రెండు మైళ్ళ వెనుకను రేచర్ల సింగమనాయుని చినాన్న ఒక్క వాహిని కొండవీటిసేనలు [illegible] నుండి వారు వచ్చు దారిలో నుంచెను. గజపతిరాజైన నరసింహదేవు డొసగిన ఆరు వందల గజములను [illegible] కొండవచ్చు సేనల కెదురు పెట్టెను.

పెదకోమటి వేముడును, అన్న దేవచోడుడును సేనలతో చిలుకలూరు సమీపించగనే ముమ్మొనలు చీలి కొండవీటి సైన్యము మహావేగముతో ప్రక్కనుండియు, గజబలముతో నెదుటనుండియు నొక్కపెట్టున తాకి మహోత్కల్లోలము గావించినవి. అది యుద్ధము చేయుటకు కాక కొండవీటి వీర భటులు పద్మవ్యూహ ప్రవేశమున ఒక్కని చొప్పున తలలు తెగు గుటయే పని యయ్యెను. పెదకోమటివేము డీ యుద్ధమునకై తాను సింహళ ద్వీపమునుండి తెప్పించుకొనిన యేనుగు లన్నియు నీటిపోటులతో జచ్చినవి. అశ్వికబల మన్నిటి కంటె విజృంభించినను పెదకోమటివేము డనుకొనినట్లు కొండ వీటి సేనాధిపతు లెవ్వరును దనపక్షము వహింపలేదు. ఐదారుగురు దండనాథులకు పెదకోమటి వేముడసన నిష్ట మైనను, కాటయవేమునకు ద్రోహము బాహాటముగా జేయుటకు వారిచ్చగించకపోవుటచే కొండవీటి సేనలలో నుండి చండవోలు సేనలతో వారు కలియలేదు. కాటయ వేముడీ యుద్ధమునకు ముందే వెలుగోటి రాయపనాయకుని, గిడరావు తిప్పానాయకుని గుంటూరు పరగణానుండి కదల

రాదని యాజ్ఞాపించి, వారిని కనిపెట్టి యుండుటకు తగిన వీరులను రహస్యముగ నియమించి యుండెను. దానితో ఆ యిద్దరు వీరులును స్తంభించిపోయిరి.

కొండవీటి సేనలు చందవోలు సైన్యమును, పెదకొండాపురము సేనలను చిత్రవధ చేసిరి. కాటయవేముడొక్కడే, యశ్వారూఢుడై యుద్ధ మొనర్చుచున్న పెదకోమటివేముని, అన్నదేవచోడుని యీ యుద్ధము నాటి మాధ్యాహ్నకాలమున డీకొని తీవ్రయుద్ధ మొనర్చెను. అతడు నేర్పరియై వారిరువుర గుఱ్ఱములను ఖడ్గముతో గొట్టెను. వారు చిక్కినప్పుడెల్ల వారిరువురి మేనులు మిక్కిలి గాయపరచెను. అతనిధాటకు ఆ యిద్దరును పలాయనము జిత్తగించిరి. వారి వెంటను నాలుగు క్రోసులదాక వెనుకను తరుముచు, అరచుచు "ఏనాటికైనను మీరు నాకు సాటిగారు. ఎప్పుడైనను నా చేతులలో మీకిదియే గతి" యని చెప్పి తన సవరాలగోడిగ గుఱ్ఱమును మరలించుకొని తిరిగివచ్చెను. వారు పలాయనము జిత్తగించుట జూచి వారి సేనలు కొన్ని కకావికలైనవి. చావగ మిగిలినవారు చంచలోలు దారి బట్టిరి. కొండవీటి వాహినులు విజయభేరులు మ్రోయించుకొనుచు తిరిగి రాజధాని చేరుకొన్నవి.

పెదకోమటి వేముని సేనలను, అన్నదేవచోడుని మన్నెపుసేనలను గూడ తన సైన్యములు లీలగా నోడించుట కుమారగిరి ప్రభునకు అత్యాశ్చర్యమును నానందదాయకము నైనది. ఆయన కాటయవేముని, మిగిలిన సేనాపతులను, వారి శూరత్వమును మిక్కిలి కొనియాడెను.

ఈ యుద్ధమైన మాఘమాసము దినములలో కుమారగిరి ప్రభువు కొండవీటిని సభగావించి అప్పనపెద్ది మున్నగు మంత్రులను, దన సేనాపతులను, పండితులైన బ్రాహ్మణోత్తములను, దుర్గాధిపతులను, రాష్ట్రాధిపతులను, సీమల నాయకులను రావించి సభగావించెను. కుమారగిరి ప్రభువా సభ నేందుల కేర్పాటు జేసినాడో తెలియక రాజధాని యందలి పెద్దలందరును దికమొకలు పడిరి.

రాచస్త్రీలు, వేశ్యలు, పురప్రముఖుల ఇల్లాండ్రు, దండనాయకుల భార్యలు, మంత్రిపుంగవుల యిల్లాండ్రు నందరును సుఖాసీనులై కూర్చుండిరి. స్త్రీజనము యవనికల వెనుక చతురస్రముగానున్న అట్టప్రదేశము నందు గూర్చుండిరి. ఏనాడును కుమారగిరి యేమి చేసినను కాటయవేమునకును అప్పనపెద్ది మంత్రికిని, నాగనాథునకు నాచనసోమునకు తెలియకుండ నేమియు జేయడు. అట్టిపట్టున ప్రభువిపుడు సభ నేల పెట్టినాడో ఎవరికిని తెలియక కాటయవేమ, దప్పనపెద్దని, అప్పనపెద్ది రాయనాచని పట్టుకొని నొక్కడిరి. ఎవరికిని తెలియదు. ఆప్తులైన రాజోద్యోగులకే కారణము తెలియనప్పుడిక సామంతులకు బ్రజలకు నేమి తెలియును?

ఆ విశాల సభాంగణమున నందరును వారి వారి యంతస్థుల ప్రకార మాసనముల యందు గూర్చుండిరి.

అప్పుడు కుమారగిరి భూనాథుడు కొంత యాలస్యముగా సభకు వచ్చెను. ఆయన సభాంగణము ప్రవేశింపగనే భట్టువారు కుమారగిరి వంశీయుల ప్రతాప సంబంధమైన బిరుదుగద్యలను, శ్రవణాలంకారముగ జదువుచుండిరి.

వరుసగ ప్రోలయవేమారెడ్డి, అనవోతారెడ్డి కుమారగిరుల శౌర్యప్రతాప దాన దయాది గుణముల సుందరమైనగద్యలు వినువారి కొడళ్ళు పులకరించినవి. అందరును లేచి నిలబడిరి.

ప్రభువా గద్యలు వినుచువచ్చి తన రత్న సింహాసన మం దాసీనుడయ్యెను. అప్పుడు సభ నిశ్శబ్దముగ నున్నది. ఎప్పుడైనను కొండవీటి రాజుల సభయందు సభాకార్యక్రమ మును మంత్రులు నడపుట పరిపాటి. ఇప్పుడది ఏమి కార్య క్రమమో వారికిని దెలియదుగదా! ఇక కార్యక్రమమును నడుపుటయనున దేమున్నది? అందరును ఈ సభ యెందుల కని ప్రశ్నించువారేకాని సమాధానము జెప్పువారు లేరు. అందరును గుసగుసలు పోవుచుండిరి. మరల సభ నిశ్శబ్దము.

మెల్లగ నవ్వు మోమెత్తి కుమారగిరి మాటలాడు టకు ప్రారంభించెను. "ఈ సభకువచ్చిన మిమ్మందర నభినం దించుచున్నాను. ఇది యెందుల కేర్పరుపబడినదో యని మీలో మీరనుకొనవచ్చును. ఇది బహుకాలముగా నా మనమున నున్న ఒకానొక ప్రత్యేకభావము నెవరికి నింత వరకును జెప్పని విధముగ నే నిదియు జెప్పలేదు; ఇంతవర కును జెప్పదలచలేదు. ఇంతవరకును మా తాతగారు, తండ్రి గారు, పినతండ్రిగారుగూడ మన మాతృదేశ రక్షణకొరకు జీవితము లంకిత మొనర్చిన ఆదర్శపురుషులైన వీరులకు 'వీర జీవిత' ములుగా కొంత పొలమిచ్చుటయు, నిష్కముల నొస గుటయు, కొన్ని యూళ్ళిచ్చుటయు గలదు. ఇంతవర కెన్నడు నే రాజును జేయని యీ కార్యమును నేను జేసి తీరవలయు నని సంకల్పించితిని. రాబోవు కాలమున దీనికి గొందరు వివ

రీతి వ్యాఖ్యానము చేయవచ్చును ఐనను దీనికి వేరు జరగదు. ఇది నా ప్రగాఢ విశ్వాసము. ఆయన మా వంశ మర్యాదలను ప్రతిభాసింపజేసెను. జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలయందును ఆయన స్వామిభక్తినే ప్రకటించెను. ఆయన ఎంతటివీరుడో అంతటి యుద్ధతంత్రశీలి, మా మహామంత్రి; సర్వసేనాని; గొప్ప విజేత; కాళిదాస నాటకత్రయ వ్యాఖ్యాత; శాశ్వతకీర్తి. ఆయన గొప్ప రాజ్యతంత్రజ్ఞుడు; కటక చూఱకారుడు; కలియుగార్జునుడు; మా యక్కగారగు దొడ్డాంబికకు భర్త; ఆయన కాటయవేమా రెడ్డి. ఆయనకు తూర్పువాటి రాజ్యమంతయు 'వీరజీవితము' గా సర్వాధికారములతో దానమొసగుచున్నాను. ఇది ఎప్పటినుండియో నా మనస్సులో ననుకొనుచుంటిని. అది ఇప్పటికి ఫలముఖమునకు వచ్చినది. దీనికి మీ రందరు సంగీకరింతురనియు, హర్షింతురనియు భావించుచున్నాను" అని రాయని బాచన్నను పిలిపించి ఆయన బంగారు లేఖినితో దానశాసనమును వ్రాయించి, కాటయవేముని తన సింహాసనముదగ్గరకు పిలిచి, గౌరవపురస్సరముగా రత్నాంబరాదులతో సత్కరించి సభ చాలించెను.

ఆ తరువాత పది దినములకు కాటయవేముడు దొడ్డాంబిక-హరిహరాంబికతోడను; అనితల్లి, హరిహరాంబలను తన కుమార్తెలతోడను గలసి కుమారగిరి తన కొసగిన రెండువందల యేనుగులపై దన వస్తుసంభారములను వేసికొని రాజమహేంద్రవర సీమకు రాజై వెడలిపోయెను.

కొన్ని ప్రసిద్ధ గ్రంథములు

1.	శ్రీనాథుడు	డా. కొర్లపాటి శ్రీరామమూర్తి	30–00
1 a.	ఈశ్వరార్చన కళాశీలుడు	,, ,,	6–00
2.	తిక్కన [కావ్యశిల్పం]	డా. కేతవరపు రామకోటిశాస్త్రి	20–00
3 a.	సాహిత్యదర్శనం	ప్రొ. కె. వి. ఆర్. నరసింహం	30–00
3.	తిక్కన భారత దర్శనం	నండూరి రామకృష్ణమాచార్యులు	20–00
4.	ప్రాచీన దక్షిణ భారత చరిత్ర	,,	25–00
5.	కవిత్రయం	,,	5–00
6.	తెలుగులో కొత్తవెలుగులు	తూమాటి దోణప్ప	5–00
7.	వ్యాసప్రభాస	కె. సత్యవతి	4–00
8.	సాహిత్యకౌముది	గుంటూరు శేషేంద్రశర్మ	3–00
9.	మహాసేనాని	యం. వి. యస్. శర్మ	6–00
10.	కవలలు	విశ్వనాథ సత్యనారాయణ	6–00
11.	యశోవతి	,,	6–00
12.	వంటలు – పిండివంటలు	మాలతీచందూర్	16–00
13.	మాబీడిక్	పింగళి లక్ష్మికాంతం	15–00
14.	ఏడుకురుమాళ్ళమేడ	సింగరాచార్య	15–00
15.	శిశిరం వచ్చాక	విద్వాన్ విశ్వం	7–50
16.	ఆండ్రూ కార్నెగీ	వావిలాల	6–00
17.	ఫ్రాంక్లిన్ రూజ్వెల్టు	మహీధర	6–00
18.	జ్యోతిర్గమయ	చెలికాని నరసింహారావు	16–00
19.	యుగధర్మం	కప్పగంతుల మురళీకృష్ణ	7–50
20	గోపీచదువు	,,	2–50
21.	వాహిరా	శ్రీ నోరి నరసింహశాస్త్రి	4–00
22.	మహామంత్రి తిమ్మరుసు	పి. వెంకట్రాజు	2–50
23.	కవిసార్వభౌముడు	నోరి నరసింహశాస్త్రి	7–50
24.	తంజాపురాంధ్ర సాహిత్య చరిత్ర	కె. సత్యవతి	7–00